సమావేశము - VIII
వాల్యూం - VI
నెం. 2

వెల : రూ. 30-00
07 నవంబర్, 2017
మంగళవారం,
(శక సం. 1939,
కార్తీకం - 16)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | సభా కార్యక్రమము | ... | 1 |
| 3. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (కొనసాగింపు) | ... | 4 |
| 4. | సభా కార్యక్రమము: వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 14 |
| 5. | ప్రకటన: బిఏసి కమిటి సమావేశం గురించి | ... | 14 |
| 6. | అర్జీల సమర్పణ | ... | 14 |
| 7. | లఘు చర్చ (కొనసాగింపు): భూమి రికార్డుల శుద్ధీకరణ మరియు నవీకరణ గురించి | ... | 17 |
| 8. | ప్రభుత్వ బిల్లులు: | ... | 38 |

1. తెలంగాణ అక్రమ రవాణాదారుల (బూట్ లెగ్గర్), బందిపోటు దొంగల, మత్తు మందు అపరాధుల, గూండాల, వ్యభిచార వ్యవహార అపరాధుల మరియు భూ దురాక్రమణదారుల (సవరణ) బిల్లు, 2017
2. తెలంగాణ విలువ ఆధారిత (సవరణ) బిల్లు, 2017
3. తెలంగాణ విలువ ఆధారిత (రెండవ సవరణ) బిల్లు, 2017
4. తెలంగాణ భూమిపై హక్కులు మరియు పట్టాదారు పాస్ బుక్‌ల (సవరణ) బిల్లు, 2017
5. తెలంగాణ రోడ్డు అభివృద్ధి కార్పొరేషను (సవరణ) బిల్లు, 2017
6. తెలంగాణ దుకాణముల మరియు సంస్థల (సవరణ) బిల్లు, 2017
7. తెలంగాణ రాష్ట్ర జూదముల (సవరణ) బిల్లు, 2017

(ప్రతిపాదింపబడినవి)

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ |
| | | శ్రీ పి. బాబు మోహన్ |
| | | శ్రీమతి కొండ సురేఖ |
| | | డా. (శ్రీమతి) జె. గీత |
| కార్యదర్శి | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎన్. ప్రసన్న కుమారి |
| | | శ్రీ బి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (ఎనిమిదవ సమావేశము - ఎనిమిదవ రోజు)

## మంగళవారం, నవంబర్ 07, 2017

(సభ ఉదయం గం. 10.00 లకు సమావేశమైంది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

MR.SPEAKER:- Please resume your seats. Now Question Hour.

Question No.2781 and Question No.2985 are postponed.

Question No.2694, Minister for Agriculture.....

(అంతరాయం)

(బిజెపి శాసనసభ్యులు శ్రీ జి.కిషన్‌రెడ్డి, డా.కె.లక్ష్మణ్, శ్రీ చింతల రామచంద్రారెడ్డి, శ్రీ టి.రాజాసింగ్, శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ "నిరుద్యోగ యువకుల అక్రమ అరెస్టులను ఖండించండి" అంటూ నినాదాలు చేయసాగారు.)

**మిస్టర్ స్పీకర్:–** క్వశ్చన్ అవర్ పూర్తి చేయనివ్వండి. క్వశ్చన్ అవర్ విషయంలో గౌరవ సభ్యులందరూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర

ప్రశ్న నెం.73 (2694)

సర్వశ్రీ తాటిపర్తి జీవన్‌రెడ్డి (జగిత్యాల), భట్టి విక్రమార్క మల్లు (మధిర), శ్రీమతి అరుణ డి.కె. (గద్వాల), డా.జి.చిన్నారెడ్డి (వనపర్తి), సర్వశ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి (కల్వకుర్తి), ఎస్.ఎ.సంపత్ కుమార్ (అలంపూర్), తమ్మన్నగారి రాంమోహన్ రెడ్డి (పరిగి):- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) నిరుపేద గిరిజన, వెనుకబడిన తరగతుల రైతులు వారి వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను డిమాండ్ చేసినందుకు వారిపై తప్పుడు కేసులు బనాయించి జైళ్లలో పెట్టిన విషయం వాస్తవమేనా;

ఆ) వారి ఉత్పత్తులకు కనిస మద్దతు ధర లభించనందుకు సదరు రైతులు వారి పంటను తగలబెట్టిన విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

**వ్యవసాయశాఖ మంత్రి(శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి):–** అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) కనీస మద్దతు ధరల కంటే తక్కువకు ధరలు పడిపోయినప్పుడు వ్యవసాయ సరుకులకు కేంద్రప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను అమలుచేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అవసరమైన చర్యలన్నింటిని తీసుకుంటున్నది.

### సభా కార్యక్రమము

**మిస్టర్ స్పీకర్:–**జీవన్‌రెడ్డిగారు మాట్లాడండి.

(బిజెపి శాసనసభ్యులు శ్రీ జి.కిషన్‌రెడ్డి, డా.కె.లక్ష్మణ్, శ్రీ చింతల రామచంద్రారెడ్డి, శ్రీ టి.రాజాసింగ్, శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ "నిరుద్యోగ యువకుల అక్రమ అరెస్టులను ఖండించండి" అంటూ నినాదాలు చేయసాగారు.)

(ఈ సందర్భంలో శ్రీ జి.కిషన్ రెడ్డిగారు మైకు ఇవ్వమని కోరారు)

**మిస్టర్ స్పీకర్:–** ఇది క్వశ్చన్ అవర్. బి.ఏ.సి. ప్రకారంగా క్వశ్చన్ అవర్‌లో క్వశ్చన్స్ రావడం లేదని గౌరవ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:–** అధ్యక్షా, మొట్టమొదటి ప్రశ్నకు సంబంధించి బిజెపి సభ్యులు మాట్లాడవలసి ఉన్నది. వాళ్లు ప్రశ్నను పోస్ట్‌పోన్ చేయమని చెప్పారు. అల్లరి చేయడానికి క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయడం దారుణం. మొదటి ప్రశ్నను వాళ్లే పోస్ట్‌పోన్ చేయించి వాళ్లే గొడవ చేయడం ఎంత వరకు న్యాయమో ఆలోచన చేయమని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:–** జీవన్‌రెడ్డిగారు మాట్లాడండి.......

**శ్రీ టి.జీవన్‌రెడ్డి:–** సార్, బయట పోలీసు రాజ్యం నడుస్తున్నది. ఇది ఎక్కడి అన్యాయం, సమస్యపై స్పందిద్దామంటే అరెస్ట్ చేయడం ఎంత వరకు సమంజసం.

(బిజెపి పార్టీ సభ్యులు "నిరుద్యోగ యువకుల అక్రమ అరెస్టులను ఖండించాలని" నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

**శ్రీ కడియం శ్రీహరి (ఉప ముఖ్యమంత్రి (విద్యా) శాఖ మంత్రి):–** అధ్యక్షా, బిజెపి నాయకుడు కిషన్‌రెడ్డిగారు బిఏసి సమావేశంలో పాల్గొన్నారు. బిఏసిలో చాలా స్పష్టంగా క్వశ్చన్ అవర్ తర్వాతనే అడ్జర్న్‌మెంట్ మోషన్ తీసుకోవాలని చెప్పాము. దానికి వారు అంగీకారం తెలిపారు. ఈ రోజు ప్రశ్నోత్తరాల సమయంలో మొదటి ప్రశ్నను వారే అడగాల్సి ఉన్నది. మొదటి ప్రశ్నను వాయిదా వేసుకొని సభలో గొడవ చేయడం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. కిషన్‌రెడ్డిగారు, మనం ప్రశ్నను ఎప్పుడు పోస్ట్‌పోన్ చేసుకుంటాము. మనం సభకు రానప్పుడు, ఏదైన ఇతర కారణాలు ఉన్నప్పుడు పోస్ట్‌పోన్ చేసుకుంటాము. మీరు సభకు వచ్చి మొదటి ప్రశ్నను వాయిదా వేసుకొని, సభలో నిలబడి సభ నడవకుండా చేయడమనేది భావ్యం కాదు. ఇది మంచి పద్ధతి కాదు. బిఏసిలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు క్వశ్చన్ అవర్ కంటే ముందే అడ్జర్న్‌మెంట్ మోషన్ తీసుకోమంటే, మీరు ఏమన్నారు, లేదు, లేదు క్వశ్చన్ అవర్ అయిన తర్వాతనే అడ్జర్న్‌మెంట్ మోషన్ తీసుకుందామని చెప్పారు. ఇప్పుడు మళ్లీ మీ మాటలు మారుస్తున్నారు. ఇది పద్ధతి కాదు. క్వశ్చన్ అవర్ నడవాలి. తర్వాతనే అడ్జర్న్‌మెంట్ మోషన్స్ తీసుకోవాలి.

**శ్రీ జి.కిషన్‌రెడ్డి (అంబర్‌పేట)(మైక్ లేకుండా):–** మమ్మల్ని కూడా అసెంబ్లీకి రాకుండా పోలీసులు అరెస్ట్ చేస్తారేమో అనే ఉద్దేశంతోనే ప్రశ్నను వాయిదా వేసుకున్నాము.

**మిస్టర్ స్పీకర్:–** జానారెడ్డిగారు, మీరందరూ కూడా మీ ఆవేదను వ్యక్తం చేశారు. క్వశ్చన్ అవర్ తర్వాత మాట్లాడండి.

**శ్రీ జి.కిషన్‌రెడ్డి:–** కార్యకర్తలను వాళ్ల ఇళ్లలో పెట్టి బయటకు రాకుండా తాళాలు వేశారు.

**శ్రీ కె.జానారెడ్డి (నాగార్జున సాగర్):–** అధ్యక్షా, డిబేట్ చేస్తున్న విషయంపై ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను, అర్థం చేసుకోమంటున్నాను. కాంగ్రెస్ పార్టీ కానీ, ఇతర పార్టీలు కానీ, బిఏసి మీటింగ్‌లో మేము అంగీకరించామని చెప్పలేదు. వ్యతిరేకించాము. వ్యతిరేకించింది రాసుకోలేదు. ఏకగ్రీవం అన్నారు. అది చాలా తప్పు. బిఏసిలో మెజార్టీ తీర్మానం అయిందని రాసుకోండి. మాకు అభ్యంతరం లేదు. కానీ ఏకగ్రీవం అనడం సరైనది కాదు. నా రిక్వెస్ట్ ఏమంటే, అడ్జర్న్‌మెంట్ మోషన్ తీసుకోనందున వారు ఇప్పుడు ప్రొటెస్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రొటెస్ట్‌కు అవకాశం ఇవ్వండి. క్వశ్చన్ అవర్ తర్వాత అడ్జర్న్ మెంట్ మోషన్‌ను టేకప్ చేస్తారు, సభను వాయిదా వేసి వెళ్లిపోతారు. కాబట్టి ప్రొటెస్ట్‌కు అవకాశం ఇవ్వండి.

(బిజెపి పార్టీ సభ్యులు "నిరుద్యోగ యువకుల అక్రమ అరెస్టులను ఖండించాలని" పలుమార్లు నినాదాలు చేశారు)

**శ్రీ కడియం శ్రీహరి:–** గౌరవనీయులు ఎల్.ఓ.పి జానారెడ్డి గారు క్వశ్చన్ అవర్ తర్వాత సభ వాయిదా వేసేస్తున్నారని అన్నారు. ఈ రకంగా మాట్లాడడం చాలా తప్పు, భావ్యం కాదు. ఆనాడు తమరి సమక్షంలో జరిగిన బిఏసి సమావేశంలో చాలా స్పష్టంగా కాంగ్రెస్ పార్టీ వారు ముందుగా వాయిదా ప్రతిపాదనలు తీసుకోవాలని చెప్పిన మాట వాస్తవమే. కానీ మేజారిటీ పక్షాలు క్వశ్చన్ అవర్ తర్వాతనే వాయిదా ప్రతిపాదనలు తీసుకోవాలని అంగీకరించిన తర్వాత తమరు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ రోజు దాన్ని తిరిగి చూసే ప్రయత్నం చేయవద్దు. ఆ నిర్ణయానికి భారతీయ జనతా పార్టీ వారు కూడా భాగస్వామ్యమున్న విషయాన్ని మరచిపోవద్దు. కిషన్‌రెడ్డిగారు మీరు అంగీకరించి, భాగస్వామి అయిన నిర్ణయానికి కట్టుబడ కుండా ఇప్పుడు ఇంకో రకంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదు. మీరు ప్రొటెస్ట్ చేయాలంటే క్వశ్చన్ అవర్ తర్వాత ప్రొటెస్ట్ చేసుకోండి. మాకు ఏలాంటి అభ్యంతరం లేదు.

(బిజెపి పార్టీ సభ్యులు "ప్రభుత్వ నియంతృత్వ వైఖరి, నశించాలి" అనే నినాదాలు చేయసాగారు)

**మిస్టర్ స్పీకర్:–** నిన్న కూడ గౌరవ ప్రతిపక్షపార్టీలకు సంబంధించిన నాయకులందరు వచ్చి క్వశ్చన్ అవర్‌కి ఎటువంటి ఆటంకం జరగకుండా, మ్యాగ్జిమమ్ బిజినెస్ జరగాలనే సూచన చేశారు. దానికి కట్టుబడి ఉండాలి. మళ్లీ ఇంకో రకంగా మాట్లాడితే ఎట్లా?

**శ్రీ కె.తారకరామారావు (పురపాలక శాఖ మంత్రి):–** అధ్యక్షా, తమరి ద్వారా కిషన్‌రెడ్డిగారికీ, గౌరవ భారతీయ జనతాపార్టీ సభ్యులకు చేసే విజ్ఞప్తి ఏమంటే, గత శాసన సభలో కూడా కిషన్‌రెడ్డిగారు ఒకసారి పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ, ఈ రోజు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడమే కాకుండా ఉద్యోగాల కల్పన విషయంలో చర్చకు కూడా నోటీసు ఇచ్చింది.

10.10 ఉ. చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వారు లేవనెత్తిన సమస్యలపై సర్వసాధారణంగా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పుడు ఏ రకమైన ఆందోళనా అక్కరలేదు. వారు ఈ రోజు ఉదయం నోటీసు ఇచ్చారు. నాకు ఉదయం కిషన్‌రెడ్డి గారు ఫోన్ చేశారు. మొదటి ప్రశ్న మాదే ఉంది. మా ప్రశ్న కాబట్టి మేము వాయిదా

వేసుకుంటున్నామని అన్నారు. వాయిదా వేసుకుంటున్నామంటే వారు సభకు రారని అనుకున్నాము. గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలో తాగునీటి సమస్యపై అయిదుగురు బీజేపికి చెందిన సభ్యులు చర్చకు రాకుండా రచ్చకు రావడం ఏమిటి? ఉద్యోగ కల్పనపై ప్రభుత్వం సావదానంగా చర్చకు సిద్ధమని చెప్పినప్పుడు ఈ రకంగా చేయడం మంచిది కాదు. జానారెడ్డి గారు మాట్లాడారు. బీఏసీలో నిర్ణయం తీసుకున్న మేరకు సభ జరుగుతోందని ఉపముఖ్యమంత్రి గారన్నారు. ప్రశ్నోత్తరాలు ప్రారంభమయ్యాయి. మంత్రి గారు సమాధానం చెప్పారు. I would like to quote Sub Rule 2 of Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly.

"Rule 316. Whilst the House is sitting, a member:-

ii) shall not interrupt any member while speaking by disorderly expression or noises or in any other dis-orderly manner."

వారు సీనియర్ సభ్యులు. మేము అన్నింటికీ రెడీగా ఉన్నామని చెప్పాము. ఒకవైపు ప్రశ్నను వాయిదా వేసుకున్నారు. తాగునీటి సమస్య హైదరాబాదులో లేదు కాబట్టి, మీకు అడిగే చిత్తశుద్ధి లేదు కాబట్టి పారిపోయే పరిస్థితి ఉందని చెబుతున్నాను.

(అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:–** ఈరోజు బీఏసి మీటింగ్ ఉంది. మీకు సంబంధించిన అంశాలేమైనా ఉంటే అందులో డిస్కస్ చేద్దాము.

**శ్రీ టి. జీవన్‌రెడ్డి:–** అధ్యక్షా, గిట్టుబాటు ధర లభించడం లేదని పంటలు తగలబెట్టుకుంటున్నారు.

(అంతరాయం)

హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్య గురించి మీకు తెలియనిది కాదు.

(బీజేపి శాసనసభ్యులచే అంతరాయం)

**శ్రీ కడియం శ్రీహరి:–** వాళ్లు, ఉద్యోగకల్పనపై చర్చకు సంబంధించి ఒక లెటర్ తమరికి ఇచ్చారు. దానికి సంబంధించి, షార్ట్ డిస్కషన్‌కి, ప్రభుత్వం సిద్ధంగా ఉంది. స్పీకర్ గారు ఎప్పుడనుమతిస్తే అప్పుడు చర్చకు మేము సిద్ధంగా ఉన్నాము. ఉద్యోగ కల్పన విషయంలో నరేంద్రమోడీ గారి నాయకత్వంలో కేంద్రం ఏమి చేసింది, రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుందో అన్నీ చర్చించుకుందాము.

(బీజేపి శాసనసభ్యులచే అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:–** చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని గవర్నమెంట్ క్లియర్‌గా హామీ ఇచ్చింది. ఈరోజు బీఏసి ఉంది. క్వశ్చన్ అవర్ అనేది ఇంపార్టెంట్. మీరు నాకిచ్చిన సూచన మేరకు క్వశ్చన్ అవర్‌ను ఇంటరప్ట్ చేయవద్దు. జీవన్‌రెడ్డి గారు కంటిన్యూ చెయ్యండి.

**శ్రీ టీ. జీవన్ రెడ్డి:–** రైతాంగానికి గిట్టుబాటుధర కల్పించాలనేది, ప్రాధాన్యతను సంతరించుకున్న అంశం.

(బీజేపి శాసనసభ్యులచే అంతరాయం)

సభను ఆర్డర్‌లో పెట్టండి. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రగిలిపోతుంది.

**మిస్టర్ స్పీకర్:–** క్వశ్చన్ అవర్‌ని ఇంటరప్ట్ చేయవద్దని మనం అనుకున్నాము.

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, నేను తమరి ద్వారా కిషన్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారు కోరిన విధంగా ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉంది. వారి ప్రశ్నలున్నాయి. Question Hour belongs to the entire House. జీవన్‌రెడ్డి గారు మాట్లాడుతున్న ప్రశ్న చాలా కీలకమైనది. రైతులకు సంబంధించిన అంశం, తాగునీటి సమస్య, ఉద్యోగ కల్పనకు సంబంధించి ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉన్నప్పుడు చర్చకు రాకుండా రచ్చ చేయడం మంచిది కాదు. నిన్నటి షార్ట్ డిస్కషన్‌లో భాగంగా, ఈరోజు వారే (శ్రీ జి. కిషన్‌రెడ్డి) మాట్లాడాలి. శాసనసభను వేదిక చేసుకొని, చర్చకు రాకుండా, రచ్చకు రావడం మంచిది కాదు. షార్ట్ డిస్కషన్‌కి అనుమతిస్తానని స్పీకర్ గారు చెప్పారు. అనుమతిస్తామని చెప్పినప్పటికీ ఆందోళన చెయ్యడం అర్థరహితం. సభ మర్యాదను కాపాడాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం చర్చకు రెడీగా ఉంది.

**మిస్టర్ స్పీకర్:–** ప్రభుత్వం నుండి క్లియర్‌గా హామీ వచ్చినప్పటికీ మీరు ఈ విధంగా చేయడం కరెక్ట్ కాదు. నిన్న కూడా మీరు నా దగ్గరకు వచ్చి మీ ఆవేదనను వ్యక్తం చేశారు. క్వశ్చన్ అవర్‌ను సజావుగా నడుపుకోవాలని సూచన చేశారు. నిన్న సూచన చేశారు, పరిస్థితేమో ఈ రకంగా ఉంది.

**శ్రీ టీ. జీవన్ రెడ్డి:–** అధ్యక్షా, సభను ఆర్డర్‌లో పెట్టండి. బీజేపి కేంద్రంలో అధికారంలో ఉంది, ఇక్కడ వీళ్లు అధికారంలో ఉన్నారు. రెండు ప్రభుత్వాలు, నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.

**మిస్టర్ స్పీకర్:–** జీవన్ రెడ్డి గారు సబ్జెక్ట్ పైన మాట్లాడండి.

("నిరుద్యోగసమస్యపై అరెస్ట్‌లను ఖండించాలంటూ" భారతీయ జనతా పార్టీకి చెందిన శాసనసభ్యులు ఈ సందర్భంగా సభకు అంతరాయం కలిగించారు)

**శ్రీ టి. జీవన్‌రెడ్డి:–** అధ్యక్షా, ఇది ప్రధానమైన అంశం. మంత్రి గారి జవాబు చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. రైతులను అరెస్ట్ చేసి

జైళ్లలో కూర్చోబెడుతున్నారు. ఖమ్మం జిల్లా రైతులకు మిర్చి, పసుపుకు గిట్టుబాటుధర లభించడం లేదని మార్కెట్‌యార్డ్‌కి వెళ్తే వారికి బేడీలు వేసి జైళ్లలో కూర్చోపెట్టారు.

(ఈ సందర్భంగా బీజేపికి చెందిన శాసనసభ్యుడు శ్రీ చింతల రాంచంద్రారెడ్డి గారు జీవన్ రెడ్డి గారి మైక్‌ను లాక్కుని మాట్లాడే ప్రయత్నం చేశారు)

**మిస్టర్ స్పీకర్:–** అధ్యక్షా, రాంచంద్రారెడ్డి గారు గౌరవ సభ్యుల మైక్‌ను మీరు కంట్రోల్ చెయ్యడం ఏమిటి? ఇదేమి సాంప్రదాయం?

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, నేను బీజేపి లీడర్ కిషన్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కిషన్ రెడ్డి గారూ, మీ సభ్యుని ప్రవర్తన సరిగ్గా లేదు. ఇంకొక సభ్యుడు మాట్లాడుతుంటే వారి మైక్‌ను లాక్కోవడం పద్ధతి కాదు. రాంచంద్రారెడ్డి గారు, ఇది పద్ధతి కాదు. ప్రభుత్వం చర్చకు సిద్ధమని చెప్పినప్పటికీ రచ్చ చేయడం కరెక్ట్ కాదు. స్పీకర్ గారు ఎప్పుడు అనుమతిస్తే అప్పుడు, ఉద్యోగ కల్పన విషయమై ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉంది. స్పీకర్ గారు అనుమతిస్తే ఈరోజే చర్చకు సిద్ధంగా ఉన్నాము. ఇది మంచి పద్ధతి కాదని మీ సభ్యునికి చెప్పండి కిషన్ రెడ్డి గారూ.

**మిస్టర్ స్పీకర్:–** రాంచంద్రారెడ్డి గారు ప్రవర్తించిన తీరు బాగాలేదు. ఇది మంచి పద్ధతి కాదు. జీవన్ రెడ్డి గారు మీరు కంటిన్యూ చెయ్యండి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

ప్రశ్న నెం.73 (2694)

**శ్రీ టి. జీవన్ రెడ్డి:–** రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తులపై గిట్టుబాటుధరకు సంబంధించినటువంటి సమస్య గురించి మీకు తెలియనిది కాదు. అకాల వర్షాలు వచ్చి పత్తి, వరి పంటలకు తీవ్రమైన నష్టం జరిగింది.

10.20 ఉ. (భారతీయ జనతా పార్టీ సభ్యుల నుంచి అంతరాయం కొనసాగింపు )

పత్తి గానీ వరి గానీ మొత్తం దోమ పోటుకు గురికావడంతో రైతులు ఆశించిన పంటలో కనీసం సగం కూడా చేతికి రావడం లేదు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక పంటలను తగులబెట్టుకుంటున్నారని అంటే గౌరవ మంత్రిగారు లేదని చెప్పారు. దిన పత్రికలో వచ్చిన కథనాన్ని సభాపతి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. "వరి పంటకు మంట, సూర్యాపేటలో పొలానికి నిప్పు పెట్టిన రైతు" "సూర్యాపేట జిల్లా ఎర్రవల్లిలో మంటలో కాలిపోయిన వరిపైరు". నేను మీద్వారా ఈ ప్రతిని గౌరవ మంత్రిగారికి పంపిస్తున్నాను.

వరి క్వింటాలుకు రూ.1590 మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించినప్పటికీ దిగుబడి తగ్గడమే కాకుండా నాణ్యత లోపించిందని మద్ధతు ధర రైతులకు చెల్లించడం లేదు. పత్తి క్వింటాలుకు రూ.4320 మద్ధతు ధర ప్రకటించినప్పటికీ ఈ ప్రభుత్వం పత్తి తేమ శాతం అధికంగా ఉన్నదని చెబుతూ కనీసం రూ.2వేలు, రూ.3వేలు కూడా చెల్లించడం లేదు. మార్కెట్‌కి వచ్చిన పత్తిలో కేవలం 15 శాతం మాత్రమే మద్ధతు ధర ప్రకటించారని స్వయంగ మార్కెటింగ్ శాఖ పేర్కొన్నది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతులకు గిట్టుబాటు కానప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆ రైతులకు అదనంగా బోనస్ కల్పించడమనేది ఆనవాయితీ. మిర్చి క్వింటాలుకు రూ.4వేలు, రూ.5వేలు కనీస మద్ధతు ధర లభించనప్పుడు ఖమ్మం జిల్లా మార్కెట్‌లో జరిగిన సంఘటన అందరికీ తెలిసిందే. ఏ విధంగా అదే మన పొరుగు రాష్ట్రం మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని ఆ ప్రభుత్వం రూ.1500 బోనస్‌ను ప్రకటించింది. పసుపును మార్క్‌ఫెడ్ ద్వారా రూ.6,500 పెట్టి ప్రభుత్వం కొనుగోలు చేయించింది. అదే మన రాష్ట్రంలో కనీసం రూ.4వేలు కూడా లభించక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది ప్రభుత్వ దోపిడీనే. పత్తికి రూ.4000 మద్ధతు ధర ప్రకటించినప్పటికీ రైతులకు మార్కెట్లో లభించే ధర కేవలం రూ.1500. మీద్వారా ఈ పత్రికా ప్రకటనను కూడా మంత్రిగారికి పంపిస్తున్నాను.

సన్న బియ్యానికి సంబంధించి గత సంవత్సరం బిపిటి వడ్లు క్వింటాలుకు రూ.1800లకు కొనుగోలు చేస్తామని స్వయంగా వ్యవసాయ శాఖామంత్రి గారు చెప్పారు. దొడ్డు వడ్లకు ధర పెంచకపోవడమే కాకుండా బిపిటి పంటకు కూడా రూ.1600 ధర లభించలేదు. అదే మార్కెట్‌లో కిలో బియ్యం ధర రూ.40, రూ.42 వరకు ఉన్నప్పుడు బిపిటి వడ్లకు రూ.2వేలు రూ.2500 లభించాల్సి ఉండగా కనీసం రూ.1600 కూడా లభించలేదు. మంత్రిగారేమో గత సంవత్సరమే రూ.1800లకు కొనుగోలు చేస్తామని చెప్పారు. ఈ సంవత్సరం పెరిగిన ఉత్పత్తి వ్యయాన్ని పరిగణలోనికి తీసుకుంటే బిపిటికి కూడా కనీసం రూ.2,500లకు కొనుగోలు చేసే బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంటుంది. ప్రభుత్వ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తామని కిలో బియ్యం రూ.30, రూ.35లకు సేకరిస్తున్నారు. కానీ రైతులకు మాత్రం కనీస మద్ధతు ధర కల్పించడం లేదు. మన పొరుగు రాష్ట్రమైన చత్తీస్‌ఘడ్‌లో వరి ధాన్యం మీద క్వింటాలుకు రూ.300 బోనస్ కల్పించింది. గుజరాత్ రాష్ట్రం పత్తి పంటకు రూ.500 బొనస్ కల్పించింది. తెలంగాణ రాష్ట్రం మాత్రం ఏమైనా పెట్టుబడి రాయితీ కింద ఎకరానికి ఒక పంటకు రూ.4వేల చొప్పున సంవత్సరంలో రెండు పంటలకు రూ.8వేలు ఇస్తామని చెబుతున్నది. రాష్ట్రంలో రైతులు కష్టాలలో ఉండి ఆత్మహత్యల పరంపర

కొనసాగుతుంటే రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించలేక రాబోయే సంవత్సరంలో పెట్టుబడి కింద ఎకరానికి రూ.4వేలు ఇస్తామని అంటే రైతులకు ఉపశమనం లభిస్తుందనేది ప్రభుత్వం చెప్పాలి. వరి ధాన్యానికి రూ.300 బోనస్ ఇస్తే 300 X 30 అంటే రూ.9వేలు అవుతుంది. రూ.9వేలు అధికమా లేదంటే ప్రభుత్వం పెట్టుబడి కింద ఇస్తామంటున్న రూ.4వేలు అధికమా అని అడుగుతున్నాను. గుజరాత్ రాష్ట్రంలో పత్తి పంటకు రూ.500 బోనస్ కల్పించింది. 10 X 5 అంటే రూ.5వేలు బోనస్ అవుతుంది. మిర్చికి రూ.1500 బోనస్ ఇస్తే పది క్వింటాళ్లకు రూ.15వేలు బోనస్ అవుతుంది. మాట్లాడితే ఈ ప్రభుత్వం పెట్టబడి కింద రైతుకు ఎకరాకు రూ.4వేలు ఇస్తామని చెబుతున్నది. ఇది ఏ రకంగా రైతులకు మేలు చేస్తుందో ప్రభుత్వం చెప్పాలి.

ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాన్ని విడనాడాలి. రైతాంగాన్ని ఆదుకోవాలంటే కేవలం మాటలతో కాకుండా చేతలతో నిర్దిష్టంగా దేశంలో ఉన్నటువంటి 29 రాష్ట్రాలలో గిట్టుబాటు ధర కల్పించని ప్రభుత్వమేదైనా ఉన్నదా అంటే అది కేవలం తెలంగాణలోని టీఆర్ఎస్ ప్రభుత్వమే. నిన్న గాక మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని చెప్పారు. ఏ వ్యవసాయ ఉత్పత్తులకు ఈ ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తున్నదో చెప్పాలి. రైతులకు బేడీలు వేసి తీసుకెళ్లడం చరిత్రలో ఎప్పుడైనా ఉన్నదా? వ్యవసాయ శాఖామాత్యులు మేం అడిగిన ప్రశ్నకు లేదండీ, లేదండీ అనే సమాధానం చెబితే సరిపోదు. ఖమ్మం మార్కెట్‌లో రైతులకు బేడీలు వేయడంతోబాటు రైతుల పేరుమీద FIRలు కూడా నమోదయ్యాయి. వారందరూ గిరిజన రైతులు. అట్లాగే రైతులు వరి పంటను తగలబెట్టుకున్నారనేది చూపించడానికి పత్రికా ప్రతిని మంత్రి గారికి పంపించాను. మంత్రిగారు మాట్లాడుతూ రైతులు పంటలు తగులబెట్టుకోవడం లేదని చెబుతున్నారు. ఈ ప్రభుత్వం నిర్దిష్టంగా మద్ధతు ధర కల్పించలేకపోతున్నది. రెండవది మద్ధతు ధర గిట్టుబాటు కావడం లేదు కాబట్టి వ్యవసాయ ఉత్పత్తులకు మద్ధతు ధరను నిర్ణయించడానికి నాణ్యత అనే నెపంతో ...........

**మిస్టర్ స్పీకర్:–** జీవన్ రెడ్డి గారూ క్వశ్చన్ అవర్‌లో క్వశ్చన్‌కు అవకాశమిస్తే 15 నిమిషాలు మాట్లాడటం సంప్రదాయమేనా? మీరు చాలా సీనియర్ సభ్యులు, మంత్రిగా కూడా పనిచేశారు.

**శ్రీ టి. జీవన్ రెడ్డి:–** నాణ్యత అనే నెపంతో మద్ధతు ధరకు దయచేసి కోతలు విధించొద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అకాల వర్షాలతో వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత లోపించిన మాట వాస్తవం. కాబట్టి వరి, పత్తి, మిర్చి వంటి పంటలకు మద్ధతు ధర కల్పించడంతోబాటుగా మద్ధతు ధర గిట్టుబాటు కాలేని పరిస్థితులలో .....

**మిస్టర్ స్పీకర్:–** జీవన్ రెడ్డి గారూ మీరు ఒక్క విషయాన్ని మూడు మూడు సార్లు రిపీట్ చేస్తే ఎలాగండీ?

**శ్రీ టి. జీవన్ రెడ్డి:–** రైతులకు మద్ధతు ధర పూర్తి స్థాయిలో కల్పించడంతోబాటుగా మద్ధతు ధర గిట్టుబాటు కావడం లేదు కాబట్టి వరి ధాన్యానికి, మొక్కజొన్నకు, పత్తికి కనీసం రూ.500 బోనస్ కల్పించే విధంగా చూడడంతోబాటుగా అన్ని రకాల పప్పుధాన్యాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచే విధంగా చూడాలని కోరుతున్నాను. సన్న వడ్లకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర రావడం లేనందున ప్రభుత్వమే వాటిని రూ.2వేలు క్వింటాలు చొప్పున కొనుగోలు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

(భారతీయ జనతా పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

**మిస్టర్ స్పీకర్:–** అరుణ గారూ జీవన్ రెడ్డి గారు చాలా సుదీర్ఘంగా అన్ని విషయాల గురించి మాట్లాడారు కాబట్టి మీరు ఇంకేమైనా ఉంటే అడగండి తప్ప మళ్లీ అవే అంశాలను రిపీట్ చేయకండి.

**శ్రీమతి డి.కె. అరుణ:–** అధ్యక్షా, రైతులు పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించక మరీ ముఖ్యంగా పత్తి రైతులు తీవ్రమైన ఆందోళనలో, ఆవేదనలో ఉన్నారు.

**10.30 ఉ.** గత సంవత్సరం పత్తి పంట బాగా పండింది. అదే విధంగా ప్రస్తుత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున దాదాపు 35లక్షల ఎకరాల్లో రైతులు పత్తి పంట పండించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రాంతంలో పెద్ద ఎత్తున పత్తి పంటను పండించడమే కాకుండా, కాటన్ సీడ్ ఉత్పత్తి కూడా పెద్ద ఎత్తున జరుగుతోంది. ఈ సంవత్సరం అకాల వర్షాల వలన కొన్ని చోట్ల, వర్షాలు పడక, పత్తి రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారు. మార్కెట్ యార్డుల ద్వారా, జిన్నింగ్ మిల్లుల ద్వారా పత్తి కొనుగోలు ప్రారంభించినప్పటికీ సరైన గిట్టుబాటు ధర రావడం లేదు. కేవలం 8శాతం తేమ ఉన్న ఫస్ట్ గ్రేడ్ పత్తిని రూ.4325లకు ప్రభుత్వం సి.సి.ఐ కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని చెప్పి, ఒక్కొక్క శాతం తగ్గే కొలది రూ.43.70పైసలకు తగ్గించుకుంటూ పోతున్న సందర్భాలు ఉన్నాయి. అకాల వర్షాల కారణంగా పత్తి రంగు తగ్గిందని, నాణ్యత తగ్గిందని కొనుగోలు చేయనందున రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 8 నుండి 15 శాతం తేమ కలిగిన పత్తి మార్కెట్‌కు అమ్మకానికి వచ్చినప్పుడు తిరస్కరించడం వలన రైతులు ఆందోళన చెందుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం రైతుల పట్ల ఉదార స్వభావం చూపించి 8 నుండి 15 శాతం వరకు రంగు మారిన, నాణ్యత లేని పత్తిని సి.సి.ఐ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని కోరుతున్నాను. పత్తి రైతు నష్టాల్లో కూరుకుపోతున్నారు. కాబట్టి, వాళ్లకు బోనస్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. రైతు కష్టాల్లో

ఉన్నప్పుడే ప్రభుత్వం అండగా ఉండాల్సిన అవసరం ఉంది. వచ్చే సంవత్సరం ఎకరానికి రూ.4వేలు చొప్పున రైతుకు పెట్టుబడి ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది. వచ్చే సంవత్సరం సంగతి తరువాత చూడవచ్చు, కానీ ప్రస్తుత సంవత్సరం అనేక కారణాల వలన రైతు పత్తిని అమ్ముకోలేని పరిస్థితిలో ఉన్నాడు. కాబట్టి, ఎటువంటి పత్తినైనా ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతున్నాను. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సందర్భాల్లో మార్కెట్‌కు ఎటువంటి ధాన్యం వచ్చినా పూర్తిగా కొనుగోలు చేసిన సందర్భాలు ఉన్నాయి. తెలంగాణ రైతాంగం పడుతున్న ఎన్నో కష్టాలను చూస్తున్న ఈ ప్రభుత్వం ఏవో మాయ మాటలను చెప్పకుండా వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. ఏ రకమైన పత్తి, మార్కెట్‌కు వచ్చినా కొనుగోలు చేయాలని, రైతుకు వెయ్యి రూపాయల బోనస్ ఇవ్వాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం దగ్గర నుండి రూ.500, రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.500. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి వెయ్యిరూపాయలు ప్రతి రైతుకు బోనస్‌గా ఇవ్వాలి. రైతు కష్టాల్లో ఉన్నప్పుడే ప్రభుత్వం ఆదుకోవాలి. కడుపు నిండా ఉన్నప్పుడు కాకుండా ఆకలితో ఉన్నప్పుడే అన్నం పెట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

(బి.జె.పి. పార్టీ సభ్యులు మాట్లాడేందుకు అవకాశం కోరారు.)

శ్రీ భట్టి విక్రమార్క మల్లు:– అధ్యక్షా, ఖమ్మం జిల్లా మార్కెట్లో గిట్టుబాటు ధర రావడం లేదనే బాధతో అక్కడ ఉన్న మార్కెట్ యార్డ్ అధికారులను ప్రశ్నించినందుకు దేశ ద్రోహంతో రాష్ట్రాన్ని కాల్చుతున్నారని, రాజ ద్రోహం పేరుతో వాళ్ల మీద అక్రమ కేసులు పెట్టి, 7గంటలకు, గం.7.30నిమిషాలకు, గం.7.40నిమిషాలకు ఒకే రోజు మూడు కేసులు పెట్టి, గిరిజనులు, దళితులు, వెనుకబడిన తరగతులకు చెందిన రైతులను అక్రమంగా అరెస్ట్ చేశారు. ఈ విధంగా చేయడం తప్పు, ఈ విషయాన్ని ప్రభుత్వానికి నివేదించామని చెప్పినప్పటికీ వినకుండా సభ్య సమాజం సిగ్గు పడే విధంగా రైతుల చేతులకు బేడీలు వేసి నడి బజార్లో నడిపించుకుంటూ జైలుకు తీసుకుని వెళ్లారు. దీనికి సంబంధించి నేను ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే డిమాండ్ చేస్తున్నాను. దయచేసి ఇప్పటికైనా రైతుల మీద అక్రమంగా బనాయించిన కేసులన్నింటినీ బేషరతుగా విత్‌డ్రా చేసుకుని, రైతులందరికీ క్షమాపణ చెప్పాలని కోరుతున్నాను.

**శ్రీ పి. శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ):–** అధ్యక్షా, గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారు, సోదరీమణి అరుణ గారు, భట్టి విక్రమార్క గారు అక్రమ కేసులు పెట్టారనే మాట అన్నారు. ఇవి అక్రమ కేసులు కాదు. వారి ప్రభుత్వంలోనే రైతులు కనీస మద్దతు ధర అడిగినందుకు వారిపైన కేసులు పెట్టారు. కనీస మద్దతు ధర అడిగినందుకు కేసులు పెట్టలేదు, ఇవి తప్పుడు కేసులు కాదు, సక్రమ కేసులే. అక్కడి కార్యాలయంపై రైతులుదాడి చేసి, ప్రభుత్వ ఆస్తిని, మిషనరీని ధ్వంసం చేసినందుకు, వ్యక్తులపైన దాడి చేసినందుకు కేసులు పెట్టామే తప్ప కనీస మద్దతు ధర అడిగినందుకు కాదు.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

మంత్రులైనా, శాసన సభ్యులైనా, ఎవరు ప్రభుత్వ ఆస్తులను ధ్వంశం చేసినా, పని చేసే ప్రభుత్వ అధికారులను పని చేయనివ్వకుండా అడ్డంకిగా ఉంటే రాజ్యాంగం ప్రకారం ఎవరి మీదైనా కేసులు పెడతారు. తప్పు చేసిన వారి మీద కేసులు పెట్టడమనేది ఈ రోజు కొత్తేమీ కాదు. ఏదో టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాతనే కేసులు పెట్టినట్టుగా చెప్పడం సబబు కాదు. తప్పులు చేస్తే ఎవరి మీదైనా కేసులు పెడతారు. వారి హయాంలో పెట్టిన కేసులకు వారు ఏమి సమాధానం చెప్తారు. గతంలో అధికారుల పైన, పోలీసులపైన నాలుగు కేసులు పెట్టారు. 1) 2010 సంవత్సరంలో జమ్మికుంట యందు ఎఫ్.ఐ.ఆర్.316/2010 మాచెర్ల రమేష్ మరియు మరో ముగ్గురు పైన కేసులు నమోదు అయ్యాయి. 2) 24.09.2012 తేదీన దేవరకద్ర మార్కెట్ యార్డులో బాలస్వామి మరియు 16 మంది పైన 98/2012 ఎఫ్.ఐ.ఆర్. క్రింద కేసు నమోదు అయ్యింది. 3) బాదేపల్లి మార్కెట్ కమిటి యందు 29.01.2005 తేదీ నాడు మార్కెట్ కార్యాలయంపై దాడి చేశారని, ఆనాడు దేవేందర్ గౌడ్ మరియు మరో 10మంది పైన ఈరోజు ఏ శిక్ష విధించారో అదే శిక్షను ఆరోజు విధించారు. 4) బాదేపల్లి మార్కెట్‌లో అదే రోజు పోలీసు జీపును, టేపు రికార్డరును దొంగిలించారని బాజీపూర్ వెంకట్ రెడ్డి మరో 11మంది పైన కేసులు పెట్టారు. 5) సిద్ధిపేట మార్కెట్ కమిటి యందు 2009వ సంవత్సరంలో కార్యాలయంపై దాడి చేసినట్లుగా సుమ్ముల భూపాల్ రెడ్డి మరో ముగ్గురు పైన కేసులు పెట్టారు. ఈ విధంగా ఏ ప్రభుత్వం ఉన్నా చట్ట రీత్యా చర్యలు తీసుకొంటోంది.

(నిరుద్యోగ యువకుల అక్రమ అరెస్ట్‌లను ఖండించాలి, రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి అని బి.జె.పి. సభ్యులు అంతరాయం తెలిపారు.)

**10.40 ఉ.**

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, కిషన్ రెడ్డి గారికి, భారతీయ జనతా పార్టీ సభ్యులందరికీ నాదొక విజ్ఞప్తి. మనము బి.ఎ.సి.లో ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకున్నాము. ఆ నిర్ణయాన్ని మాత్రమే గౌరవనీయ స్పీకర్ గారు అమలు చేస్తున్నారు. ప్రశ్నోత్తరాల సమయం తరువాత మాత్రమే వాయిదా ప్రతిపాదనలు చేపట్టాలని అనుకున్నాము. ఆ నిర్ణయం తీసుకున్న సమావేశంలో కాంగ్రెస్, బి.జె.పి., టి.డి.పి., ఎమ్.ఐ.ఎమ్. సి.పి.ఎమ్., పార్టీ సభ్యులు ఉన్నారు. మెజారిటి నిర్ణయం ప్రకారం మనం బిజినెస్ నడుపుతున్నాము. ప్రత్యేకంగా ఉద్యోగాల కల్పన గురించి చర్చ చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దానికి సంబంధించి ప్రశ్న కూడా ఉంది. ఈ విషయమై సమయం ఈరోజు ఇస్తారా, రేపు

ఇస్తారా, ఎల్లుండి ఇస్తారా అనేది స్పీకర్ గారు నిర్ణయిస్తే సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. కాబట్టి, ఈ విధంగా సభకు అంతరాయం కలిగించడం మంచిది కాదు.

(అంతరాయం)

కిషన్ రెడ్డి గారిపైన, భా.జ.పా. పార్టీ నియమావళిపైన, సభకు సహకరించే విధానం పైన అత్యంత గౌరవం ఉన్నది. కానీ, ఈరోజు ఎందుకో మరీ పట్టింపుగా ఉన్నారు. అది సబబు కాదు. కాబట్టి, సభ నడవడానికి సహకరించండి. స్పీకర్ గారి అనుమతితో మీరు ఎప్పుడంటే అప్పుడు ఉద్యోగాల కల్పనపై చర్చ చేపడదాము. ఇది నా విజ్ఞప్తి మాత్రమే. దయచేసి సభ సజావుగా నడవడానికి సహకరించాల్సిందిగా తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

(అంతరాయం)

**శ్రీ పి. శ్రీనివాస్ రెడ్డిః–** గౌరవ సభ్యులు దయచేసి సహకరించండి. అధ్యక్షా, వాళ్ల కేసుల గురించి మాట్లాడుతుంటే నవ్వు వస్తోంది. వాళ్ల కేసులు పెట్టనట్టుగా, వాళ్లేమీ జైలుకు పంపనట్టుగా మాట్లాడుతున్నారు. ఊరికే జైలుకు ఎవరూ పంపరు. ఎవరిమీద కక్ష్య లేదు. మాది రైతు పక్షపాత ప్రభుత్వం. ఎవరైతే అక్కడ దాడికి పూనుకున్నారో, ఆస్తులను ధ్వంసం చేశారో వారిపైన మాత్రమే కేసులు పెట్టాము తప్ప మరొకటి కాదు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ భట్టి విక్రమార్క అంతరాయం తెలిపారు.)

మీరు మాట్లాడినప్పుడు నేను నిదానంగా విన్నాను. నేను మాట్లాడిన తరువాత అడగండి చెప్తాను. రన్నింగ్ కామెంటరీలు వద్దు. కొనుగోలు ధరపైన, కనీస మద్ధతు ధర పైన మాట్లాడుతున్నాను. మొదటి నుండే కొనుగోలు పైన రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్‌గా ఉంది. ఇప్పటికి సి.సి.ఐ కేంద్రాల ద్వారా మినిమమ్ సపోర్ట్ ప్రైస్‌తో 21,867 మెట్రిక్ టన్నుల పత్తిని రూ.4,320లకు, 2,44,689 మెట్రిక్ టన్నులు, సోయా బీన్ 5972 మెట్రిక్ టన్నులు, మొక్కజొన్న 42,478 మెట్రిక్ టన్నులు, గ్రీన్ గ్రామ్ 2,290 మెట్రిక్ టన్నులు, బ్లాక్ గ్రామ్ 4,995 మెట్రిక్ టన్నులు కొన్నాము. ఇంకా రెడ్ గ్రామ్ మార్కెట్‌కు రాలేదు. వచ్చిన వెంటనే కొనుగోలు చేస్తాము.

12 శాతం తేమ ఉన్న పత్తిని మాత్రమే కొంటామని ప్రభుత్వం చెప్పింది. కానీ, 15 శాతం వరకు తేమ ఉన్న పత్తిని కొంటే బాగుంటుందని సోదరీమణి అరుణ గారు అన్నారు. వాస్తవమే. 8శాతం వరకు తేమ ఉన్న పత్తికి రూ.4320ల ధరను ఇస్తున్నాము. కేంద్ర ప్రభుత్వ నిబంధన ప్రకారంగా ఒక్కొక్క శాతం తేమ పెరుగుతున్న కొద్దీ 43 శాతం చొప్పున రేటు తగ్గించి రూ.4277 ప్రభుత్వం ఇస్తోంది. అదే విధంగా 10శాతం తేమ ఉంటే రూ.4334, 11శాతం తేమ ఉంటే రూ.4190, 12శాతం తేమ ఉంటే రూ.4,147 ఈ విధంగా రేటు తగ్గుతూ వస్తుంది. 20శాతం తేమ ఉన్నప్పటికీ పత్తిని కొనే విధంగా, ఇప్పటికే మార్కెటింగ్ శాఖ మంత్రి గారు కేంద్రానికి లేఖ వ్రాశారు, వారి అనుమతుల గురించి వేచి ఉన్నాము.

ఈ సంవత్సరం 33లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అవుతుందని అంచనా వేశాము. ఇప్పటికే ప్రైవేటుగా మరియు సి.సి.ఐ. కేంద్రాల ద్వారా 20,04,000 క్వింటాళ్ల పత్తిని కొన్నాము. అందులో 2,15,000 క్వింటాళ్లు సి.సి.ఐ. ద్వారా 17,86,000 క్వింటాళ్లు ప్రైవేటు వారు కొన్నారు. మొత్తం 240 సెంటర్ల ద్వారా 39 సి.సి.ఐ. కేంద్రాలు, 201 జిన్నింగ్ మిల్లు ట్రేడర్ల ద్వారా ఇరవై లక్షల నాలుగు వేల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశాము. అయితే 33 లక్షల క్వింటాళ్ల పత్తిలో, మార్కెట్‌కు వచ్చిన పత్తి కేవలం 5శాతం మాత్రమే. ఇంకా 95శాతం పత్తికి రెండవ, మూడవ పికింగ్ జరుగుతూ ఉంది.

అదిలాబాదు, నిర్మల్ జిల్లాల్లో మార్కెట్‌కు వచ్చిన 99శాతం పత్తిని కనీస మద్ధతు ధర కన్నా ఎక్కువ ధరకు ప్రైవేటు వాళ్లు కొనుగోలు చేసిన దాఖలాలు ఉన్నాయి. ప్రైవేటు వాళ్లు కొనకపోతే, ప్రైవేటు వాళ్లు ధర తగ్గించి ఇస్తే సి.సి.ఐ. కేంద్రానికి వస్తుంది. అదిలాబాదు, నిర్మల్, మంచిర్యాల, మెదక్, వరంగల్, పెద్దపల్లి, సంగారెడ్డి, సిద్ధిపేట, భువనగిరి మొదలగు ప్రాంతాల్లో కనీస మద్ధతు ధర కంటే ఎక్కువ ధరను ప్రైవేటు వాళ్లు ఇస్తున్నారు. కాబట్టే రైతులు ప్రైవేటు వాళ్ల వద్దకు అమ్మడానికి వెళ్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చినవెంటనే 12శాతం కన్నా ఎక్కువ ఉన్న దానిని కూడా తప్పనిసరిగా కొంటాము.

వరి పంటకు నిప్పు అంటించిందని జీవన్ రెడ్డి గారు అన్నారు. రైతులు అధిక రసాయనిక ఎరువులను వాడినటువంటి పరిస్థితుల్లో చెడిపోయిన పంటకు నిప్పు పెట్టారు. పండిన పంటకు నిప్పు పెట్టలేదు. దోమ కాటు వచ్చిన పంటకు నిప్పు పెట్టారు. కనీస మద్ధతు ధరకు వరి ధాన్యం కొనుగోలు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము. అందులో సందేహమేమీ లేదు. పొరుగు రాష్ట్రం గురించి మాట్లాడుతున్నారు. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో పాలసీ ఉంటుంది. మేము ఇచ్చినవి వాళ్లు ఇవ్వకపోవచ్చు, వాళ్లు ఇచ్చినవి మేము ఇవ్వకపోవచ్చు.

మార్కెట్‌కు వచ్చిన పత్తి 5శాతం అయినప్పటికీ, మినిమమ్ సపోర్ట్ ప్రైస్ కన్నా ఎక్కువగానే ప్రైవేటు వాళ్లు భైంసా మార్కెట్‌లో రూ.4,600 ధర ఇచ్చారు. ఇటు సి.సి.ఐ, అటు ప్రైవేటు వాళ్లు కూడా కొంటున్నారు. అదే విధంగా ఒడ్ల విషయం, బోనస్ విషయం గురించి మాట్లాడారు. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో పాలసీ ఉంటుందని మొన్ననే ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. మన రాష్ట్రంలో ఉచిత

విద్యుత్తును ఇస్తున్నాము, వేరే రాష్ట్రాల్లో ఇవ్వడం లేదు. వచ్చే సంవత్సరం ఎకరానికి రూ.8వేలు చొప్పున ఇస్తామని మాట ఇచ్చాము. రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన అయిన తరువాత ఆ విధంగా తప్పకుండా చేస్తాము. రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకుని, వారిని కాపాడ్డానికే గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో సందేహం లేదు. రైతు పండించిన పంటను ఎట్టి పరిస్థితిలోనూ కనీస మద్ధతు ధరకు కొనుగోలు చేసి రైతుకు అండగా ఉంటాము. వారి హయాంలో కొన్నారు. కానీ, టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాత 2016–17 సంవత్సరంలో 5231 కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసి ఎన్నడూ లేని విధంగా 54 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రికార్డు స్థాయిలో కొనుగోలు చేశాము.

**10.50 ఉ.** సుమారు 8వేల, 63కోట్ల రూపాయలు పెట్టి రైతుల వద్ద ధాన్యాన్ని కొన్నాము. ఈ విధంగా గతంలో ఎన్నడూ లేదు. మూడువేల రూపాయల కంటే ఎక్కువ కొనుగోలు కాలేదు. ఎప్పుడు 13 నుంచి 20లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు అయ్యాయి. 2011–12లో 18లక్షల టన్నులు, 2010–11లో 18లక్షల టన్నులు, ఈ కొనుగోలు సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా 2010–11 నుంచి మొదలైంది. మీ హయాంలో కొనుగోలు 16లక్షల టన్నులు, 18లక్షల టన్నులు అయితే, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత, గత సంవత్సరం 54లక్షల టన్నులు కొన్నాము. ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు స్వయానా రైతు కనుక రైతుల బాధలు గుర్తించిన వ్యక్తి కనుక బాధలను నివృత్తి చేయడానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటాము. రైతుల యొక్క పంటను కేంద్రం ప్రకటించిన విధంగా కనీస మద్ధతు ధరతో కొంటామని తెలియజేస్తున్నాను.

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి):–** అధ్యక్షా, బి.జె.పి శాసనసభ పక్ష నాయకులు కిషన్‌రెడ్డి గారికి, వారితోపాటు శాసన సభ్యులకు నా మనవి ఏమంటే, దయచేసి మీ మీ సీట్లలో కూర్చోండి. ఒక విషయంలో గౌరవ శాసనసభ, సభ్యులమైన మనమందరం కూడా ఒక నిర్ధారణకు వస్తే మంచిదనేది నా అభిప్రాయం. శాసన సభ సమావేశాలు జరిగే సందర్భంలో, సభలో తమ గొంతు వినిపించే అవకాశం లేని వారు, ప్రజలు కావచ్చు, ప్రజా సంఘాలు కావచ్చు, ఇతరత్రా వున్న అనేక సంఘాలు ఛలో అసెంబ్లీ కార్యక్రమాలు చేపడతారు. నేను ఎమ్.ఏ పొలిటికల్ సైన్స్ చదివినప్పటి నుంచి శాసనసభ సమావేశాలను చూస్తున్నాను. అదృష్టంకొద్ది ఎమ్.ఎల్.ఏ అయి సభకు వస్తున్నాను. శాసన సభలో రాష్ట్రంలో ఉన్న రాజకీయ ప్రక్రియకు సంబంధించిన అన్ని పార్టీల పెద్దలు, ప్రభుత్వం ఉంటుంది, కనుక వారి అంశాన్ని హైలైట్ చేయాలనే ఉద్దేశంతో ఛలో అసెంబ్లీ ప్రక్రియ నిర్వహించడం దేశ వ్యాప్తంగా జరుగుతున్నది. గతంలో నేనూ స్వయంగా చూశాను. ఛలో అసెంబ్లీ నిర్వహించే కొన్ని సందర్భాల్లో ముఖ్యమంత్రి లేదా సంబంధిత శాఖ మంత్రులు లేదా కొన్ని పార్టీల నాయకుల బృందం వెళ్లి బయట వున్న నాలుగైదు మంది వ్యక్తుల్ని సభలోని ముఖ్యమంత్రి గారి ఛాంబర్ వద్దకు కానీ, మంత్రి గారి ఛాంబర్‌కిగానీ రమ్మని, వారిచ్చే రెప్రజెంటేషన్ తీసుకునేవారు. ఒకవేళ వారు బయటే వుంటే ధర్నా చేస్తున్న చౌరస్తా వద్దకు వెళ్లి మాట్లాడేవారు. కానీ, పరిణామ క్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు చాలా పెద్ద ఎత్తున రావడం, లాఠీఛార్జీ జరగడం మనం, తమరు చూశారు. ఆ తరువాత ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుని అసెంబ్లీ చుట్టూ నిషేధాజ్ఞలు పెట్టడం జరిగింది. నా ప్రార్థన ఏమంటే, సమస్యలు తప్పకుండా వుంటాయి, సమస్యలకు పరిష్కారాలు కూడా వుంటాయి. రక్కసు క్రియేట్ చేసే పద్ధతిలో కాకుండా సమస్యను హైలైట్ చేసే విధంగా ఏ పార్టీ ముందుకు వచ్చినా స్వాగతిస్తాము. సమస్య తీవ్రతను ఎత్తి చూపాల్సిందే, ఎవరూ వద్దనరు. That is the beauty of the democracy. కానీ, రక్కసు క్రియేట్ చేసే పద్ధతి తద్వారా మైలేజ్ వస్తుందనే విధంగా కాకుండా, సమస్య తీవ్రత ఎక్కువగా వున్నప్పుడు తప్పకుండా అందరూ స్పందిస్తారు, డిపార్ట్‌మెంట్‌లు స్పందిస్తాయి. ప్రజా జీవితంతో ముడిపడి వున్న ప్రతి ఒక్కరు కూడా తీవ్రంగా స్పందిస్తారు. అందరూ రెస్పాన్సిబిలిటీ తీసుకుని, అంతే ఎక్కువగా ప్రయత్నాలు చేస్తారు. గౌరవ శాసనసభా నాయకులు కిషన్‌రెడ్డి గారితో, మిగిలిన మిత్రులతో నా మనవి ఏమంటే, సభలో మీరు ఆ విధంగా నిలబడడం అగౌరవం మనకు, సభకు మంచిది కాదు. ఈ రోజు ఎ.బి.వి.పి, బి.జె.వై.ఎమ్ వారు తలపెట్టిన ఛలో అసెంబ్లీ నిరుద్యోగ సమస్యపై అని వారు హైలైట్ చేశారు. ఆ విషయం నా దృష్టికి సంపూర్ణంగా వచ్చింది. తప్పకుండా ఆ విషయంపై శాసనసభలో చర్చ చేద్దామని అనుకున్నాము. శాసన సభ పక్షంగా బి.జె.పి పార్టీ, కాంగ్రెస్ పార్టీ, టిడిపి పార్టీ వారు కోరారు. అందరూ కలసి చర్చ జరిపి వాస్తవాలను ముందు పెట్టి ఏ విధంగా ముందుకు వెళ్లాలో ఆలోచిద్దాము. సభా నాయకుడిగా నా మాటను మన్నించండి. మీరు ఆ విధంగా పనిష్ చేసుకోవడం మంచిగా అనిపించడం లేదు. మిమ్మల్ని నిలబెట్టి బిజినెస్ నడపడం పద్ధతి కాదు. కనుక నా కోరికను మన్నించి the Government has noticed your demand. ఎ.బి.వి.పి, బి.జె.వై.ఎమ్ పార్టీ సభ్యుల్ని అరెస్ట్ చేశారు, సహజం తప్పదు. శాసనసభలో దూరి మమ్మల్ని ఇష్టమొచ్చినట్లు చేస్తామంటే, ఏ ప్రభుత్వమైనా అనుమతిస్తుందా? పార్లమెంట్‌లోకి రానిస్తారా, ఛలో పార్లమెంట్, ఛలో అసెంబ్లీల పరమార్థం వారు చెప్పదలచుకున్న అంశాన్ని దాని తీవ్రతను ప్రభుత్వానికి కానీ, శాసనసభకు తెలియజేయాలనేదే. దయచేసి అదే సాంప్రదాయాన్ని మనం కొనసాగిద్దాము. ఛలో అసెంబ్లీ వద్దని మేము అనడం లేదు. కిషన్‌రెడ్డి గారు అరెస్టులు సాధారణంగా జరుగుతాయి,

కేంద్రంలో మీరు ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. కనుక ఆ విషయాలకు పెద్దది కాకుండా సభా నాయకుడిగా అప్పీల్ చేస్తున్నా దయచేసి నా సూచన మన్నించి సీట్స్ రెజ్యూమ్ చేస్తే, బిజినెస్ కంటిన్యూ చేద్దామని తెలియజేస్తున్నాను.

(కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

**శ్రీ జి.కిషన్ రెడ్డిః–** అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు తెలిపిన విషయంతో ఏకీభవిస్తున్నాను. ఈ రోజు యువకుల్లో తీవ్రమైన అసంతృప్తి ఉంది. ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం కోసం ఈరోజు బి.జె.వై.ఎమ్ కార్యక్రమాన్ని చేపట్టింది. గత మూడున్నర సంవత్సరాలుగా యువత ప్రశాంతంగా ఉన్నారు. అయినప్పటికీ అనుకున్నంతగా ఉద్యోగావకాశాలు ఈ రోజు రాలేదనేటటువంటి ఆవేదన, బాధ ఉంది, కనుక ఈ ఆలస్యానికి, నిర్లక్ష్యానికి నిరసనగా మా పార్టీ తరపు నుంచి వాకౌట్ చేస్తున్నాము.

(బి.జె.పి. శాసన సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

SRI AKBARUDDIN OWAISI (Chandrayana gutta):– (without mike) Hon'ble Speaker Sir, please, give me the mike.

**మిస్టర్ స్పీకర్ః–** ఓవైసి గారు ప్రశ్నోత్తరాల సమయం నడుస్తున్నది.

SRI AKBARUDDIN OWAISI:– Sir, I also want to react on the proceedings and happenings in this House.

మిస్టర్ స్పీకర్ః– సమస్యపై వారి స్టాండ్ చెప్పదలచుకున్నారు, కనుక వారు ప్రొటెస్ట్ చేస్తున్న విషయాన్ని గమనించారు.

SRI AKBARUDDIN OWAISI:– My humble submission is that I want to react on the proceedings and the happenings in this House. That is the reason why I am requesting you to kindly give me the mike.

**మిస్టర్ స్పీకర్ః–** ఈ విషయంపై అందరూ రియాక్ట్ అవుతున్నారు. Proceedings విషయంలో ఇంతసేపు జరిగిన confusionలో ఇన్నిసార్లు అప్పీల్ చేశాను. గౌరవ సభ్యులు బి.ఏ.సిలో చర్చించిన విధంగా విషయాలను అమలు చేయాలని సలహా ఇస్తున్నారు.

SRI AKBARUDDIN OWAISI:– Mr. Speaker Sir, I have just heard that the Hon'ble Leader of the House has reacted and requested the leader of the BJP and its Members. He also spoke about the beauty of the democracy. You are also a witness to one thing that when a Member is standing on his legs, you have given a mike and the agitating leader of the BJP snatches the mike and pulls towards himself but the Leader of the House is not reacting on this. Is this the beauty of this House to behave like this ? You have also not reacted.

**MR. SPEAKER:–** No, No.

SRI AKBARUDDIN OWAISI:– Mr. Speaker Sir, let me complete. If this is the way the House is going to be run, I don't want to be in this House.

11.–00 ఉ.

The beauty of this House is not to snatch away the mike of the Legislator. If you are very concerned and bothered about the beauty of democracy, then you should also be concerned and bothered about the beauty and decorum of this House. Sir, if they wanted to agitate you should have adjourned the House once, twice and thrice. You do not want to suspend them or you do not want to give them the mike. Sir, this is a complex situation. You don't want to send them out. At the same time, you want to run the House. When the Members are protesting, shouting and screaming you want us to participate in the question hour. Is it not the responsibility of the Leader of the House and the Chair to bring the House to order? The House is not in order and the question hour is going like this and you want us to participate in the debate. It is not right, Sir. I strongly protest the way in which this House is being run.

SRI K.CHANDRASHEKAR RAO:– Sir, what Mr. Akbaruddin Owaisi said is definitely correct. But I was not there when the mike was snatched. I never knew that when the Member is on his legs, his mike has been snatched. I fully endorse the views expressed by Akbaruddin Owaisi that we shall maintain the decorum of the House. We are fully conscious of it. Another thing that I want to assure the Members is that I have been pleading all the while, since the inception of this Assembly that we have to maintain the decorum. We have been so tough to suspend the Members even for a week, but we are trying our level best to maintain the decorum of the House. I once again assure Mr. Akbaruddin Owaisi that there is a BAC meeting today in the afternoon.

In that meeting let us all get together and take a call to maintain the decorum. But, one thing I want to make it very clear is that the fashion of adjourning the House on a small disturbance is not correct. We are not interested in that. This is being done for political speculation that the House is adjourned for so many times. It is old fashion of running politics. There is a limit for everything. We will all request the Hon'ble Speaker in the BAC meeting.

SRI AKBARUDDIN OWAISI:– (without mike) Is this the way the House runs?

کیا ہے صاحب یہ؟ ہاؤز کس طریقہ سے چل رہا ہے؟ کیا یہی طریقہ ہے ایوان کو چلانے کا؟

Before giving the mike to the Leader of the BJP the demand should have been made by the Treasury Benches or the Ministers to this House directing the BJP Legislator to tender an apology for his action in snatching the mike. Without that the mike should not have been given to the Floor Leader of the BJP. Why is the Government coming to the pressures of the BJP? Because they are in power at the Centre?

**శ్రీ కె.చంద్రశేఖర్ రావుః–** అధ్యక్షా, తమరు సభను కొనసాగించండి. ఒక్కో సభ్యుడు ఇలా మాట్లాడడం సరైనది కాదు.

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ, ఎమ్ఐఎమ్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

**శ్రీ టి.జీవన్ రెడ్డిః–** అధ్యక్షా, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పించాలనే అంశం ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని సభను ఆర్డర్‌లో పెట్టండి. సభ ఆర్డర్‌లో లేదు. సభ ఆర్డర్‌లో ఉంటేనే ప్రశ్న యొక్క సమాధానం ప్రజలకు చేరుతుంది. మీరు సభను ఆర్డర్‌లో ఉంచడానికి ప్రయత్నం చేయకుండా మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించే అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందో, కేంద్రప్రభుత్వానికి కూడా అంతే బాధ్యత ఉన్నది. రైతాంగానికి మద్దతు ధర కల్పించే అంశం గురించి మాట్లాడటానికి మీరు సభను ఆర్డర్ పెట్టాలనీ కోరుతున్నాను. సభ ఆర్డర్‌లో పెట్టలేకపోవడం వల్ల మా అంశం యొక్క ప్రాధాన్యత తగ్గిపోయిందని మేము భావిస్తున్నాము. మంత్రిగారు మద్దతు ధరకు సంబంధించి సాధారణం కంటే ఎక్కువగా ధరలు ప్రకటించారు. అకాల వర్షాల వల్ల పత్తి నాణ్యత దెబ్బతిన్నది. మీరు మాయిశ్చర్ పర్సంటేజ్‌ను పరిగణలోకి తీసుకోకుండా, 12శాతం కొనుగోలుకి పరిమితం కాకుండా, 15శాతం కొనుగోలు చేయాలనీ పేర్కొన్నారు. గౌరవ మంత్రిగారిని కేంద్రానికి ఈ విషయం గురించి తెలియచేయమని అడుగుతున్నాను. కేంద్రం నుంచి ఎటువంటి నిధులు వచ్చే అవకాశం లేదు కాబట్టి రాష్ట్రం నుంచి వారికి బోనస్ కల్పించాలని కోరుతున్నాను.

جناب کے۔چندر شیکھر راؤ(Janab K.Chandrashekar Rao): دیکھئے ہمارے اکبر صاحب! آپ کے کچھ views ہو سکتے ہیں، دوسروں کے بھی کچھ views ہو سکتے ہیں۔اس میں گزارش یہ ہے کہ۔۔۔

There shall be a consensus always as to how the House should run. Please discuss in today's BAC meeting and if you have any idea put it forward. Let us take a call. పంటల మద్దతు ధరకు సంబంధించి మొన్ననే చాలా యాంపుల్‌గా చెప్పాను. సభ్యులు అడిగిన వాటికి ప్రభుత్వం తప్పకుండా సమాధానం చెబుతుంది. ఈ రాష్ట్రంలో నలభై ఎనిమిది లక్షల ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. ముప్పై లక్షల టన్నుల పత్తి దిగుబడి వస్తుందని అంచనాలు ఉన్నాయి.

جناب اکبر الدین اویسی(Janab Akbaruddin Owaisi): جیون ریڈی صاحب! آپ لوگ بی جے پی سے ملے ہوئے ہیں۔بی جے پی کی جانب سے آپ کی بے عزتی کی گئی، لیکن آپ لوگ خاموش ہیں۔آپ کی عزت کے لئے میں اٹھ رہا ہوں، آپ لوگ نہیں اٹھ سکتے؟ آپ کی پارٹی نہیں اٹھ سکتی؟ آپ لوگ خواب دیکھ رہے ہیں 2019 میں اقتدار میں آنے کا، ایسے حالات میں نہیں آ سکتے۔اسپیکر صاحب! جیون ریڈی صاحب نے بی جے پی کے لیڈر سے کہا کہ صرف مائک کیوں کھینچ رہے ہیں، مائک توڑ دو۔میں اس کا گواہ ہوں صاحب۔یہ کانگریس والے بی جے پی سے ملے ہوئے ہیں صاحب۔صاحب! آپ ان لوگوں کو مائک کس لئے دیتے ہیں؟ یہ لوگ اپنی عزت کے لئے بھی نہیں اٹھتے۔صاحب! بی جے پی والوں کے ساتھ ساتھ جیون ریڈی صاحب کو بھی معافی مانگنی چاہئے۔صاحب! یہ کانگریس والوں کے double standards ہیں۔

جناب کے۔چندر شیکھر راؤ(Janab K.Chandrashekar Rao): یہ آپس کا جھگڑا کیا ہے بھائی؟ اکبر صاحب! آپ جیون ریڈی صاحب کے بازو میں بیٹھے ہوئے ہیں۔آپ بھی فلور لیڈر رہیں۔بحیثیت فلور لیڈر آپ ایوان میں کھلے طور پر کہہ رہے ہیں کہ جیون ریڈی صاحب نے بی جے پی کے لیڈر سے مائک توڑ دینے کے لئے کہا۔

Let us make a request to the Chair. Since you are telling, you are an eye witness. So let the Hon'ble Speaker take the cognizance and let him give a ruling afterwards.

**11.10 ఉ.** మీరు రోజుకొక ఫిగర్ మారుస్తున్నారు. ముప్పై లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అంచనాలున్నాయి. ఆ అంచనాల మేరకు ఇప్పటివరకూ 92 వేల టన్నులు వచ్చింది. నిన్న, మొన్నట్లో కొంచెం ఏదైనా యాడ్ అయితే లక్ష టన్నులు వచ్చి ఉంటుంది. నేను మళ్లీ మనవి చేస్తున్నాను. అందులో కూడా more than anybody we are also seized. ఒక్క ఈ విషయంలోనే కాదు, మేము రైతులకు సంబంధించి అనేక విషయాలలో చర్యలు

తీసుకున్నాము. రైతులందరికీ తెలుసు. కొంతవరకు మేము విజయం సాధించాము. సకాలంలో ఎరువులను, విత్తనాలను అందించడంలో, కల్తీ విత్తనాలను అరికట్టడంలో, రుణ మాఫీ విషయంలో, కరెంట్ సరఫరాలో మేము విజయం సాధించాము. పండించిన పంటకు మద్దతు ధర రాబట్టడం ఒకటి మిగిలింది. అందుకోసం దేశంలో ఎక్కడా లేని విధంగా, తెలంగాణ రాష్ట్రంలో రైతు సమన్వయ సమితిలను ఏర్పాటు చేసి, అసంఘటిత రంగంలో ఉన్న రైతాంగానికి సంఘటితపరచాలని, తద్వారా ఇది సాధ్యం అవుతుందని స్వామినాథన్ గారిని అదే విధంగా అనేక మందిని సంప్రదించి తరువాత, అవగాహనకు వచ్చి, శ్రీకారం చుట్టాము. ఆ దిశగా వెళ్తున్నాము. ఇప్పుడు వచ్చిన పంట గురించి మంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. మొన్నటివరకూ 92 వేల టన్నులు వచ్చింది, ఇంకొక మూడు వేల టన్నులు కూడా వచ్చి ఉండొచ్చు, నాకు ఆ సమాచారం లేదు, ఏదైనా లక్షలోపు వచ్చి ఉండొచ్చు. ఇంకా 29 లక్షల టన్నులు రావలసి ఉంది. ఈ లక్ష టన్నులలో, 55-60 శాతం పత్తి సీసీఐ వారు కొనే దానికంటే ఎక్కువ ధరకు అమ్ముడుపోయింది. క్వింటాల్ పత్తి రూ. 4500-4600 మధ్యలో అమ్ముడుపోయింది. అక్కడ సీసీఐ వాళ్ల కౌంటర్ ఉంటుంది. ప్రైవేట్ జిన్నింగ్ మిల్స్ వాళ్లు కూడా ఉంటారు. మంచి నాణ్యమైన పత్తి అంటే, తడిసిపోని పత్తి ఉన్నప్పుడు, ఆటోమేటిక్‌గా ఎక్కువ ధరకు వాళ్లే కొంటారు. దేశంలో పత్తి పండించే రాష్ట్రంలో మనం రెండు లేక మూడవ స్థానానికి చేరుకున్నాము. Sometimes we are second, sometimes we are third, అధ్యక్షా, ఇది ప్రధానమైన విషయం. నేను సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. వారి ఐడియా కోసం చెబుతున్నాను. దేశంలోని మిగిలిన రాష్ట్రాలలో అడుగుతున్నాము. గుజరాత్‌లో ఎలా ఉంది, మన రాష్ట్రంలో ఎలా ఉందని మేము అడుగుతూనే ఉన్నాము. మేము నిద్రపోవడం లేదు. అంతర్జాతీయ స్థాయి నుండి, జాతీయ స్థాయి నుండి మాకు వచ్చిన వార్త ప్రకారం, అమెరికాలో చాలా భయంకరమైన తుఫానులు వచ్చాయి. తుఫానులు మూడు సార్లు హిట్ చేశాయి కాబట్టి కాటన్ క్రాప్ డ్యామేజ్ అయ్యింది కాబట్టి, కాటన్ ఫార్మర్స్‌కి నష్టం వచ్చే ప్రమాదం ఉందని చెప్పారు. మిత్రులు జీవన్‌రెడ్డి గారు మొన్న కూడా అదే చెప్పారు, మళ్లీ ఇప్పుడు కూడా చెప్పారు. తడిసిన ధాన్యానికి, పత్తికి మద్దతుధర కల్పించాలని అన్నారు. నాసిరకానికి నాసిరకం ధర, మేలు రకానికి మేలు రకమైన ధర వస్తుందని నేను స్పష్టంగా చెబుతున్నాను. వారిని ఆదుకోవాలని మీరు అంటున్నారు. తప్పకుండా ఆదుకోవాలి. మీకంటే ఎక్కువ కన్సర్న్ మాకుంది. ఎంత మేరకు ఆదుకోవాలి, ఎట్లా ఆదుకోవాలో లిమిట్స్ ఉంటాయి. దాన్ని బట్టి ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుంది. ఆదుకొనే అన్ని ప్రయత్నాలు చేస్తుంది. మాకు ఎక్కువ సానుభూతి ఉంది. మార్కెట్‌లోకి పత్తిని రానివ్వండి. ఇప్పుడు వచ్చింది చాలా తక్కువ. 2.75 పర్సెంట్ వచ్చింది. ఇంకా 98-99 శాతం రావాలి. భవిష్యత్‌లో ఇటువంటి పరిస్థితి సంభవించకుండా ఉండడానికి తీసుకోవలసిన చర్యలు, సంభవిస్తే, ఏ విధంగా ఆదుకోవాలో ఆ విధంగా ఆదుకుంటాము. మీరు కొంత బోనస్ ఇవ్వాలని వారొక మాట చెబుతున్నారు. అధ్యక్షా, నేను మొన్ననే చెప్పాను. వారు ఇంకొక మాట కూడా అన్నారు. పరిహారం ఇవ్వాలని అన్నారు. పరిహారం ఇవ్వరు అధ్యక్షా. నష్టపరిహారం ఇవ్వడం అనేది జరగదు. అది మీరు ఇవ్వలేరు, మేము ఇవ్వలేము. నలభై సంవత్సరాల పరిపాలనలో మీరు కూడా ఎప్పుడూ ఇవ్వలేదు. మీరు రాష్ట్రాన్ని, భారతదేశాన్ని పరిపాలించారు, ఎప్పుడైనా ఇచ్చారా? ఇవ్వగలిగారా? ఒక సైక్లోన్ వస్తే జరిగే నష్టానికి, పరిహారం ఇవ్వాలంటే నాలుగు సంవత్సరాల బడ్జెట్ అయినా సరిపోదు. How Government will run? ప్రభుత్వం ఎట్లా నడుస్తుందో తెలియదా? చట్టం, శాసన సభ గ్రాంట్స్, ఆ ప్రకారం, బడ్జెట్ అలకేట్ అయి ఉంటుంది. ఏమి చేసినా గేమ్, దాంట్లోనే ఆడాలి. ఎక్కువ ఏదైనా ఉంటే, SDRF ఉంటుంది, ఇంకా ఎక్కువ నష్టం జరిగితే కేంద్రాన్ని సహాయం కోరుతాము. ఇప్పుడు అంత దుస్థితి మకు రాలేదు. అందువల్ల anxiety మనకు అవసరం లేదు. తప్పకుండా, Government is fully seized. వ్యవసాయ శాఖ మంత్రి గారు స్వయంగా రైతు. He is fully seized of the matter. ఈ మధ్య ఆయన అన్ని జిల్లాలు తిరిగివచ్చారు. He is taking all steps. Once again I assure the Hon'ble Members that కాటన్‌కి సంబంధించి తప్పకుండా కనీస మద్ధతుధర కంటే ఎక్కువ ధర ఇవ్వడానికి చర్యలు తీసుకున్నాము. కొత్తగి వంద జిన్నింగ్ మిల్స్ రావడానికి ప్రయత్నం చేస్తున్నాము. వాటికి అంతకు ముందు ఇండస్ట్రీ స్టేటస్ లేకపోతే ఇండస్ట్రీ స్టేటస్ ఇచ్చాము. నానిపోయిన పత్తి గింజలకు సంబంధించి కూడా వాళ్లు చేసుకోవడానికి కావలసిన ఇండస్ట్రీ స్టేటస్‌ని కూడా పరిశ్రమల శాఖ మొన్ననే ఇచ్చింది. రాష్ట్రంలో పత్తి రైతులను ఆదుకోడానికి ప్రభుత్వం ముఖ్యంగా చేపట్టవలసిన చర్యలు చేపడుతోంది. మొన్న ఒకసారి తడిసిపోయింది. That is not a large quantum, it is a small quantum. ఎక్కడో కొన్నిచోట్ల తడిసిపోవచ్చు. ఇంత పెద్ద రాష్ట్రం అన్నప్పుడు, 31 జిల్లాలన్నప్పుడు ఎక్కడో ఒకచోట తడుస్తుంది. వర్షాలు ఎక్కువ పడినప్పుడు అలా జరుగుతుంది. అది కామన్ ఇష్యూ. నా పొలంలో నేను కూడా నష్టపోయాను. నా పక్క పొలం రైతు కూడా నష్టపోయాడు. నేను కూడా రైతునే. ఎవరైనా నష్టపోతాడు. అదే పెద్ద ఇష్యూ అన్నట్లు కాకుండా ఉండాలి. Definitely, we are also equally concerned. తడిసిపోయిన రైతుకు ఏ విధమైన సహాయం చెయ్యాలో నేను వ్యవసాయ శాఖాధికారులకు ఆదేశిస్తాను. ఎన్ని టన్నుల నష్టం జరిగిందో మేము కనుక్కునే ప్రయత్నం చేస్తాము.

తప్పకుండా కొంత సహకారం అందించగలుగుతాము. రాబోయే రోజులలో మంచి ధర రాబట్టడానికి సహాయం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**శ్రీ టి. జీవన్ రెడ్డి:–** అధ్యక్షా, నష్టపరిహారాన్ని ప్రత్యక్షంగా ఇవ్వడం సాధ్యం కాదని వారు పేర్కొన్నారు. అకాల వర్షాలు వచ్చాయి. అకాల వర్షాలతో పత్తిపంట, వరిధాన్యం దెబ్బతిన్న పరిస్థితి ఏర్పడింది. కాబట్టి వాటిని ప్రకృతి వైపరీత్యాల కింద పరిగణించి కేంద్ర సహకారం పొంది, కేంద్రరాష్ట్రప్రభుత్వాలు కలిపి ఇన్‌పుట్‌సబ్సిడీ ఇవ్వాలి. గతంలో ఇచ్చారు. ఆ విధంగా ప్రయత్నం చెయ్యండి. పంటల బీమా పథకం ద్వారా రైతుకు నష్టపరిహారం ఇప్పించాలి. పంట నాణ్యత దెబ్బతిన్న పరిస్థితులలో కొనుగోలు చేయడం సాధ్యం కాదని చెబుతున్నారు. నాణ్యత దిగుబడి తగ్గిపోవడం అందువల్ల ఉత్పత్తి తగ్గిపోయింది. పత్తి, వరిధాన్యం పంటలకు సంబంధించి దోమపోటు వచ్చినప్పుడు, పంటను తగలబెట్టుకోండని స్వయంగా వ్యవసాయ శాఖామంత్రి గారు చెప్పారు. ప్రత్యేక పరిస్థితులలో, పత్తి, వరిధాన్యానికి సంబంధించి ఉత్పత్తి తగ్గిన పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం కొంతమేరకు బాధ్యత చేపట్టి పత్తి, వరిధాన్యంపై రూ. 500/- బోనస్ కల్పించాలి. సన్న ఒడ్లకు సంబంధించి గత సంవత్సరం గౌరవ మంత్రి గారు రూ. 1800/- మద్దతు ధర కల్పిస్తామని సభాముఖంగా చెప్పారు. చివరికి వచ్చేసరికి ఆ సంఖ్య రూ. 1600/- పడిపోయింది. దాన్ని రూ. 2000/- కు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలి. వీటి గురించి మేము స్పెసిఫిక్‌గా పేర్కొన్నాము. మేము అనుకున్నదే చేస్తాము, ఇది మా రాజ్యం, మాకు అధికారం ఉంది, అన్న మాటలతో ఎవరూ పాలన చేయలేదు. రైతు వ్యతిరేక విధానానికి నిరసనగా రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడీ, బోనస్ కల్పించలేని పరిస్థితులలో మేము వాకవుట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు సభ నుండి వాకవుట్ చేశారు)

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు:–** అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీది వింత వైఖరి. మేము అనుకున్నది చెయ్యకపోతే వాళ్లు అనుకున్నది చేస్తామా? ఇది విచిత్రంగా ఉంది. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు వాళ్లు అనుకున్నది చేశారా ఇంకా ఏమైనా చేశారా? అక్కడక్కడ మాకు సమాచారం ఉంది. వీళ్లు మేనేజ్ చేసి కొంత మందిని తయారు చేసి, దోమకాటుతో వరిపంట పోయిన వారి వెనుక వుండి, ఇది అంతా చేశారు. ఖమ్మం మిర్చి యార్డ్‌లో కూడా ఇంతకు ముందు ఇలాగే చేశారు. డ్రామా క్రియేట్ చేసి, యాంటీ సోషల్ ఎలిమెంట్స్‌ని తీసుకొచ్చి తగలబెట్టించారు. ఇప్పుడు కూడా ఆ పంటలల్లో అగ్గిపుల్లలు గీసి, పంటలను తగలపెట్టి, ఫోటోగ్రాఫర్లను రప్పించి, పేపర్లలో వచ్చే లాగ చేశారు. పంట అన్నాక మొత్తంగా ఎకరమో, రెండెకరాలో పోతుంది. సందర్భాన్ని బట్టి దోమపోటు వస్తుంది. దాన్ని ఇష్యూ చేసే ప్రయత్నం చేద్దామనే ఉద్దేశ్యంతో కొన్ని చిలిపి రాజకీయ ప్రయత్నాలు చేయడం తప్ప మరొకటి కాదు. ఇది కరెక్ట్ కాదు. రైతులకు ధరలు ఇప్పించడానికి వాళ్లకన్నా ఎన్నో రెట్ల ప్రయత్నం మేము చేస్తున్నాము. రాష్ట్రరైతాంగానికి తెలుసు. వారు మాట్లాడింది, మేము మాట్లాడింది విన్నారు. We also want to register our view.

11.20 ఉ. అధ్యక్షా, మా ప్రభుత్వం ఎంత సకాలంలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందిస్తున్నామో, ఎంత సీరియస్‌గా వ్యవసాయ శాఖ పనిచేస్తున్నదనేది అందరికీ తెలుసు. వారి జీవితంలో ఆలోచించని అనేక విషయాలను ఆలోచించి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేస్తున్నాము. ఏం పంటలు వేస్తారో తెలియదు, ఎంత పంట వస్తుందో వారికి తెలియదు. లెక్కలు లేవు. అంతా అగమ్యగోచరంగా ఉండేది. అటువంటి పరిస్థితిని అధిగమించాలని చరిత్రలోనే లేని విధంగా 2800 వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించడం జరిగింది. రేపటి నుంచి ఈ రాష్ట్రంలో వచ్చే వర్షాకాలం పంట నుంచి ఏ గుంటలో, ఏ సెంటులో ఏ పంట వేశారనేది నమోదవుతుంది. ఏ పంట వేయాలనేది క్రాప్ కాలనీల ద్వారా రైతు సమన్వయ సమితుల ద్వారా జరుగుతుంది. పంటలకు తగిన మందులు, ఎరువులు వంటివన్నీ అందుబాటులో ఉంచబడతాయి. వ్యవసాయ విస్తరణ అధికారులు 2856 మందిని ఆషామాషీగా నియమించలేదు. దాదాపు రూ.300 కోట్ల ఖర్చుతో రైతులు ఒక వేదిక మీద కూర్చొని మాట్లాడుకోవడానికి వీలుగా దేశంలోనే ప్రప్రథమంగా రైతు వేదికలను వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో నిధులు కేటాయించి కచ్చితంగా వాటి నిర్మాణం చేయబోతున్నాము. ఆ వేదికల మీద రైతులు పరస్పర అభిప్రాయాలను పంచుకోవడానికి గానీ పంటల గురించి శిక్షణ పొందడానికి గానీ అందుబాటులోకి తేబోతున్నాము.

వ్యవసాయ యూనివర్సిటీని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సర్వనాశనం చేశారు. ఒకప్పుడు ఐ.ఆర్ –54 వడ్లను నేను కూడా మా నాయన చెబితే క్యూలో నిలబడి వడ్లు కొన్నాను. అటువంటి దానిని ప్రైవేట్ విత్తన కంపెనీలతో కుమ్మక్కై, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాజేందర్‌నగర్‌లోని వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని పూర్తిగా డిస్టర్బ్ చేశారు. ఇప్పుడు ఆ యూనివర్సిటీకి మేం పునర్వైభవం తీసుకొస్తున్నాము. పరిశోధనలు పెంచుతున్నాము. దానికి కావలసిన ఆర్థిక వనరులు సమకూరుస్తున్నాము. ప్రతి మండలంలో ఉండే వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా రైతులకు శిక్షణ ఇప్పించే కార్యక్రమాన్ని చేస్తున్నాము. ఇవన్నీ కూడా రైతుల మేలు కోరి చేస్తున్నటువంటి విధానం. కాంగ్రెస్ వారికంటే కూడా మాకు ఎక్కువ కన్సర్న్ ఉన్నది. వ్యవసాయం దండగకాదు వ్యవసాయ

పండగ అని నిరూపించడానికి, రైతును రాజును చేయడానికి చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

నన్ను కూడా చాలామంది అడిగిందేమిటంటే కేసీఆర్ నువ్వు కూడా రైతు బిడ్డవే, నీకు కూడా వ్యవసాయం ఉన్నది. వ్యవసాయాన్ని మర్చిపోతున్నారు. అధికారం రాగానే కళ్లకు నిషా వస్తది మమ్మల్ని మర్చిపోతారని అన్నారు. నేను అందరినీ సంప్రదించి, విజ్ఞులతో, రైతు సంఘాలతో మాట్లాడి పెట్టుబడి కింద ఎకరాకు రూ.4 వేల చొప్పున రెండు పంటలకు గాను రూ.8వేలు పెట్టుబడి సమకూరుస్తామని చెప్పిన తరువాత కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెట్టి కోడిగుడ్డు మీద వెంట్రుకలు పీకే ప్రయత్నం చేస్తున్నారు తప్ప వాస్తవంగా చిత్తశుద్ధితో పనిచేసే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు. మేం ఇరిగేషన్ ప్రాజెక్టులు కడుతుంటే ఈ సభ్యులు కోర్టుకెళ్లి వాటి నిర్మాణాలను ఆపించేందుకు స్టేలు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. వారు చాలా దారుణమైన ఆరోపణ చేశారు కాబట్టి నేను ఇదంతా చెప్పాల్సి వస్తున్నది. మాకు కూడా బాధ్యత ఉన్నది, మా వర్షన్ కూడా ప్రజలకు వెళ్లాల్సిన అవసరమున్నదని నేను ఈ ప్రయత్నం చేస్తున్నాను. తమరు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

MR.SPEAKER:- Question No.2997 Dy. Chief Minister(Education)

## ప్రభుత్వ పాఠశాలలపై వ్యయము

ప్రశ్న నెం.74(2997)

శ్రీ వెంకటరావు జలగం (కొత్తగూడెం):- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్యాశాఖ)గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు విద్యనందించడానికి ఖర్చు చేస్తున్న ద్రవ్య పరిమాణం ఎంత;

ఆ) దీని నిమిత్తం ప్రతి విద్యార్థి ఖర్చు వివరాలు ఏమిటి;

ఇ) 1994, 2004, 2014లో ప్రతి విద్యార్థికి చేసిన ఖర్చు ఎంత?

**ఉప ముఖ్యమంత్రి (విద్యా శాఖ) (శ్రీ కడియం శ్రీహరి)**:- అ) 2016-17వ సంవత్సరంలో ప్రభుత్వ/స్థానిక సంస్థ (ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు), కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు (కెజిబివిలు), ఆదర్శ పాఠశాలలు, తెలంగాణ నైవాసిక విద్యాసంస్థల సంఘం పాఠశాలలోని విద్యార్థులకు విద్యనందించడానికి రూ.10,130,07 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం ఖర్చు చేసింది. ఉపాధ్యాయులు, సిబ్బంది వేతనాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సర్వ శిక్ష అభియాన్(ఎస్ఎస్ఎ), రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (ఆర్ఎంఎస్ఎ)లోని వివిధ అంశాలు, మధ్యాహ్న భోజన కార్యక్రమం మున్నగు ఖర్చులు ఈ మొత్తంలో చేరి ఉంటాయి.

ఆ) 2016-17లో పైన పేర్కొన్న రూ.10,130.07 కోట్ల మొత్తం ఆధారంగా ప్రతీ విద్యార్థికీ చేసిన ఖర్చు రూ.41,196.00.

ఇ) ప్రతీ విద్యార్థి ఖర్చు:

| సంవత్సరం | ఖర్చు |
|---|---|
| 2004–05 | రూ.3,782.00 |
| 2014–15 | రూ.21,634.00 |

1994 ఖర్చు వివరాలు ఉమ్మడి రాష్ట్రానివి మాత్రమే లభ్యంగా ఉన్నాయి. జిల్లా సమాచార విద్యా వ్యవస్థ (డిఐఎస్ఇ)ని 1998లో మాత్రమే ప్రారంభించడమయింది. ఆ తరువాత, ప్రభుత్వ/స్థానిక సంస్థ పాఠశాలలో విద్యార్థుల నమోదు డాటాను క్రమబద్ధంగా సంకలనం చేయడమయింది.

**శ్రీ జలగం వెంకటరావు:-** అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల చదువు కోసం సుమారు రూ.10 కోట్ల పైచిలుకు ఖర్చుచేస్తున్నామంటే సాలీన ఒక్కొక్క విద్యార్థికి రూ.41,196 ఖర్చు చేస్తున్నాము. ఇవి దేని కోసం ఖర్చు చేస్తున్నాము. ఏ విధంగా బ్రేక్ అవుతుందనేది కూడా వివరణ రావాలి. మేం సేకరించిన వివరాల ప్రకారం ప్రాథమిక పాఠశాలలో పది మంది విద్యార్థులు కూడా లేని పాఠశాలలు సుమారు 1800 ఉన్నాయి. వీటిల్లో 1800 మంది టీచర్లు ఉన్నారు. ఈ విధంగా తక్కువ స్ట్రెంగ్త్ ఉన్న పాఠశాలలోని విద్యార్థులను పక్కనుండే పాఠశాలలకు షిఫ్ట్ చేయడానికి, అవసరమనుకుంటే వారిని పంపించడానికయ్యే ఖర్చులు ప్రభుత్వమే భరించి అక్కడ ఉండే టీచర్లను కూడా కరెక్టుగా వినియోగించుకోవచ్చు. ఎందుకంటే టీచర్లకు పెద్దఎత్తున జీతాలు చెల్లిస్తున్నాము. వీటితోబాటు హైస్కూల్స్ చూస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అప్పర్ ప్రైమరీ స్కూల్స్ సుమారు 207 స్కూల్స్‌లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నది. అదే మాదిరిగా 471 హైస్కూల్స్‌లో చాలా తక్కువ స్ట్రెంగ్త్ ఉన్నది. ఇంత మంది టీచర్లను కరెక్టుగా వినియోగించుకోవడానికి మనం చేసే ప్రణాళిక ఏమిటి?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 69 స్కూల్స్‌లో పది మంది విద్యార్థుల కన్నా తక్కువ ఉన్న స్కూళ్లలో పనిచేస్తున్న 74 మంది టీచర్లను మనం కరెక్టుగా వినియోగించుకోలేకపోతున్నాము. కొత్తగూడెంలోని డీఫంక్ట్ అయిన స్కూల్స్ దాదాపు 365, స్ట్రెంగ్త్ తెచ్చుకొని చాలా పట్టుదలతో నడుపుతున్నాము. ఆ స్కూల్స్ నడుపుతున్న క్రమంలో వచ్చిన ఇబ్బందేమిటంటే విద్యార్థులకు చదువు చెప్పడానికి ఏ టీచర్ కూడా సిద్ధంగా ఉండటం లేదు. ఎందుకంటే విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్న పాఠశాలలకు వెళితే అక్కడ పనిచేసే టీచర్లు ఇతర వ్యాపారాలు చేసుకోవడానికి అనువుగా ఉంటుందని భావిస్తున్నారు. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినా కూడా వారు

పనిచేయడానికిమొగ్గు చూపడం లేదు. ప్రభుత్వ పాఠశాలలో ఎక్కడైతే విద్యార్థుల స్ట్రెంగ్త్ తక్కువగా ఉన్నదో అక్కడి విద్యార్థులను ఇతర పాఠశాలలకు ఏ విధంగా పంపించారో అదే మాదిరిగా టీచర్లను కూడా స్ట్రెంగ్త్ ఎక్కువగా ఉన్న పాఠశాలలకు బదిలీచేయాలి. అదే విధంగా పాఠశాలలను నడపడానికి కొన్ని నిధులు కేటాయిస్తున్నాం, ఆ నిధులను కేటాయించేటప్పుడు విద్యార్థుల స్ట్రెంగ్త్‌ను బట్టి నిధులు కేటాయించే విధానం అమలు చేయాలని కోరుతున్నాను. రాష్ట్రంలో ఏ విధంగానైతే ఇరిగేషన్, అగ్రికల్చర్, హెల్త్ శాఖలకు ప్రాముఖ్యత ఇస్తున్నారో అదే మాదిరిగా ఎడ్యుకేషన్‌కు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, 2016-17 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల పాఠశాలలు, కెజిబివిలు, తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యార్థులకు విద్యనందించడానికి దాదాపు రూ.10,130 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. మనం ఖర్చు చేసిన మొత్తాన్ని డివైడెడ్ బై టోటల్‌నంబర్ ఆఫ్ స్టూడెంట్స్ లెక్క తీసుకుంటే ఒక్కొక్క విద్యార్థిపైన రూ.41,196 ఖర్చు చేస్తున్నాము. దీంట్లో అనేక రకాల కాంపోనెంట్లు ఉన్నాయి. ఉపాధ్యాయుల జీతాలు, సిబ్బంది వేతనాలు, పాఠశాలల్లో వసతుల కల్పన, స్కూల్ గ్రౌండ్స్, అడిషనల్ క్లాస్‌రూమ్స్ లేదంటే టాయిలెట్ల మెటీరియల్స్ మరియు మెయింటెనెన్స్‌తోబాటుగా మన రాష్ట్రంలో పదవ తరగతి వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నాం. దానికి దాదాపు రూ.469 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. కెజిబివిలు 2005-06లో ప్రారంభమయ్యాయి.

**11.30 ఉ.** మన వద్ద 475 కె.జి.బి.వి.లు ఉన్నాయి. వాటిపై సాలీనా 167 కోట్ల రూపాయల నుండి 175 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేస్తున్నాము. పాఠశాల మెయింటెనెన్స్‌కు రూ.100కోట్లు ఇచ్చాము, మోడల్ స్కూల్స్‌కు దాదాపు రూ.190కోట్లు ఖర్చు చేస్తున్నాము. ఈ రకంగా ప్రతి సంవత్సరం అడిషనల్‌కాంపోనెంట్స్ యాడ్ అవుతున్నాయి. కాబట్టి, విద్యపై పెట్టే ఖర్చు కూడా పెరుగుతున్నదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

తక్కువ ఎన్‌రోల్‌మెంట్‌స్కూల్స్ చాలా ఉన్నాయని, పది మంది విద్యార్థులు కూడా లేని స్కూల్స్ ఉన్నాయి. కాబట్టి, అక్కడి విద్యార్థులను వేరే స్కూల్స్‌కు రి-లోకేట్ చేసి, అక్కడ ఉన్న ఉపాధ్యాయులను ఎక్కువ మంది విద్యార్థులు ఉండే పాఠశాలల్లో ఉపయోగించుకుంటే బాగుంటుందని వెంకట్‌రావు గారు చెప్పారు. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తప్పకుండా విద్యా శాఖలో ఉండే ఉపాధ్యాయులను సక్రమంగా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉంది. కాబట్టి, దానికి సంబంధించిన ఎక్సర్‌సైజ్ మేము చేస్తున్నాము. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుంటూనే, ఎన్‌రోల్‌మెంట్ పెంచుతూ, ఎక్కడైతే విద్యార్థుల సంఖ్య ఉన్న చోటకి ఉపాధ్యాయులను రేషనలైజేషన్ ద్వారా మార్చే ఆలోచన చేస్తున్నామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Question Hour is over. All the remaining Questions are postponed. Adjournment Motions.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. శ్రీ జి. కిషన్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యపై చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2. శ్రీ ఎస్. వెంకట వీరయ్య గారు మరియు ఇతరులు గ్రామ దీపికల వేతనాలు పెంచాలని, వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్‌చేయాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

3. శ్రీ సున్నం రాజయ్య గారు ప్రభుత్వం గుర్తించిన షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాల సలహా మండలి సిఫారసుల మేరకు వేతనాలను పెంచాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

## ప్రకటన

## బిఎసి కమిటి సమావేశం గురించి

I am to announce that the Business Advisory Committee will meet today immediately after the House is adjourned in my Chambers to finalize further business to be transacted in the remaining Session.

The Committee Members are requested to attend the Meeting.

**11.40 ఉ.**

## అర్జీల సమర్పణ

**శ్రీ ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి):-** అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో గ్రామ దీపికలుగా పని చేస్తున్న వారికి గత 8 నెలల క్రితం రూ.5వేల రూపాయలను గౌరవ వేతనంగా ప్రకటించడం జరిగింది. సెర్ప్ నుండి రూ.3వేలు, గ్రామ సమైఖ్య నుండి రూ.2వేలు ఇవ్వాలని ప్రకటించడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన గౌరవ వేతనం గత 8 నెలలుగా రావడం లేదని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు ఆందోళనలో ఉన్నారు. ఈరోజు ఏ ప్రభుత్వ కార్యక్రమమైనా వారితోనే చేయించడం జరుగుతుంది. కాబట్టి, వారి గౌరవ వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ జి. చిన్నా రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలో రిటైర్డ్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ ఎస్.ఆర్. శంకరన్ గారు ఉన్నారు. ఆయన ఉద్యోగంలో ఉన్నప్పుడు చాలా గొప్పగా సేవ చేశారు. బలహీన వర్గాల గురించి చాలా నిస్వార్ధంగా వారు పని చేశారు. వారి జన్మదినాన్ని పబ్లిక్ సర్వెంట్స్ డే గా వారి జ్ఞాపకార్థం సెలబ్రేట్ చేసుకుంటే బాగుంటుందని ఈ రాష్ట్రంలో ఉండే చాలా మంది ప్రజల యొక్క కోరిక. కాబట్టి, మన్నించి వారి జన్మ దినాన్ని పబ్లిక్ సర్వెంట్స్ డే గా ప్రకటించాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక):–** అధ్యక్షా, ఇది ఇరిగేషన్ శాఖ మంత్రి గారికి సంబంధించిన అంశం. పినపాక నియోజకవర్గంలో ఉన్న రైతులు వర్షాధారంపై ఆధారపడి పంటలు పండించుకుంటున్నారు. సుమారు 4 వేల కుటుంబాలకు, 10 వేల జిల్లాలకు సాగు నీరు అందించే పులుసువంత ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్:–** అధ్యక్షా, మూడున్నర సంవత్సరాల తరువాత రాష్ట్ర ప్రభుత్వం డి.ఎడ్., బి.ఎడ్ చేసిన విద్యార్థులకు సంబంధించిన టీచర్ రిక్రూట్‌మెంట్ పరీక్ష నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషం. ప్రభుత్వం ఇప్పటికైనా ముందుకు వచ్చినందుకు అభినందిస్తున్నాను. కౌన్సిలింగ్ మరియు పరీక్షల విషయంలో ప్రభుత్వం డిలే చేయడం వలన రెండవ సంవత్సరం డి.ఎడ్. చేస్తున్న వారి కోర్సు 8నెలలు డిలే అయిన కారణంగా వేలాది మంది పరీక్ష వ్రాసే అర్హతను కోల్పోతున్నారు. వాళ్లను కూడా పరీక్ష రాసేందుకు కన్సిడర్ చేయాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ జి. చిన్నయ్య (బెల్లంపల్లి):–** అధ్యక్షా, ఉమ్మడి అదిలాబాదు జిల్లాలో 10 నియోజకవర్గాలు ఉన్నాయి. అశ్వాబాదు, మంచిర్యాల జిల్లాలకు జిల్లా ఆసుపత్రి లేని కారణంగా, ఈ ప్రాంతంలో ఉన్నటువంటి 5 నియోజక వర్గాల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కే.సి.ఆర్. కిట్ మరియు అమ్మఒడి పథకాలు వచ్చిన తరువాత ప్రైవేటు ఆసుపత్రుల్లో డెలివరీలు చేసుకోకుండా అందరూ ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్నారు. అదిలాబాదు జిల్లాకు, మంచిర్యాల జిల్లాకు మధ్యలో ఉన్న బెల్లంపల్లిలో 30 నుండి 35 ఎకరాల ప్రభుత్వ భూమి కాంపౌండ్ వాల్ కట్టి ఉంది. అక్కడ ఒక మెడికల్ కాలేజి గానీ, జిల్లా ఆసుపత్రి గాని ఏర్పాటు చేసినట్లైతే ఆ రెండు జిల్లాలకు లాభం చేకూరుతుంది.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ సున్నం రాజయ్య** (భద్రాచలం)**:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో 71 పరిశ్రమలు ఉన్నాయి. వాటిలో పని చేస్తున్న ఉద్యోగులకు 30 నుండి 40 సంవత్సరాల ముందు విడుదల చేసిన జీ.ఓ.ల ప్రకారం జీతాలు ఇస్తున్నారు. జీతాల పెంపు విషయమై కొత్తగా జీ.ఓ.లు రాలేదు. ప్రస్తుతం ఉన్న జీ.ఓ.ను సవరించమని మూడు సంవత్సరాల క్రితం సలహా మండలి కూడా తీర్మానం చేసింది. కేవలం 6 నుండి 7 వేల రూపాయల చాలీ చాలని జీతాలు వారికి ఇస్తున్నారు. వారి జీతాలను పెంచాలని, జీ.ఓ.ను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**డా. జెట్టి గీత (జహీరాబాద్):–** అధ్యక్షా, మా జిల్లాలోని నీటి పారుదల శాఖకు సంబంధించిన అంశం. ఈ విషయమై సంగారెడ్డి జిల్లాలో నిన్న పెద్దగా ర్యాలీ కూడా జరిగింది. మా వద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏవీ లేవు. సింగూరు మాత్రమే ఉంది. అందులో 29.5 టి.ఎమ్.సి.ల నీరు మాత్రమే ఉంటుంది. అది కూడా మూడు సంవత్సరాల తరువాత ఇప్పుడు వచ్చింది. అక్కడి భూమి అంతా ఎండిపోయి, క్రికెట్ ఆడుకునే పరిస్థితి ఉండేది. మా జిల్లాలో 6 టి.ఎమ్.సి. ల త్రాగు నీరు కూడా ఉండదు. చాలా దురదృష్టకరమైన విషయమేమంటే, నీళ్లు విడుదల చేయమని ఒక ఇ.ఎన్.సి., ఒక ఎస్.సి.కి లెటర్ వ్రాసి 15 టి.ఎమ్.సి.ల నీళ్లను ఎస్.ఆర్.ఎస్.పి.కి, తద్వారా కాకతీయ కెనాల్‌కి, తదనంతరం ఎల్.ఎమ్.డి. మీదుగా అక్కడి ఆయకట్టుకు తీసుకువెళుతున్నారు. బై ఎలక్షన్ల సమయంలో ముఖ్యమంత్రి గారు అక్కడికి వచ్చినప్పుడు మీ మెదక్ జిల్లాలోని నీళ్లు మీకే ఉంటాయి, కృష్ణ, గోదావరి నీళ్లు మేము వాడతామని చెప్పారు. అక్కడ ఉన్న 7 టి.ఎమ్.సి.ల భగీరథ నీళ్లు కూడా తీసుకుంటామంటే సాగు నీటికి, త్రాగు నీటికి నోచుకోకుండా ఎడారిగా మారే ప్రమాదం ఉంది.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ కె.పి. వివేకానంద్** (కుత్బుల్లాపూర్)**:–** అధ్యక్షా, కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని గాదారం గ్రామ పరిధిలో పెద్ద ఎత్తున క్వారీలు నిర్వహించడం జరిగింది. ఈ విధంగా చేయడం వలన అక్కడికి వర్షపు నీరంతా చేరి పెద్ద కొలనులాగా ఏర్పడింది. చుట్టుప్రక్కల పిల్లలందరూ ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగింది. ఈ విషయమై మేడ్చల్ జిల్లా కలెక్టరు, జి.హెచ్.ఎమ్.సి. కమీషనర్ కూడా వచ్చి పరిశీలించడం జరిగింది. దీనిని ఒక టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేసినట్లైతే పిల్లల ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంది, దానిని ఒక నందన వనంగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుందని గౌరవ మున్సిపల్ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ ఎస్ రామలింగా రెడ్డి (దుబ్బాక)**:- అధ్యక్షా, కేంద్రంలో ఉన్న బి.జె.పి. ప్రభుత్వం మాకు డోకా చేసింది. కాబట్టి, రాష్ట్రప్రభుత్వం ఆదుకోవాలని పిటిషన్ ఇస్తున్నాను. 2014-15 సంవత్సరంలో మా ప్రాంతంలోని మొక్కజొన్న పంటకు గుడికందుల, వెంకట్‌రావు పేట, కాన్‌గల్, ఘన్‌పూర్, బండారుపల్లి, తౌట, ఏటిగడ్డ, లింగాపూర్, పల్లెపాడు ఈ విధంగా చాలా గ్రామాల రైతులకు పంటల బీమా ప్రీమియం చెల్లించలేదు. కేవలం ఊరికి ఇద్దరు ముగ్గురికి మాత్రమే పంటల బీమా సౌకర్యం కల్పించి చాలా మందికి కేంద్ర ప్రభుత్వం డోకా చేసింది. కాబట్టి, రాష్ట్రప్రభుత్వం జోక్యం చేసుకుని న్యాయం చేసి ఆదుకోవాల్సిందిగా కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ రవీంద్ర కుమార్ రమావత్ (దేవరకొండ)**:- అధ్యక్షా, హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్‌లో దాదాపుగా 1650 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరంతా గత 13 సంవత్సరాల నుండి శ్రమ దోపిడీకి గురి అవుతున్నారు. వీరు కాంట్రాక్టరు ద్వారా జీత భత్యాలు తీసుకుంటారు. వారికి నెలకి రూ.10వేలు మాత్రమే జీతం చెల్లిస్తున్నారు. వీరిని అవుట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ పద్ధతి ద్వారా నియమించారు. హెచ్.ఎమ్.డబ్ల్యు. ఎస్.ఎస్.బి. ద్వారానే జీత భత్యాలు ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పించి వారి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్)**:- అధ్యక్షా, ఉర్దూ జర్నలిస్టులకు సంబంధించిన అంశం. మన రాష్ట్రం ఏర్పడిన తరువాత ఉర్దూ బాషను రెండవ భాషగా చేయడం జరిగింది. జిల్లా హెడ్‌క్వార్టర్లలో ఉర్దూ ట్రాన్స్‌లేటర్లు లేనందువలన, డి.పి.ఆర్.ల ద్వారా ప్రభుత్వ పథకాల సమాచారం పోనందువల్ల మనకు చాలా నష్టం జరుగుతోంది. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్‌లో ఉర్దూ ట్రాన్స్‌లేటర్‌ను ఏర్పాటు చేయాలని, మండలాల వారీగా కనీసం ఒక్క ఉర్దూ జర్నలిస్టుకైనా అక్రిడేషన్ కార్డులు కల్పిస్తే వారికి కనీస సౌకర్యాలు అందుతాయి. చాలా మంది తెలుగు వారు కూడా ఉర్దూ నేర్చుకున్న వారు ఉన్నారు. కాబట్టి, వారికి ఉద్యోగాలు కల్పించడంతోబాటు వారికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని, ఏ కమిటి వేసినా ఉర్దూ జర్నలిస్టు యూనియన్‌కు స్థానం కల్పించినట్లైతే వారికి సరైన న్యాయం జరుగుతుందని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ హనువంత్ షిండే** (జుక్కాల)**:-** అధ్యక్షా, జుక్కాల నియోజక వర్గంలోని దాదాపు 40 హ్యాబిటేషన్లకు మెటల్ రోడ్లు ఉన్నాయి. వాటికి బ్లైండేజ్‌వేయనందున ప్రజలకు చాలా అసౌకర్యంగా ఉంది. కాబట్టి, ఆ 40 హ్యాబిటేషన్లకు తక్షణమే బి.టి. రోడ్డును శాంక్షన్ చేయాలి, శివారు మట్టి రోడ్లకు కూడా గ్రావెల్ మంజూరు చేస్తే బాగుంటుంది.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ ఎ. జీవన్ రెడ్డి** (ఆర్మూరు)**:-** అధ్యక్షా, ఆర్మూరు నియోజక వర్గంలో 12 లిఫ్టులు ఉన్నాయి. ఆ లిఫ్టులపైనే రైతుల జీవనాధారం ఆధారపడి ఉంది. 6 లిఫ్ట్‌లకు సంబంధించిన మోటార్ల రిపేరుకు గౌరవ ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు డబ్బులు ఇచ్చారు. మరో ఆరు లిఫ్ట్‌లకు డబ్బులు మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ మంచి రెడ్డి కిషన్ రెడ్డి** (ఇబ్రహీంపట్నం)**:-** అధ్యక్షా, నా నియోజక వర్గంలోని ఆసుపత్రులకు సంబంధించిన విషయం. రూరల్‌గా ఉన్నటువంటి మండలాలు యాచారం, మంచాల్, ఇబ్రహీంపట్నం, పక్క మండలాల్లోని మాడుగుల, కందుకూరు మండలాల్లో ఆర్థిక స్థోమత లేని, వెనుకబడిన అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలు ఉన్నాయి. ఎస్సీలు, ఎస్టీలు, బి.సి.లు అత్యధికంగా ఉన్న నియోజకవర్గంలోని ప్రజలు ఆసుపత్రికి రావాలంటే చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఈనాటి కాలంలో కార్పొరేట్ ఆసుపత్రులన్నీ డబ్బులతో కూడుకున్న వైద్యం చేస్తున్నారు. కాబట్టి, పేదవాళ్లు వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. మా నియోజక వర్గంలోని ఇబ్రహీంపట్నంలో ఉన్న ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగాను, యాచారంలో ఉన్న ఆసుపత్రికి ఉన్న గ్రేడ్‌ను తక్కువ చేసి పి.హెచ్.సి.గా చేసిన దానిని 30 పడకల ఆసుపత్రిగా చేయాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి** (దేవరకద్ర)**:-** అధ్యక్షా, దేవరకద్ర నియోజక వర్గంలో ఊకచెట్టు వాగు, కందూరు వాగు అని రెండు పెద్ద వాగులు ఉన్నాయి. చెక్ డ్యాముల విషయమై చాలా సార్లు రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. మిషన్ కాకతీయ ఫేజ్-4 క్రింద చెక్ డ్యాముల ప్రపోజల్స్ ఇప్పటికే ఇవ్వడం జరిగింది. కాబట్టి, మిషన్ కాకతీయ ఫేజ్-4 కింద చెక్ డ్యాములను టేకప్ చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ ఆరూరి రమేష్ (వర్ధన్నపేట)**:- అధ్యక్షా, తమరు గతంలో ప్రాతినిధ్యం వహించిన స్యామ్‌పేట్ నియోజక వర్గంలో సుదనపల్లి, మల్లారెడ్డిపల్లి వాగుపై బ్రిడ్జి కమ్ చెక్ డ్యామ్ నిర్మాణం చేపట్టాలి. బ్రిడ్జ్ కమ్ చెక్ డ్యాములు చేపట్టినట్లైతే వర్ధన్నపేట, సాగు

నీటికి, రవాణాకు బాగుంటుందని, తక్షణమే సుదనపల్లి, మల్లారెడ్డిపల్లి బ్రిడ్జ్ కమ్ చెక్ డ్యాము నిర్మాణం కోసం తగిన చర్యలు తీసుకోవాలని రిప్రజంటేషన్ పంపిస్తున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

MR. SPEAKER:- Now, Tea Break for 15 minutes.

(The House then adjourned at 11.47 PM for Tea)

12.10 మ. (The House re-assembled at 12.14 P.M of the Clock of the House and the Hon'ble Speaker in the Chair.)

MR. SPEAKER:- Now, continuation of the Short Discussion on Purification and Updation of Land Records. Sunnam Rajaiah garu.

## లఘు చర్చ (కొనసాగింపు)

### భూమి రికార్డుల శుద్ధీకరణ మరియు నవీకరణ గురించి

**శ్రీ సున్నం రాజయ్య:-** అధ్యక్షా, ఈ రోజు భూరికార్డుల ప్రక్షాళనకు సంబంధించిన అంశంపై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇప్పటి వరకు భూ రికార్డుల ప్రక్షాళన, సాదాబైనామాలల్లో రైతు పేరుతో భూమి నమోదు కావడానికి తీసుకున్న ఈ కార్యక్రమాన్ని సి.పి.ఎమ్ పార్టీ తరుపు నుంచి అభినందిస్తున్నాను.

ఈరోజు చాలా గిరిజన ప్రాంతాల్లోని గ్రామాల్లో ఒక గిరిజన రైతు భూమిని ముప్పై నుంచి నలభై సంవత్సరాల నాటి నుంచి సాగు చేసుకుంటు ఉంటాడు, కానీ పేరు మరో రైతుది నమోదై వుంటుంది. ప్రభుత్వం తీసుకున్న పేర్ల నమోదు ప్రక్రియ సక్రమంగా జరిగి, భూమిని సాగు చేసుకునే రైతు పేరుపై నమోదు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది. నా నియోజక వర్గంలో మాడేరు గ్రామంలో గనమయ్య అనే గిరిజన రైతు తాతల, తండ్రుల కాలం నుంచి అదే భూమిని నమ్ముకున్నాడు. కానీ అదే ఊరిలో మరో వ్యక్తి పేరుతో భూమి నమోదు అయ్యింది. సేద్యం చేసే రైతు పేరు నమోదు చేసినప్పుడు పేరును సరిగా చూసుకోనందున చాలా ఇబ్బందులు వస్తున్నాయి. ఏ రైతు సేద్యం చేస్తున్నాడో, అతని పేరు నమోదు చేస్తే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను.

రాష్ట్రంలో వున్న ఇనామ్ భూములు కానీ, ఇతర భూముల్ని ఎవరైతే సాగు చేస్తున్నారో, వాస్తవ హక్కుదారుల పేరుపై నమోదు చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. ములుగు నియోజక వర్గంలో మంగపేట ప్రాంతంలో సర్వే నెం.410లో దాదాపు 16వేల ఎకరాల భూమిని, వాస్తవంగా తాతల, తండ్రుల కాలం నుంచి నమ్ముకుని, గిరిజనులు, గిరిజనేతరులు ఆ భూమిని సాగు చేస్తున్నారు. కానీ రెవెన్యూ రికార్డుల్లో ఆ భూమి రెవెన్యూ భూమి అని వుంది. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌వారు ఆ భూమి వారిదంటున్నారు. అది ఫారెస్ట్ భూమి కాదు, కానీ వారి జి.పిలో ఫారెస్ట్ భూమి అని వుండవచ్చు. కనుక ఈ విషయాన్ని పరిశీలన చేయాలని కోరుతున్నాను. గతంలో ఏ ప్రభుత్వం వున్నా అసైన్‌మెంట్ కమిటీలు వుండేవి. కమిటీకి ఎమ్.ఎల్.ఏ ఛైర్మన్‌గా, సబ్‌కలెక్టర్ లేక ఆర్.డి.ఓ కన్వీనర్‌గా వుండేవారు. ఏవైనా ఇబ్బందులు వున్న చోట కమిటీ పరిశీలించిన తరువాత ట్రైబల్ ఏరియాల్లోని, రెండు నుంచి మూడు ఎకరాల భూమిని ట్రైబల్స్‌కి అసైన్ చేసేవారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కమిటీని నడుపు తున్నారా, లేదా తెలియజేయాలని కోరుతున్నాను. వాస్తవ సాగుదారులుగా వున్న రైతులు షెడ్యూల్డ్ ఏరియాలో అయితే ట్రైబల్స్‌కి, ఇతర ప్రాంతాల్లో అయితే పేద రైతులకి, ఆ ప్రభుత్వ భూమిని పేదలకు ఇచ్చే ఆనవాయితీ గతంలో వుండేది. ఇప్పుడూ ఆ విధానమే వుండాలని నేను కోరుకుంటున్నాను.

నా నియోజకవర్గంలో ట్రైబల్స్‌కి రెండు నుంచి మూడు ఎకరాలకు సంబంధించిన భూములకు పట్టాలు ఇచ్చారు. భూమి మాత్రం ఇతరుల పేరుపై వున్నది, కనుక దున్నుకోవడానికి కుదరదు. షెడ్యూల్డ్ ఏరియాల్లో 1/70 చట్టం పకడ్బందీగా అమలు జరపాలని కోరుతున్నాను. కో-ఆపరేటివ్ విషయాలు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారు చాలా ఉదారంగా పరిశీలించి న్యాయం చేస్తున్నారు. మిగిలిన ప్రాంతాల్లో అన్యాక్రాంతమైన భూముల్ని, ఎటువంటి అక్రమాలు లేకుండా గిరిజనులకు, గిరిజనేతరులకు భూమి లేనటువంటి పేదలకి రెండు నుంచి మూడు ఎకరాలు ఆ రైతు పేరుపై నమోదు చేస్తే ఉపయోగపడే పరిస్థితి వుంటుంది. హైదరాబాద్ నగరంలోని, మియాపూర్ ప్రాంతాల్లో వున్న భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రజలకు దక్కే విధంగా చూడాలని కోరుతున్నాను.

12.20 మ. సుమారు 30, 40 సంవత్సరాల నుంచి గిరిజనులు అటవీ భూములను సాగు చేసుకుంటున్నారు. 2005 సంవత్సరంలో పార్లమెంట్ తెచ్చిన అటవి హక్కు చట్టం ప్రకారం వాళ్లను ఆదుకోవాల్సిన అవసరం ఉన్నది. ఎక్కడైతే భూములను నమ్ముకున్న రైతులు ఉన్నారో వారందరికి ప్రభుత్వం న్యాయం చేయాలి. ఏ ప్రాంతంలోనైనా ఏ సమస్య ఉన్నా ఆ సమస్యను తక్షణం పరిష్కరించాలి. 31 జిల్లాల్లోని మండల హెడ్‌క్వార్టర్లలో ట్రైబల్స్ ఉన్నారు. జి.ఓ.నెం58 ప్రకారం హైదరాబాద్ నగరంలో 120 గజాల ల్యాండ్‌ను పేదవారికి ఇస్తున్నారు. భద్రాచలం పట్టణంలో పాలకేంద్రమని ఉంది. మా మంత్రి గారు అక్కడకు రాలేదు. అక్కడ సుమారు 50 గిరిజన

కుటుంబాలు 30, 40 సంవత్సరాలుగా ఉంటున్నారు. వారికి ఎటువంటి ఇంటి స్థలాలు లేవు. ఆ స్థలంలో వారికి కూడా ఒక్కొక్కరికి మూడు, నాలుగు సెంట్లు భూమి ఇచ్చే ప్రయత్నం చేయండి. అది పాడుబడ్డ ఏరియా, అక్కడ ప్రభుత్వం నిర్మాణం చేయడానికి వీలులేని పరిస్థితి ఉన్నది. తక్కువ జనాభా ఉన్న గిరిజనులకు జి.ఓ.58ని అమలు చేసి ఇండ్ల స్థలాలను మండల కేంద్రాల్లో ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ సండ్ర వెంకటవీరయ్య:-** అధ్యక్షా, రైతు సమన్వయ సమితులకు, భూ సర్వేలకు సంబంధం లేదని ముఖ్యమంత్రిగారు గతంలో చెప్పడం జరిగింది. నిన్న కూడా వారు స్పష్టంగా శాసనసభలో ఈ భూ సర్వేకు రైతు సమన్వయ సమితులకు సంబంధం లేదని మరొకసారి స్పష్టం చేయడం జరిగింది. ఈ సందర్భంగా క్రింది స్థాయి అధికారులు, గ్రామ సభలు జరుగుతున్న సమయంలో మండల సమన్వయ సమితి అధ్యక్షులను, జిల్లాకు నామినేట్ చేసిన వారిని వేదికల మీదకు పిలుస్తున్నారు. వీరికి ప్రభుత్వం ప్రత్యేక అధికారాలను ఏమైనా ఇచ్చిందా అన్న సందేహాలు ప్రజల్లో వస్తున్నాయి. ఈ అంశంపై ముఖ్యమంత్రిగారు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను. ఇప్పటికే రికార్డ్స్ ఆఫ్ రైట్స్ చట్టం ఉన్నది. కేంద్ర ప్రభుత్వం డిజిటలైజేషన్ మీద ఒక పథకం ప్రకటించడం జరిగింది. కేంద్రప్రభుత్వం భూ భారతి క్రింద మన నిజామాబాద్ కలెక్టర్ గారికి అవార్డును ఇవ్వడం జరిగింది. ఈ పథకాలను మనం ఏ రకంగా కొనసాగిస్తున్నామనే విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాల్సిందిగా కోరుతున్నాను. ఈ రోజు రెవెన్యూ వ్యవస్థలో, మండల వ్యవస్థ ఏర్పాటు అయిన తర్వాత 1985 సంవత్సరం జనాభాకు అనుగుణంగానే ఉద్యోగుల యొక్క నియామకాలు ఉన్నాయి. ప్రభుత్వ పరంగా రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఎంఆర్‌ఓలే సర్వే చేయడం జరుగుతున్నది. వారికి ఈ భూసర్వే విషయంలో ఆసక్తి తగ్గడం వల్ల కొన్ని రకాలైన సమస్యలు వస్తున్నాయి. 1985 జనాభాను సవరించి ఈ రోజు మారుతున్న పరిస్థితిని బట్టి మండల స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను ఒక స్టాఫ్‌ప్యాటర్న్ నియమించే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వివాదంలో ఉన్న భూముల గురించి స్పష్టత లేదు. వాళ్లు నోటీసు ఇస్తూ, రైతుల ఫిర్యాదులను స్వీకరిస్తున్నామని ఒక రోజు ముందుగా చెబుతున్నారు. దీని వల్ల మనం అనుకున్న లక్ష్యం నెరవేరదు. ఉదాహరణకు మా దగ్గర పెనుబల్లి మండలం తాళ్లపెంట గ్రామం ఉన్నది. అక్కడ ఉన్న సర్వే నెంబర్లకు రికార్డుల్లో ఉన్న సర్వే నెంబర్లకు చాలా వ్యత్యాసం ఉన్నది. మా జిల్లా మంత్రిగారు కూడా వారిని కలవడం జరిగింది. వాస్తవంగా అక్కడ కొన్ని వేల ఎకరాల భూమి ఉన్నది. లాస్ట్ సర్వే నెం 375 ఉంటే, రికార్డుల్లో 686 సర్వే నెంబర్ ఉన్నది. భూమికి రికార్డులకు సంబంధం లేకుండా ఉన్నది. బేతుపల్లి అని సత్తుపల్లిలో ఒక రెవెన్యూ మండలం ఉన్నది. భూమి విస్తీర్ణం 3500ఎకరాలు ఉంటే రికార్డుల్లో 6వేల ఎకరాలుగా ఉన్నది. అమ్మపాలెం అని రెవెన్యూ వెంసూర్ మండలంలో కూడా ఈ రకమైన పరిస్థితులు ఉన్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలంటే పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి రైతులకు న్యాయం జరిగే విధంగా చేయాలి. గతంలో సాదాబైనామాల పేరట 5ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు ఇచ్చి, రెవెన్యూ రికార్డులో వాళ్లకు హక్కు కల్పిస్తుందని చెప్పారు. ఆ రోజు 5 ఎకరాలు పైనున్న చాలా మంది రైతులు దరఖాస్తు పెట్టుకోలేదు. ఈ మధ్య కాలంలో రికార్డుల ప్రక్షాళన సందర్భంగా ఎవరైతే దరఖాస్తు పెట్టుకున్నారో వాళ్లకే పుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ప్రభుత్వం రైతులకు ఉచితంగా భూమిని ఇస్తామని ఏదైతే చెప్పిందో దాని వల్ల అందరి రైతులకు న్యాయం జరగలేదు. అందరికి న్యాయం జరిగే విధంగా చూడాల్సిందిగా కోరుతున్నాను. అలాగే వెబ్‌లాన్‌లో చాలా సమస్యలు ఉన్నాయి. వాళ్ల సమస్యలను చర్చించడం కోసం పూర్తి స్థాయిలో సిఎల్‌ఆర్ ఉండడం లేదు, సి.ఎస్.గారే దానికి ఇన్‌చార్జ్‌గా ఉంటున్నారు. కంప్యూటర్‌లో ఒక సర్వే నెంబర్ తప్పుపడితే దానిని సరిచేయాలంటే ఎంఆర్‌ఓలందరూ కూడా ఈ సాదాబైనామాల సందర్భంగా మూడు నెలలు మండల ఆఫీసును వదిలిపెట్టి కలెక్టరేట్‌లోనే ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ వెబ్‌లాన్‌లో జరుగుతున్న సాంకేతిక లోపాలను అరికట్టాలి. ఒక రైతు పేరు మీద సర్వే నెంబర్ ఫీడ్ చేసినా కూడా, మ్యాన్యువల్‌గా ఇవ్వాల్సిందే తప్ప ఆ సైట్‌లో మనం సరిచేసే పరిస్థితి లేదు. వెబ్‌ల్యాన్ సమస్యల మీద ప్రభుత్వం సాంకేతికంగా ఉన్న అప్‌డేట్స్‌ను ఉపయోగించుకునేందుకు ప్రయత్నం చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు చాలా సమస్యలు మన ముందు వచ్చి ఉన్నాయి.

గ్రామాల్లోని కొంత మంది రైతులు మొత్తం భూములను కౌలుకు ఇచ్చి పట్టణాలకు పిల్లలను చదివించడం కోసం వెళ్లడం జరుగుతున్నది. ఈ కౌలుదారులకు సంబంధించి మనం ఏమి చేయబోతున్నామని కూడా ప్రభుత్వం ఒక వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. సర్వే వ్యవస్థను మనం పటిష్టం చేయాల్సిన అవసరం ఉన్నది. మండల సర్వేయర్ కొలిస్తే ఒక రకంగా వస్తుంది. దాన్ని మనం జిల్లా సర్వేయర్‌కు అప్లై చేసినప్పుడు వారు వేరే రకమైన రిపోర్టు ఇస్తున్నారు. దీని వల్ల గ్రామాల్లో చాలా వివాదాలు, రాజకీయ ఘర్షణలు వచ్చే పరిస్థితి కూడా ఉన్నది. మండల సర్వేయర్‌కు, జిల్లా సర్వేయర్‌కు ఎందుకు తేడా వస్తుందో ఆలోచన చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. భూప్రక్షాళనలో సమస్యలు ఉన్న భూములు ఏవైతే ఉన్నాయో వాటికి మనం పరిష్కారం కనుగొనకపోతే మన రైతులకు

మేలు జరగదు. కల్లూరు మండంలో గతంలో కొంత మంది 500 ఎకరాల భూమిని వదులుకొని పాకిస్తాన్‌కి వెళ్లిపోయారు. హనుమాతాండా గిరిజనులు గత 40 సంవత్సరాల నుంచి ఆ భూమిని కౌలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు మేము డబ్బులు కడతామని చెప్పి ఆ రైతులు ప్రభుత్వానికి విజ్ఞాపనలు పెట్టడం జరిగింది. ఎవరైతే పాకిస్తాన్ వెళ్లిపోయారో వాళ్లు ఈ భూమిలో లేరు. కానీ అక్కడ రైతులు ఉన్నారు. వాళ్లకు సంబంధించి సమస్యలను మేము సిఎమ్ దృష్టికి తీసుకెళ్లాము. మా కలెక్టర్ గారు స్వయంగా లేఖ రాయడం జరిగింది. చాలా సంవత్సరాల నుంచి ఈ సమస్య ఉన్నది. అలాంటి భూములకు కూడా ఈ సందర్భంగా మనం పరిష్కారం కనుగొనాలి. ప్రభుత్వ భూములు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ హద్దులు నిర్ణయించి వాటిని కాపాడటానికి మనం ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉన్నది. ఆ రకంగా చేయనప్పుడు మియాపూర్ ల్యాండ్స్ లాగా చాలా భూ కుంభకోణాలు జరుగుతాయి. హైదరాబాద్ చుట్టుప్రక్కలే 17 వేల మందికి పైగా ఆక్రమణదారులు ఉన్నట్లుగా లెక్కలు తేలుతున్నాయి. ఎక్కడైతే ప్రభుత్వ భూములు ఉన్నాయో వాటిని స్పష్టంగా సర్వే చేసి మనం రక్షించడం కోసం ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

12.30 మ. రైతు సమన్వయ సమితుల పాత్ర ఏమిటి, విధివిధానాలు ఏమిటి? మార్కెట్‌లో వారికి రేటు రానప్పుడు, మీరు ఏ రకంగా ప్రయత్నం చేస్తారో స్పష్టతనివ్వాలి. రెవెన్యూ రికార్డులను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తహశీల్దారులను కస్టోడియన్స్‌గా పెట్టి చర్యలు తీసుకోవాలి. భూప్రక్షాళన సందర్భంగా, ఉన్న రికార్డులను, సరిచేయడం కాకుండా, ఫీల్డ్ లెవల్‌లో జరుగుతున్న సర్వే సమస్యలు, ఆ భూమికి సంబంధించి రికార్డులలో ఎక్కువ భూమి ఉంటే, వాటి సమస్యలను సరిచేసినప్పుడే ఈ సమస్యలు పరిష్కారమవుతాయి. తాత్కాలికంగా గ్రామసభలు పెట్టి అప్లికేషన్లు తీసుకుంటే సమస్యలు పరిష్కారం అవ్వవు. భూవివాదాలను పరిష్కరించడం కోసం మొత్తం సర్వే చేయించి, రైతుల రికార్డులను సరిచేయించి, వారికి పూర్తిస్థాయిలో హక్కులు కల్పించవలసిందిగా కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు:-** అధ్యక్షా, భూ రికార్డుల ప్రక్షాళనకు సంబంధించిన అంశంపై రవీందర్ రెడ్డి గారు, మల్లు భట్టి విక్రమార్క గారు, సున్నం రాజయ్య గారు, అక్బరుద్దీన్ గారు, సండ్ర వెంకటవీరయ్య గారు పాల్గొని తమ సూచనలు చేశారు. కొన్ని క్లారిఫికేషన్స్ అడిగారు. వారికున్నటువంటి అనుమానాలను వ్యక్తం చేశారు. ఒక ముక్కలో చెప్పాలంటే చివరిగా, మాట్లాడిన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు కొన్ని వాస్తవాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. భూములు, వాటి వివరాలు, వాటి రికార్డుల గురించి రాష్ట్రంలో ప్రజానీకం పడే బాధలు, వెతలు, యాతనలు చాలా ఉన్నాయి. వారు రైతులు కావచ్చు, భూయజమానులు కావచ్చు. ఇదంతా చెప్పాలంటే రాసుకుంటే రామాయణం అంత, వింటే భారతం అంత ఉంటుంది. ఒక అంతు లేదు. ప్రజలు ఎన్నో కష్టాలు అనుభవిస్తున్నారు. నిన్న స్టేట్‌మెంట్‌లో డెప్యూటి చీఫ్ మినిస్టర్ గారు చాలా స్పష్టంగా చెప్పారు. గత ప్రభుత్వాలు దశాబ్దాల నుండీ చేసిన నిర్లక్ష్యం వల్ల ఈ రాష్ట్రానికి ఈ పరిస్థితి దాపురించింది. ఇది చరిత్ర అధ్యక్షా. బయట ప్రజలు నేను చెప్పేది వింటున్నారు. ఒకవేళ నేను చెప్పేది తప్పు అయితే, మాకు గ్యారెంటీగా శిక్ష పడుతుంది. ఎందుకంటే, సత్యదూరమైన విషయాలు మాట్లాడడానికి ఆస్కారం లేదు. చాలా విషయాలు చెప్పారు. మేము మొత్తం అప్‌డేట్ చేశాము. ఇప్పుడే వీరయ్య గారు స్వయంగా చెప్పారు. He is on record. సర్వే నంబర్ల వ్యత్యాసం, భూమి వ్యత్యాసం గురించి చెప్పారు. సర్వే నంబర్ ప్రకారం రికార్డులలో రాసింది, మూడు వేల ఎకరాలుంటుంది, కొలిస్తే అయిదు వేల ఎకరాలుంటుంది. ఇంకొక చోట రికార్డులలో రాసింది అయిదు వేల ఎకరాలుంటుంది, కొలిస్తే మూడు వేల ఎకరాలుంటుంది. గాందారి మండలం కామారెడ్డి జిల్లా కిందకి వస్తుంది. అక్కడ ఈ మధ్యనే సర్వే చేశారు. ఒకొక్క గ్రామంలో చాలా భయంకరమైన తేడాలున్నాయి. అధికారికంగా, అధికారులు తేల్చిన లెక్క ఇది. చాలా డిఫరెన్స్ ఉంది. గుజ్జుల గ్రామంలో కాస్రా ప్రకారం 1403.13 కుంటలుంటే, 1(b) ప్రకారం, 1795.13 ఎకరాలు ఉంది, లెక్క తేలనిది 392 ఎకరాలు ఉంది. మాతుసంఘం అనే గ్రామంలో భయంకరమైన తేడా ఉంది. కాస్రా ప్రకారం, 1975.32 ఎకరాలుంటే, 1(b) ప్రకారం 5250 ఎకరాలుంది, 3242 'ఎకరాలు అదనంగా ఉంది. ఇట్లా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. రాసుకుంటే రామాయణం అంత, వినుకుంటూ పోతే భారతం అంత ఉంది అధ్యక్షా. వెబ్‌ల్యాండ్ అని ఉంటుంది. అది ఒక పెద్ద గందరగోళం అధ్యక్షా. చాలా చిత్రవిచిత్రమైన పరిస్థితి అధ్యక్షా. వీరయ్య గారు చాలా చక్కగా చెప్పారు. వెబ్‌ల్యాండ్‌లో ఉన్న దాన్ని సరిచేయించుకోడానికి వారి జిల్లాలో ఒక ఎంఆర్ఓ గారు మూడు నెలలు కలెక్టరేట్‌లో ఉన్నారని చెప్పారు. రెండు నిమిషాల క్రితమే వారు చెప్పారు. ఇట్లా చాలా ఉన్నాయి. ఎంత అస్తవ్యస్తంగా, ఎంత గందరగోళంగా ఉందో అధ్యక్షా. దీంట్లో చాలా మంది చెలరేగిపోయారు. పైరవీకారులు, విపరీతమైన లంచాలు తీసుకునేవారు, డబ్బు ఇవ్వనిదే పని చేయని వారు, ల్యాండ్ మాఫియాకి సంబంధించిన వారు, నకిలీ పత్రాలు సృష్టించే వారు, నకిలీ పాస్ బుక్కులతో ఇష్టానుసారం లక్షల్లో, కోట్లలో లోన్లు తీసుకున్నవారున్నారు. ఈ విధంగా అనేక అకృత్యాలు జరిగాయి. ల్యాండ్ గ్రాబర్స్ ఉన్నారు. ఈ విధంగా రకరకాల ఇబ్బందులున్నాయి. డబుల్ రిజిస్ట్రేషన్స్ వంటి భయంకరమైన విషయాలు

చోటుచేసుకొన్నాయి. అస్తవ్యస్తమైన పరిస్థితి ఉంది. నేను, శామీర్‌పేట మండలం, కేశవరం గ్రామానికి వెళ్లినప్పుడు మిషన్ భగీరథ పథకం కింద మంచినీళ్లు వస్తున్నాయా అని అడిగితే, ఆ గ్రామ ప్రజలు, వస్తున్నాయి సార్, ఇంకా అదనంగా ఒక ట్యాంక్ కావాలని అన్నారు. దానితోపాటు, రెవెన్యూ రికార్డులకు సంబంధించి కూడా చెప్పారు. ఆ తరువాత ఇంకొకరెండు గ్రామాలలోని ప్రజలను కూడా అడిగాము. అదే విధంగా శామీర్‌పేట మండలం, లక్ష్మాపూర్ అనే గ్రామ ప్రజలు, వారి ఊరికి రెవెన్యూ మ్యాప్ లేదని చెప్పారు. భట్టివిక్రమార్క గారు, చాలా గంభీరమైన ఉపన్యాసం ఇచ్చారు. వారు శేర్షాసూర్ నుండి జమలాపురం కేశవరావు దాకా చాలా మంది పెద్దల పేర్లు తీసుకొచ్చారు. మన్రో పేరు కూడా తీసుకొచ్చారు. ఈ మన్రో, గిన్రో మనకు సంబంధించినవారు కారు అధ్యక్షా. తెలంగాణ భూ రికార్డులకి సంబంధించి మన్రో, గిన్రో ఎవరూ మనకు లేరు. మనకు, ఈరోజున్న హైదరాబాద్ సిటీ నిర్మాణం, ఇక్కడ స్థాపించబడ్డ అనేక రకాల విద్యాసంస్థలు, హాస్పిటల్స్, రెవెన్యూ వ్యవస్థ ఎలా ఉండాలని విధాన రూపకల్పన చేసిన మహనీయుడు, ప్రాత: స్మరణీయుడు, పొద్దునే లేస్తే స్మరించుకోవలసిన గొప్ప వ్యక్తి సాలార్‌జంగ్.1 అధ్యక్షా. ఆయన ఇదంతా చేశారు. It was initiated by Mr. Salarjung.I and it was completed by Salarjung.II. ఇది పెద్దలు చెబుతున్న సత్యం. If I am wrong, I stand for correction also. నాకున్న పరిజ్ఞానం ప్రకారం చెబుతున్నాను. 1932-34 వరకూ ఆ రోజున్న నిజాం రాజు గారు, కంప్లీట్‌గా ల్యాండ్ విషయం తేల్చాలనుకున్నారు. జాగీర్‌దార్లు, జమిందార్లు ఉన్నప్పటికీ, ప్రజల ఇంట్రస్ట్‌తో నిజాం రాజు గారు సర్వే సెటిల్‌మెంట్ చేయించారు. నిజాం రాజు గురించి చాలా మందికి చాలా భిన్నాభిప్రాయాలున్నాయి. మాకుండే అభిప్రాయం మాకుంది. నిజాం రాజు చేసిన మంచి పనులు కూడా ఉన్నాయి. ప్రపంచంలోనే ఎవరూ చేయని మంచి పనులు వారు చేశారు.

12.30 ము. మా నాయనగారు కోర్టుకు వెళితే ఆరోజు నిజాం హయాంలో హైకోర్టు మాకు అదనంగా రూ.70వేల నష్టపరిహారం ఇస్తే నిజాం ప్రభుత్వం కోర్టు ఉత్తర్వులను మన్నించి మాకు ఆ డబ్బును చెల్లించింది. ఇండిపెండెంట్ జ్యుడీషియరీని గౌరవించే సంస్కారం, ప్రజల పట్ల కన్‌సర్న్ ఉన్నటువంటి ప్రభుత్వం ఆరోజు ఉన్నది. నేను తెలంగాణ చరిత్ర గురించి చెప్పాలని చెప్పాను తప్ప నాకు అదనంగా చెప్పాలనే ఇంట్రస్ట్ ఏం లేదు. నిజాంసాగర్ ప్రాజెక్టును ప్రజల కోసం కట్టారు. 1932 నుంచి 1934 వరకు నిర్వహించిన బందోబస్తు చేశారు (ఇంగ్లీషులో ల్యాండ్ సెటిల్‌మెంటు అంటారు). ఈ నంబర్‌కు ఇంత, ఈ గెట్టు ఇంత, ఇది శివారు రాయి, ఇది పొలిమేర రాయి అనే విధంగా ఒక నక్షల్ తయారు చేశారు. తెలంగాణలో వాడే పదాలు ఒకప్పుడు నిజాం రాజు కింద ఉండే హైదరాబాదు సంస్థానం, ఆ తదనంతరం బూర్గుల రామకృష్ణారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్న హైదరాబాదు రాష్ట్రంలో వాడే వాడుక పదాలు కొంచెం ప్రత్యేకంగా ఉంటాయి. It was a critical composition. ఇక్కడ నివసించే ప్రజలలో కొంతమంది మరాఠీ మాట్లాడే ప్రజలు ఉండేవారు, కన్నడం మాట్లాడే ప్రజలు ఉండేవారు, తెలుగు మాట్లాడే ప్రజలు ఉండేవారు. అందుకే మన దగ్గర పదాలు చాలా గమ్మత్తుగా ఉంటాయి. ఇప్పుడు కూడా అవే పదాలు చలామణిలో ఉన్నాయి. ఆంధ్ర పదాలకు మన పదాలకు పొంతన ఉండదు. చాలా తేడా ఉంటుంది. మన దగ్గర ఖాతా అంటాము లేదంటే సేత్వార్ అంటాము. సేత్వార్ అంటే మరాఠీ పదం. ఈ గ్రామానికి ఇన్ని సర్వే నంబర్లు ఉన్నాయి, ఇంత ఖాతా ఉంది, ఇంత కథ ఉన్నది, టోటల్ ఎంత అంటే దానిని గోస్వార్ అంటారు. గోస్వార్ అంటే total extent of village. అది కూడా మరాఠీ పదమే. సేత్వార్ అని, గోస్వార్ అని కొన్ని మరాఠీ పదాలు తెలంగాణలో ఈరోజుకు కూడా చెలామణిలో ఉన్నాయి. ఆంధ్ర ప్రాంతంలో డికెటి పట్టా అంటారు. అది మనం అర్థం కాదు. ఆంధ్రకు, తెలంగాణకు కంపేరిజన్ చేస్తే రెవెన్యూ చట్టం కూడా వేరుగా ఉన్నది. Telangana Revenue Act was totally different from Andhra State. చరిత్రలో ఇవన్నీ జరిగాయి.

మిత్రులు భట్టి విక్రమార్క గారు ఒక మాట చెప్పారు. నేను వారికి స్పష్టంగా మనవి చేస్తున్నాను. ఇది ప్రజలకు సంబంధించిన అంశం. పరిస్థితి సవ్యంగా లేదు. ఏదో ఒక సందర్భంలో మనందరం దీనిని బాధ్యతగా తీసుకొని సవరించి చక్కబర్చాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నది. వారు మాట్లాడుతూ భూ ప్రక్షాళన అనేది నిరంతర ప్రక్రియ, ఒక్క రోజుతో ముగిసేది కాదు, మీరు దీనికి ముగింపు పలుకుతారా అని అడిగారు. భట్టి విక్రమార్క గారూ మేం ముగింపు పలకబోతున్నాము. అది ఏ విధంగా అన్నది ముందుముందు చెబుతాను. బహుశా మీరు విజ్ఞతతో నన్ను అప్రీషియేట్ చేస్తారనుకుంటున్నాను. మీ అప్రీషియేషన్ కోసం నేను ఎదురుచూస్తుంటాను. గతంలో కొనసాగిన పరంపరను బట్టి వారన్నారు. తప్పు లేదు. అందుకే వారిని తప్పుబట్టడం లేదని చెప్పాను. ఇంకొక మాట కూడా వారు చెప్పారు. మొత్తం 35 శాతం పార్ట్ – బిలోకి తోస్తున్నారని అన్నారు. దీని గురించి మన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారు, మన రెవెన్యూ కార్యదర్శి మీనా గారు, మాజీ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మగారు, దీనికి స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న కరుణ గారు, జిల్లా కలెక్టర్లతో కనీసం ముప్పై, నలభై సమావేశాలు ఏర్పాటు చేసుకొని సాధ్యాసాధ్యాలను గురించి చర్చించాము. ప్రాక్టికల్‌గా మిర్యాలగూడ ఆర్డీఓ కిషన్‌రావు గారికి, భువనగిరి ఆర్డీఓ భూపాల్‌రెడ్డి గారికి మూడు నెలల పాటు

ఇంప్లిమెంట్ చేయమని చెప్పాము. సిద్ధిపేట జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డి గారు, ప్రస్తుత రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్ గారిని వారి జిల్లాలలో పూర్తిగా అధ్యయనం చేయమని చెప్పాను. వారు కొన్ని గ్రామాలను ఎంచుకొని ప్రక్షాళన చేసిన తరువాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను బట్టి ఒక నిర్ధారణకొచ్చి ముందుకు సాగొచ్చని భావించి ఇప్పుడు ముందు పోతున్నాము. భట్టి విక్రమార్క గారికి ఆ సమాచారం ఎవరిచ్చారో గానీ అది కరెక్ట్ కాదు. చాలామంది దుర్మార్గులు పేదల భూములు కొట్టేస్తారు. అసైన్డ్ భూములు కొట్టేస్తారు. నోరు లేని వారికి దిక్కులేని పరిస్థితి. ఇవన్నీ జరగవద్దని భావించి వందకు వంద శాతం దీంట్లో పారదర్శకత పాటించాలని ఆదేశించడం జరిగింది.

మేడ్చల్ జిల్లా జాయింట్ కలెక్టర్ గారు నేను ఆ గ్రామాలకు వెళ్లినప్పుడు ధర్మారెడ్డి గారిని యధాతథంగా అక్కడ ఉన్నటువంటి స్టేట్‌మెంట్ ఇవ్వమని అడిగాను. వారు ఇచ్చారు. ఆ స్టేట్‌మెంట్ ప్రకారం ప్రతి గ్రామంలో సుమారు 450 డెడ్ ఖాతాలు ఉన్నాయి. డెడ్ ఖాతా అంటే వ్యక్తి చనిపోయినప్పటికీ ఖాతా ఆయన పేరుమీదనే కొనసాగుతున్నది. చనిపోయాడని రికార్డులో రాస్తారు కానీ దానిని మార్చరు. మ్యుటేషన్ కాదు. మ్యుటేషన్ కావాలంటే అదంతా పెద్ద గందరగోళం, అర్థం కాని పరిస్థితి. నెలల తరబడి తిరగాలి. చదువురాని వారు చాలా ఇబ్బంది పడుతుంటారు. అర్థం కానివారికి అసలే అర్థమే కాదు. కానీ నేనొక మాట మనవి చేస్తున్నాను. నేను ఈ విషయంలో బాగా సంతోషంగా ఉన్నాను. ఇంత జటిలమైన సమస్య అనుకున్నది కొంచెం కష్టపడితే ఏ విధంగా సులభంగా పరిష్కారమవుతుందో తెలుస్తున్నది. ఇప్పటివరకు జరుగుతున్న ఈ ప్రక్షాళనలో రెండు భాగాలు చేయమని నేనే చెప్పాను. ఎందుకంటే భూములకు సంబంధించి న్యాయపరమైన చిక్కులు, కోర్టు వివాదాలు ఉంటాయి. కోర్టులో పెండింగు ఉన్న భూముల గురించి మనం ఇప్పటికిప్పుడు పరిష్కారం చేయలేము. కాబట్టి అలాంటి భూములు తప్పనిసరిగా పార్ట్ - బిలో ఉంటాయి. అదే విధంగా కొన్నింటి గురించి ఎంత చెప్పినా కూడా ఒకొరికొకరం అర్థం చేసుకోకుండా కొంతమంది మొండిగా ఉంటారు. దీనినే దాయాదుల వైరం అంటారు. ఇలాంటివి కూడా అప్పటికప్పుడు పరిష్కారం చేయలేము. ఇలా కొన్ని అప్పటికప్పుడు పరిష్కరించలేనివి తప్ప మొత్తం గ్రామ రైతులకు అంగీకారంగా ఉండే భూములను పరిష్కరించి వాటి ప్రక్షాళన పూర్తి చేయమని చెప్పాను. దీనికి సంబంధించి 1418 అధికారుల బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.

మొత్తం తెలంగాణ రాష్ట్రంలో ఉండే భూమి ఎన్నికల తదనంతరం ఆర్డినెన్స్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతానికి కొన్ని మండలాలను కేటాయించిన తరువాత తెలంగాణ రాష్ట్రం యొక్క టోటల్ ల్యాండ్ ఎక్స్‌టెంట్ అంటే దీంట్లో గుట్ట, చెట్టు, గ్రామ కంఠం వంటివి కలుపుకుంటే 2.76 కోట్ల ఎకరాలు మన రాష్ట్రం యొక్క భూభాగం. మొత్తం రెవెన్యూ గ్రామాలు 10,885 కాగా ఇందులో 10,806 గ్రామీణ ప్రాంత రెవెన్యూ విలేజెస్ కాగా మిగిలినవి హైదరాబాదు, నిజామాబాద్, వరంగల్ లాంటి అర్బన్ ఏరియాలు కూడా ఉన్నాయి. అర్బన్ ఏరియాలు కూడా రెవెన్యూ విలేజెస్ కిందనే పరిగణింపబడ్డాయి. మొత్తం 2 కోట్ల 76 లక్షల ఎకరాలు తెలంగాణ రాష్ట్రం యొక్క భూ విస్తీర్ణం కాగా ఈ భూమి మొత్తం 10,885 గ్రామాల కింద విభజింపబడి ఉన్నది. అందులో 10,806 గ్రామీణ వ్యవసాయ భూములు, మిగిలినవి అర్బన్ ప్రాంతాలకు చెందిన భూములు. కాబట్టి గ్రామీణ వ్యవసాయానికి సంబంధించిన భూములను ముందుగా ప్రక్షాళన చేయమని చెప్పాను. కారణమేమిటంటే వారికి పెట్టుబడి కింద ప్రభుత్వం డబ్బులు చెల్లించాలని ప్రభుత్వం ఒక పాలసీ డెసిషన్ తీసుకున్నది కాబట్టి ఆ రైతుల యొక్క లెక్క తేలితే ఎకరానికి రూ.4వేల చొప్పున రెండు పంటలకు కలిపి రూ.8వేల చొప్పున వచ్చే మే నెలలో రైతుల ఖాతాలో డిపాజిట్ చేయబోతున్నందున ప్రథమ ప్రాధాన్యతగా వారి భూములను ప్రక్షాళన చేయమని ఆదేశించడం జరిగింది. అతి ఎక్కువ భూమి ఉండేది కూడా ఇక్కడే. అందుకు గాను 1418 అధికారుల బృందాలు ఎండనకా, వాననకా అహోరాత్రులు కష్టపడుతున్నారు. సెప్టెంబర్,15 నుంచి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టాం, దీనిని డిసెంబర్,31 వరకు ముగిస్తామని తెలియజేస్తున్నాను.

**12.50 మ.** ఒకసారి ముగిసిన తరువాత రైతులకు స్పష్టమైన అనేక రక్షణలు కల్పించే విధంగా అనగా, ప్రస్తుతం పాస్‌పోర్టుకు ఉండే రక్షణల కంటే కూడా బెటర్‌గా, ట్యాంపర్ చేయలేనటువంటి పట్టేదార్ పాస్‌పుస్తకాలను ఇవ్వడం జరుగుతుంది. 6,242 రెవెన్యూ గ్రామాల్లో మొదటి విడతగా బృందాలన్నీ పనిని ప్రారంభించగా, 3,500 గ్రామాల్లో వర్క్స్ కంప్లీట్ అయ్యాయి. మిగిలిన 2,700 గ్రామాల్లో 5 నుండి 7 రోజుల్లో వర్క్స్ కంప్లీట్ కాబోతున్నాయి. Once this is completed, sixty percent of the State will be cleaned up. మిగిలిన 40 శాతం గ్రామాలను వచ్చే డిసెంబర్ 31 లోపు కంప్లీట్ చేయడం జరుగుతుంది. ఆ తరువాత పట్టణ ప్రాంతంలో భూముల ప్రక్షాళన జరుగుతుంది. భట్టివిక్రమార్క గారు చెప్పినట్లుగా 35 శాతం భూమి పార్ట్ బిలోకి పోవడం లేదు. ఇప్పటి వరకు క్లియర్ చేసిన భూరికార్డుల జాబితాను చెబుతాను. రాష్ట్రంలో జగిత్యాల జిల్లా మొదటి స్థానంలో ఉంది. 99 శాతం పార్ట్ ఏ లో రికార్డులు క్లియర్ అయ్యాయి. జగిత్యాల జిల్లా అధికార యంత్రాంగానికి, సభ్యులు జీవన్‌రెడ్డి గారికి, చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ గారికి, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు గారికి, అక్కడి

శాసనసభ్యులకు మరియు పార్లమెంట్ సభ్యులకు మరియు జిల్లా కలెక్టర్ గారికి మనందరి తరఫున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేయస్తున్నాను.

జగిత్యాల జిల్లాలో 99 శాతం భూరికార్డులను క్లీన్ చేసి ఫైనల్ చేయడం జరిగింది. తరువాత స్థానంలో మేడ్చల్ జిల్లాలో 96 శాతం జరిగింది. This percentage is put in Part-A. ఇది పార్ట్ ఏ లో డిక్లేర్ అయింది. విక్రమార్క గారు నిన్న అన్నందున ఈ వివరాలను కొత్త జిల్లాల ప్రకారం చెబుతున్నాను. జగిత్యాల జిల్లాలో 99 శాతం పార్ట్ ఏలో చేర్చబడింది. మేడ్చల్ జిల్లాలో 96 శాతం, నల్గొండ జిల్లాలో 96 శాతం, సంగారెడ్డి జిల్లాలో 96 శాతం, సూర్యాపేట జిల్లాలో 96 శాతం, రాజన్న -సిరిసిల్ల జిల్లాలో 95 శాతం, కామారెడ్డి జిల్లాలో 93 శాతం, జోగులాంబ-గద్వాల్ జిల్లాలో 93 శాతం, నిజామాబాద్ జిల్లాలో 93 శాతం, యాదాద్రి భువనగిరి జిల్లాలో 92 శాతం, పెద్దపల్లి జిల్లాలో 91 శాతం, మహబూబ్‌నగర్ జిల్లాలో 91 శాతం, నాగర్‌కర్నూల్ జిల్లాలో 91 శాతం, వనపర్తి జిల్లాలో 90 శాతం, వికారాబాద్ జిల్లాలో 89 శాతం, మెదక్ జిల్లాలో 86 శాతం, రంగారెడ్డి జిల్లాలో 86 శాతం, ఆదిలాబాద్ జిల్లాలో 85 శాతం, ఖమ్మం జిల్లాలో 85 శాతం, సిద్ధిపేట జిల్లాలో 83 శాతం, భూపాలపల్లి జిల్లాలో 82 శాతం, జనగాము జిల్లాలో 81 శాతం, ఆసీఫాబాద్ జిల్లాలో 81 శాతం, మంచిర్యాల జిల్లాలో 79 శాతం, కరీంనగర్ జిల్లాలో 79 శాతం, వరంగల్ రూరల్77 శాతం, భద్రాది-కొత్తగూడెం జిల్లాలో 76 శాతం, వరంగల్ అర్బన్-74 శాతం, మహబూబాబాద్ జిల్లాలో 73 శాతం, నిర్మల్ జిల్లాలో 73 శాతం ఈ విధంగా పార్ట్ ఏలో రికార్డుల ప్రక్షాళన జరిగింది మరియు వీటి డిక్లరేషన్ కూడా జరిగింది.

స్టేట్ ఏవరేజ్‌గా అన్ని జిల్లాలను తీసుకుంటే అగ్రిగేట్‌గా 87 శాతం భూమి పార్ట్ ఏలో వచ్చింది. మిగిలిన 13 శాతం అనగా జగిత్యాలలో 1 శాతం, మిగిలిన జిల్లాల్లో 2 నుంచి 4 శాతం మిగిలి ఉన్నాయి. పార్ట్‌బిలో ఉన్నటువంటి భూమి అనగా తమరి ద్వారా నేను ఇంతకు ముందు తెలియజేసినట్లుగా, సత్వరమే పరిష్కారం కాలేనటువంటి, ఇప్పటికిప్పుడే తేల్చ లేని, ఏవైతే కోర్టు వివాదాల్లో ఉన్నటువంటి, ఇవి కాకుండా మిత్రులు సున్నం రాజయ్య గారు చెప్పిన సమస్య మొదటి నుంచి ఉన్నది. రెవెన్యూ, ఫారెస్ట్ వారు వేరు వేరు బౌండరీలు చెబుతున్నారు. ఇది ముఖ్యంగా వేదిస్తున్న సమస్య. ఆ పీడ కూడా వదలాలని ఈ సందర్భంగా దానిని కూడా చేయాలని చెప్పాము. పార్ట్‌బిలో పరిష్కారం కాకుండా, జటిలంగా ఉంటున్నటువంటి మూలానా పార్ట్ బిలో కూడా పెద్ద అమౌంట్ ఆఫ్ ల్యాండ్ ఉంది. దానిపై మనందరం ఒక వ్యూ తీసుకొని ప్రక్షాళన చేయడం వల్ల గిరిజనులకు మేలు జరిగే అవకాశం ఉంది. రెవెన్యూ, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ తగాదాల్లో ఉన్న భూములు, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న భూములు, దాయాదుల కొంత మొండి వైఖరి వల్ల ఉన్న భూములు పార్ట్-బిలో ఉన్నాయి.

14 జిల్లాల్లో 90 శాతంపైగా భూములు పార్ట్ ఏ లోకి రావడం జరిగింది. ఇది చాలా సంతోషకరం. భూరికార్డుల ప్రక్షాళన చేసిన తరువాత, ఆ గ్రామంలో ఎవరికి వివాదం లేకుండా ఎవరి భూమిని వారికి నిర్ధారించిన తరువాత, మొత్తం గ్రామం ఒప్పుకునే విధంగా చేసిన తరువాత అనగా, ఉదాహరణకు రామిరెడ్డి గారికి 5.16 ఎకరాలు ఉంది. దీనిని వారు, వారి కుటుంబం మరియు గ్రామస్థులందరూ ఒప్పుకున్నారు. ఆయన పేరుపై రాశారు. ఆ కాగితాలపై ఆ గ్రామంలోని రైతులందరి సంతకాలు తీసుకోవడమే కాకుండా, గ్రామసభలో ఎవరెవరి భూమి ఎంత అనే వివరాలను పారదర్శకంగా మైక్ పెట్టి అనౌన్స్ చేస్తూ డిక్లేర్ చేయడం జరుగుతుంది. అంతే కాకుండా, ఆ గ్రామంలో ఉండే పంచాయతీ భవనానికి గానీ, ప్రభుత్వ పాఠశాల భవనానికి గానీ, ఇవేవీ లేని తండాల్లో, గిరిజన ప్రాంతాల్లో గ్రామంలోని చావడికి బోల్డ్ లెటర్స్‌లో ఈ వివరాలను అంటించాలని సూచించడం జరిగింది. ప్రజలు చూసుకోవడానికి వీలు ఉంటుంది. రైతులందరి సంతకాలు తీసుకోవడం, గ్రామ సభలో రైతులందరి ముందు డిక్లేర్ చేయడం, అందరికి అందుబాటులో ఉండే గ్రామ పంచాయతీ గోడకు గానీ, పాఠశాల భవనం గోడకు గానీ, ఇతర ప్రభుత్వ భవనాల గోడలకు గానీ అతికించాలని చెప్పడం జరిగింది. ఆ విధంగా వంద శాతం పారదర్శకంగా ఉంటుంది. మిగిలింది చిన్న మొత్తం కాబట్టి దానిని పరిష్కరించడానికి పెద్ద సమయం పట్టదు, దానిని కూడా చేపట్టడం జరుగుతుంది.

పెద్దలు జానారెడ్డి గారు మాట్లాడుతూ మేము కూడా సాదాబైనామాలు చేశామని చెప్పారు. వారు చేయలేదని చెప్పడం లేదు. 10 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో 2,93,654 దరఖాస్తులు రావడం జరిగింది. రెవెన్యూ రికార్డుల్లో ఉన్న వివరాలు చెబుతున్నాను. వీరు ఫీజు తీసుకొని 11,653 దరఖాస్తులు మాత్రమే పరిష్కరించడం జరిగింది. చాలా బాగా చేశారు. 90 శాతం చేశామని జానారెడ్డి గారు చెప్పారు. కానీ, వారు కేవలం 4 శాతం మాత్రమే చేశారు. ఈ రోజు టిఆర్ఎస్ ప్రభుత్వం ఎటువంటి ఫీజు లేకుండా సాదాబైనామా దరఖాస్తులు అడగ్గా, 11,19,111 దరఖాస్తులు రాగా, 6,18,368 దరఖాస్తులు రెగ్యులర్ చేసి వారికి హక్కులు కూడా ఇచ్చాము. మిగిలినవి పరిశీలనలో ఉన్నాయి. నిన్న వారు చెప్పిన విషయాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. ఇంత కఠినమైన, జటిలమైన భూ సమస్యలు దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. ప్రజలు అనేక అగచాట్లు పడుతున్న భూమికి సంబంధించిన వివరాలు, రెవెన్యూవాళ్లు, ఫారెస్ట్, ఇతరత్రా శాఖలు వారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ప్లానింగ్ డిపార్టుమెంట్‌లో ఉన్న సంఖ్య, అందుబాటులో ఉండే రఫ్ కౌంట్

ఫిగర్ 55 లక్షలు అని నిర్ధారణ చేయడం జరిగింది. పక్కాగా అసలు నెంబర్ కూడా వస్తుంది. దానితో అది నిజమా కాదా తేలిపోతుంది. 55 లక్షల మంది రైతు కుటుంబాలతో ముడిపడిన సమస్య.

పెద్దఎత్తున వేలాది ప్రభుత్వ బృందాలు గ్రామాల్లో 10 రోజుల పాటు ఉండి భూ రికార్డులు సరిచేసే కార్యక్రమంలో అనేక ప్రక్రియలు ఉంటాయి. టామ్‌టామ్ వేయించడం, అనేక ప్రక్రియల ద్వారా చెప్పడం, గ్రామాల్లోకి బృందాలు వెళ్లినప్పుడు నోటీసులు ఇస్తారు. ఆ సమయంలో అందరు ఉంటారు, ఉండరు. కావున, అందరికి తెలియాలని ప్రెస్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా యాడ్స్ ఇస్తాము. యాడ్స్ ఇచ్చి వందల కోట్ల రూపాయలు దుబారా చేశారని నిన్న భట్టి విక్రమార్క గారు అన్నారు. చాలా ప్రముఖమైన అంశం మరియు కోట్లాది మందికి రిలీఫ్ ఇచ్చే అంశం గురించి తెలియజేయడానికి రాష్ట్రంలో ఉన్న తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ భాషకి సంబంధించిన దాదాపు 32 పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో యాడ్స్ కోసం ఐ అండ్ పి ఆర్ డిపార్ట్‌మెంట్ వారు చేసిన ఖర్చు 7 కోట్ల 35 లక్షలు మాత్రమే, వందల కోట్లు కాదు. అది కరెక్ట్ కాదు. I appeal to the Member to correct himself.

1.00 మ. కాబట్టి, వందల కోట్ల రూపాయలు అనేది కరెక్ట్ కాదు. 'ప్రచార వేదికగా శాసన సభ' అని నిన్ననే పత్రికలో స్టేట్‌మెంట్ చూశాను. శాసన సభలో చెప్తేనేమో ఒక బాధ ఉంది. కాంగ్రెస్ పార్టీది ఒక వింత వైఖరి. పేపర్ ప్రకటన ఇస్తే డబ్బులు ఖర్చు పెట్టారని అంటారు. మరి ఎక్కడ చెప్పాలి, శాసన సభలోనూ చెప్పొద్దు, పేపర్ ప్రకటనా ఇవ్వొద్దు అంటే ప్రజలకు ఏ విధంగా తెలియాలి? ఈ వైఖరి కరెక్ట్ కాదని మనవి చేస్తున్నాను. నయీం భూములని భట్టి విక్రమార్క గారు మాట్లాడారు. నయీం భూములు కూడా ఉంటాయా, ఇదేమైనా కొత్త కాలమా, పహాణీల కాలమా, లేక పాస్ బుక్కుల కాలమా? ఈ నయీం లాంటి నర రూప రాక్షసుల సృష్టి కర్తలు ఎవరు? వీళ్లని పెంచి పోషించిన వాళ్లు ఎవరు, వాళ్ల ఆగడాలకు ఆజ్యం పోసింది ఎవరు, ఎప్పుడు వాళ్లు చెలరేగారు, ఎప్పుడు కనుమరుగైపోయారో ప్రపంచానికి తెలియదా.. సరే అది చరిత్ర. నయీం భూములని ఉండవు, అది కరెక్ట్ కాదు. నయీం అనే వ్యక్తి ప్రజలను బెదిరించో, ఆగడాలు చేసో వారి భూములను అక్రమంగా లాక్కుని, అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఆ విషయమై ఇదే సభలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు నయీం వ్యవహారంపై చర్చ జరగాలని అన్నారు. మేము అంగీకరించాము. తమరు కూడా అనుమతి ఇచ్చారు. ఆ చర్చ వచ్చిన నాడు పూర్తి వివరాలు సభ ముందు ప్రవేశ పెడతాము. మియాపూరు భూముల మీద కూడా చర్చ జరగాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు అజెండా ఇచ్చారు. ఆ విషయాన్ని తమరు షార్ట్ డిస్కషన్‌లో ఇన్‌క్లూడ్ చేయండి. Government is ready to discuss. కానీ, ఇది సందర్భం కాదు. నయీం ఆక్రమించిన భూములు గాని, మియాపూరుకు సంబంధించిన భూములు గాని పూర్తి స్థాయిలో థ్రెడ్‌బేర్‌గా ప్రభుత్వం వివరాలు సభ ముందు ఉంచడమే కాకుండా చర్చ చేయడానికి, మీకు సరైన సమాధానం ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉంది.

సభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి గారు ముఖ్యంగా రెండు ప్రశ్నలు అడిగారు. ఒకటి అసైన్డ్ భూముల గురించి అడిగారు. అసైన్డ్ భూముల విషయంలో, ఇది చెప్తే మరల అదో పంచాయితీ. అసైన్‌మెంట్ భూములు ఇవ్వడానికి ఒక పర్పస్ ఉంది. ఒక పేద కుటుంబానికి భూమి ఎందుకు ఇస్తాము, ఆ భూమి ఆ కుటుంబానికి ఒక ఎకనమిక్ యూనిట్ కావాలి. ఆ భూమి వారు బ్రతకడానికి దోహద పడే విధంగా ఉండాలి. కానీ, మన ఖర్మ, ఈ రాష్ట్రంలో 60 సంవత్సరాల నుండి జరిగిన భూ అసైన్‌మెంట్ తతంగం most unscientific, most undesirable way. చింతమడక గ్రామం, నేను పుట్టిన నా సొంత గ్రామంలో వడమట గడ్డలో 93 ఎకరాల ప్రభుత్వ మరియు పోరంబోకు భూమికి సంబంధించి 136 మందికి సర్టిఫికేట్ ఇచ్చారు. దానికి ఒక బార్డర్ గీయలేదు, ఏ వ్యవసాయ కమతానికి ఎలా వెళ్లాలని చూపించ లేదు, ఈ విధంగా ఇంత అశాస్త్రీయంగా చేశారు. అది ఆర్థిక యూనిట్ అవుతుందా లేదా అనే విషయం ఆలోచించకుండా మనిషికి 6 నుండి 13 గుంటలకు సర్టిఫికేట్ ఇచ్చినప్పటికీ, అశాస్త్రీయంగా ఉండడం వలన ఆ భూమిని దున్నకపోవడం, ఆ భూమిపై ఆదాయం రాకపోవడం ఈ విధంగా అనేక కారణాలు ఉన్నాయి. ఇది మొత్తం ఫెయిల్ అయ్యిందని నేను అనడం లేదు. ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని తీసుకువచ్చింది శ్రీ పి.వి. నర్సింహా రావు గారే. ఈ విషయాన్ని ఎవరూ కాదనలేరు. ఇది చరిత్ర. వారిని తప్పకుండా అభినందించాల్సిందే. చాలా మటుకు భూమి అశాస్త్రీయంగా ఉండడం వలన ఎవరికైతే ఆ భూమి దఖల్ పరచబడిందో వాళ్లు పూర్తి శ్రద్ధ తీసుకోకపోవడం, ఆ భూమి వలన బ్రతుకుతామనే పూర్తి విశ్వాసం వారికి కలుగకపోవడం వలన ఆ భూమి ఆ విధంగా ఉండిపోయింది. రవీంద్ర కుమార్ గారు చెప్పినట్లు బిడ్డ పెళ్లికో, మరో విషయానికో భూమిని అమ్మడం వలన ప్రక్కన ఉండే వాళ్లు మాకు అమ్మితే మేము కొనుక్కుంటామని చెప్పి ఆ భూమిని కొనుక్కోవడం జరిగింది. అమ్మిన వాళ్లు, కొనుక్కున్న వాళ్లు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. వాళ్లు కూడా డబ్బు పెట్టి భూమిని కొనుక్కున్నారు, వాళ్లు కూడా పేద వాళ్లు కాబట్టి, వారిని నష్టపరచకుండా వారికే ఆ భూమిని ఇచ్చే ప్రయత్నం చేయమని రవీంద్ర కుమార్ గారు చూడమన్నారు. ప్రభుత్వం ఈ విషయమై

ఆలోచన చేస్తోంది. whatever is right, whatever is popular demand of the people. ఆ గ్రామ సభ ఏది న్యాయమని చెప్తే, ప్రభుత్వం దానిని అమలు చేస్తుందని మనవి చేస్తున్నాను.

చెరకు పంటకు కూడా రూ.8వేలు ఇస్తారా అని వారు అడిగారు. రేపో, ఎల్లుండో పంటల పెట్టుబడి అంశం మీద చర్చ ఉంది. ఆ సందర్భంలో పూర్తి వివరాలు తెలియజేస్తాము. రిజిస్ట్రేషన్ మ్యుటేషన్‌కి సంబంధించి టోల్‌ఫ్రీ నెంబరును ఏర్పాటు చేయమనే విషయమై చాలా మంచి పద్ధతిని తీసుకువస్తున్నాము. ఏ విధంగా చేస్తే ఎంత రిలీఫ్ వస్తుందనే విషయం నేను ఫైనల్‌గా చెప్తాను.

అక్బరుద్దీన్ ఓవైసీ గారు వక్ఫ్ భూముల గురించి చెప్పారు. రేపు మైనారిటీ సమస్యల మీద చర్చ చేయబోతున్నాము. వారే ఆ అంశం గురించి అజెండా ఇచ్చారు. ఆ సందర్భంలో I will come up with total details on waqf lands and then we will have scope to discuss at length. ఆ రకంగా చేద్దామని I request Mr. Owaisi, let us not waste the time now. Tomorrow we will have full length discussion. I will make a request to the Secretary, Revenue, and also to the Secretary, Waqf Board and Chief Secretary of the State to give me full details. I will place it before the House. Let us have threadbare discussion and thereby take necessary steps to protect the waqf lands. So will be the case with the Endowment lands pertaining to temples of the State. అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను

Already جو grab ہوئے، ان زمینات کو حکومت واپس لینے کے بارے میں آپ نے کہا۔ آپ نے سو فیصد صحیح کہا۔ میں آپ کے ساتھ متفق ہوں۔ یہاں پر ہر چیز کو لوٹا گیا، ہر چیز پر قبضہ کیا گیا۔ قبضہ کرنے والے ہزاروں میں ہیں۔ یہاں تک کہ بھودان کی ہزاروں ایکڑ زمین لوگوں نے ہڑپ لی۔ اس کی بھی تفصیلات آرہی ہیں۔ ایس کے سنہا صاحب کی بھی تفصیلی رپورٹ آنے والی ہے۔ اس کی بھی جانچ ہو رہی ہے۔ اس کی پوری جانچ ہونے کے بعد۔۔۔

100% we will put the whole thing on the Table of the House and we will have threadbare record.

دوسری بات اکبر صاحب نے پوچھی کہ G.O.No.58 کے تحت آپ کو کتنی درخواستیں آئیں اور کتنی درخواستیں clear کی گئیں، اور G.O.No.59 کے تحت کیا ہوا؟ اسپیکر صاحب! میں بتانا چاہوں گا کہ G.O.No.58 کے تحت۔۔۔

3,36,694 applications have come. They are mostly in and around Hyderabad and very few are in erstwhile district headquarters. భద్రాచలం టౌన్‌లో ఉన్న 30 నుండి 40 మంది పేద వాళ్లను కూడా జీ.ఓ.58 క్రింద రెగ్యులరైజ్ చేయమని సభ్యులు సున్నం రాజయ్య గారు చెప్పారు. నేను అధికారులను రిక్వెస్ట్ చేస్తున్నాను. భద్రాచలంలో రెగ్యులరైజ్ చేయాల్సినవారి పేర్లను రేపు సభలో ఇవ్వండి. ఆ వివరాలను అధికారులకు పంపించి పేద రైతులకు తప్పకుండా ఇళ్ల పట్టాలు ఇప్పించి న్యాయం చేద్దామని సున్నం రాజయ్య గారికి మనవి చేస్తున్నాను. 3,36,694 applications have come under G.O.58

اس میں سے 1,25,000 لوگوں کو بنا ایک پیسہ بھی ان سے لئے، وہ لوگ جہاں بیٹھے ہوئے ہیں، وہیں ان کو پٹے دے گئے۔

1,25,000 మంది పేదలకు మేము పట్టాలిచ్చాము. అందులో 75 శాతం హైదరాబాదు మరియు రంగారెడ్డి జిల్లాలో ఉంది. అదే విధంగా జీ.ఓ.నెంబరు 59 క్రింద 28,198 దరఖాస్తులు మాత్రమే మనకు వచ్చాయి. అందులో 13,500 దరఖాస్తులను పరిష్కరించాము. ఆరోజు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం, ప్రభుత్వానికి రూ.530కోట్లు రావాల్సి ఉంది. Rs.530 crores amount has to come to the Government. People who are holding 125 sq.yards of land were given chance under G.O.59.

اور ایک دو سو کروڑ وہاں سے آنے ہیں۔ وہ ان شاء اللہ جلد سے جلد آجائیں گے، حکومت کو امید ہے۔ یہ 3,36,000 میں کچھ لوگ ایسے تھے کہ وہ درخواست دیتے وقت بالکل ineligible تھے، ان لوگوں کی درخواست reject کی گئی۔

Out of 28,191 applications, 13,500 applications have been cleared. These G.Os., still exist. This is not a scheme which has ended. If there are any applications pending in any constituency of the city or State they may be brought to the notice of the Government. The Government is always ready to redress those issues. That's my answer to Sri Akbaruddin Owaisi.

1بی اگر لینا ہے تو کیا کسان کو دفتروں کے چکر لگانا پڑے گا؟ جو لوگ دوسرے ملکوں میں ہیں، وہ لوگ کیسے لے سکتے ہیں؟ یہ بھی اکبر صاحب نے پوچھا تھا۔

**1.10 మ.** రూ.530కోట్లు ప్రభుత్వానికి రావాల్సి ఉన్నాయి. అందులో ఇప్పటికి రూ.330కోట్లు ప్రభుత్వానికి జమ అయ్యింది. వారికి ఇన్‌స్టాల్‌మెంట్ ఫెసిలిటీ ఇచ్చినందున మరొక రూ.200కోట్లు

اور ایک دو سو کروڑ وہاں سے آنے ہیں۔ وہ ان شاء اللہ جلد سے جلد آجائیں گے، حکومت کو امید ہے۔ یہ 3,36,000 میں کچھ لوگ ایسے تھے کہ وہ درخواست دیتے وقت بالکل ineligible تھے، ان لوگوں کی درخواست reject کی گئی۔

Out of 28,191 also, 13,000 have been cleared. These G.Os. still exist. This is not a scheme which has ended. If there are any more applications pending anywhere in any constituency of the city or the State, they may kindly be brought to the notice of the Government. Government is always ready to redress those issues. That is my answer to Sri Akbaruddin Owaisi.

1بی اگر لینا ہے تو کیا کسان کو دفتروں کے چکر لگانا پڑے گا؟ جو لوگ دوسرے ملکوں میں ہیں، وہ لوگ کیسے لے سکتے ہیں؟ یہ بھی اکبر صاحب نے پوچھا تھا۔

At the end of my reply I will clarify very clearly what is going to happen in our State. We have designed a beautiful system, which I hope you will certainly appreciate. At the end, I will make it very clear. గౌరవనీయులు సున్నం రాజయ్య గారు ములుగులోని ఒక గ్రామ సర్వే నెం.410 గురించి ప్రస్తావించిన అంశాన్ని అధికారులు నోట్‌చేసుకున్నారు. అదేవిధంగా 16వేల ఎకరాల డిస్ప్యూట్ గురించి చెప్పిన దాని పరిష్కారం తొందరలోనే చేస్తామని తెలియజేస్తున్నాను.

అదే విధంగా రైతు సమన్వయ సమితి సభ్యులు స్టేజీపై కూర్చుంటారని సండ్ర వెంకట వీరయ్య గారు తెలియజేశారు. రైతు సమన్వయ సమితులు, అవి చేయబోయే కర్తవ్యాల గురించి చట్టాన్ని ఈ శాసన సభ సమావేశాల్లో తీసుకువస్తాము. ప్రస్తుతానికి దాని కర్తవ్యాలను ప్రభుత్వం డిఫైన్ చేయలేదు. వీటిపై అవగాహన రావాలని, వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కల్పించాము. రైతు సమన్వయ సమితులకు, రెవెన్యూ శాఖకు ఎటువంటి సంబంధం లేదు. రైతులకు ప్రాతినిథ్యం వహించే రైతు ప్రతినిధులుగా అవసరం వున్న సందర్భంలో రెప్రజెంట్ చేస్తారు, తప్ప వారు అధికారిక కార్యకలాపాలలో తలదూర్చరు, వారికి ఎటువంటి అధికారం లేదని మరొకసారి స్పష్టం చేస్తున్నాను. అదేవిధంగా భూమి సర్వే నెంబర్లలో తేడాలు ఉన్నాయని చెప్పారు. వెబ్ ల్యాండ్ అనే దానిని పెట్టారు. కానీ, దాని గురించి అర్థం చేసుకుందామంటే అర్థం కావట్లేదు. మీ సేవా, వెబ్ ల్యాండ్ పాడైపోయి, పనికిమాలిన దందా అయిపోయింది. ఇంత పెద్ద భూ ప్రక్షాళన చేసినప్పుడు అన్ని పనుల్ని చాలా నిబ్బరంగా చేయాలని అధికారులకు చెప్పాను. కొద్దిమంది అధికారులు రికార్డుల్ని ఆన్‌లైన్ చేస్తామంటే నేను వద్దన్నాను. మొదటగా హార్డ్ కాపీని తయారు చేయమని, no soft copy will be prepared. Presently it is only hard copy. ఏవైతే రికార్డులను క్లియర్ చేస్తున్నారో, గ్రామ పంచాయితీ గోడలకి కానీ, పాఠశాల భవనాలకు కానీ అంటిస్తున్నారో, దానిని మొత్తం హార్డ్ కాపీ తీయమని చెప్పాము. దానిని సాఫ్ట్ కాపీ చేసే పద్ధతి నేను మరల చెప్తాను. ఆ సాఫ్ట్ కాపీని గౌరవ శాసన సభ్యులందరికీ వ్యక్తిగతంగా మొత్తం రాష్ట్ర రికార్డును అందించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. శాసన సభలో మీ ముందు పెడతామని, ప్రతి గ్రామంలోని భూమి వివరాలు ప్రతి ఎమ్.ఎల్.ఏ వద్ద వుండే విధంగా చూస్తామని తెలియజేస్తున్నాను. ఈ బాధలన్నీ పోయి, సమస్యలు పూర్తిగా పరిష్కారం కావాలంటే, డైనమిక్ సిట్యుయేషన్ రావాలి. పాత పద్ధతుల్ని పట్టుకుని పాత చింతకాయ పచ్చడిలాగా వాటినే పట్టుకుని వేలాడితే సాధ్యం కాదు. విక్రమార్క గారు దీని గురించి నిన్న కరెక్ట్‌గా చెప్పారు. ఇది నిరంతర ప్రక్రియ ముగుస్తుందా అని అన్నారు. భూములు ఒకరి నుంచి మారుతుండడం, భూముల క్రయ, విక్రయాలు జరుగుతుంటాయి, కనుక ఈ రోజు వున్న గందరగోళాన్ని తీసివేయడానికి సులువైన మార్గాలు ఉన్నాయి. స్పష్టమైన సూచనల్ని చీఫ్ సెక్రటరీ గారికి ఇచ్చాము, దీనిపై చర్యలు తీసుకుంటున్నారు. మొత్తం 584 ఎమ్.ఆర్.ఓ కార్యాలయాలు, 68 రెవెన్యూ డివిజన్లు, 31 జిల్లాలు, ఇతరత్రా కార్యాలయాలు కూడా వున్నాయి. ప్రతి ఒక్క ఆఫీసులో పనిచేయడానికి వెయ్యి మంది ఐ.టి. ఆఫీసర్స్‌ను నియమించి, నిరంతరం పని జరిగేందుకు కృషిచేయడం జరుగుతోంది. రైతులకు యాతన తప్పి ఆక్యురసీ ఉండాలంటే, వంద శాతం ట్రాన్స్‌పరెన్సీ ఉండాలి. ప్రపంచ వ్యాప్తంగా అనేక అధ్యయన సంస్థలు, అనేక మేనేజ్‌మెంట్ కన్సల్‌టెన్సీలు, వివిధ దేశాలు అపాయింట్ చేసిన అధ్యయన సంస్థలు, వివిధ పార్లమెంట్స్‌లో అపాయింట్ చేసిన పార్లమెంట్ కమిటీలు ఒక విషయాన్ని తెలిపాయి. ఏ రాష్ట్రంలో కానీ, ఏ దేశంలో కానీ, డైనమిక్‌గా వుండి వంద శాతం భూ రికార్డులు అప్‌డేటై అందుబాటులో ఉంటాయో, అక్కడ ఆటోమెటిక్‌గా భూ పర్సెంట్ గ్రోత్ జి.డి.పిలో వస్తుందని తేల్చి చెప్పారు. ఆల్‌రెడీ స్ట్రాంగ్ ఎకానమిలో తెలంగాణ వుంది. భూ ప్రక్షాళన చేసినట్లైతే తెలంగాణ ఎకానమి ఇంకా బాగుపడుతుంది.

రిజిస్ట్రేషన్ విధానం గురించి మనమందరం బాధితులమే. ఏ విధంగా రిజిస్ట్రేషన్ జరుగుతున్నదో మనందరికీ తెలుసు. ఆ బాధ నుంచి ప్రజలు విముక్తులు కావాలి, కనుక ఆ చట్టాలన్నీ తెప్పించి క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. సబ్ రిజిస్ట్రార్‌ను నియమించే

సంపూర్ణ అవకాశం, సంపూర్ణ అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. పెద్ద పెద్ద రాష్ట్రాల్లో తహసీల్దార్లు రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌లుగా వ్యవహరిస్తున్నారు. అక్కడి ప్రభుత్వాలు తహసీల్దార్లకు రిజిస్ట్రేషన్ ఆఫీసర్లుగా పని చేసేందుకు ఆదేశాలు ఇచ్చాయి. కాని మన వద్ద భిన్నంగా పెట్టుకున్నాము. భూ రికార్డుల ప్రక్షాళన జరిగిన తరువాత రాష్ట్రంలో ఉండబోయే పరిస్థితిని అందరూ హర్షిస్తారని అనుకుంటున్నాను. దేశంలోనే ఎక్కడా లేని విధానం ఇక్కడ ప్రవేశ పెట్టబోతున్నాము. ఉన్న 141 రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ఇదేవిధంగా కొనసాగిస్తాము. మిగిలిన ప్రాంతాల్లో వున్న 584 ఎమ్.ఆర్.ఓ కార్యాలయాల్లో 141 కార్యాలయాలను మినహాయించి, 443 కార్యాలయాలకు ఎమ్.ఆర్.ఓలకే సబ్ రిజిస్ట్రార్ అధికారాలు ఇస్తాము. వాళ్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేస్తారు. అదేవిధంగా ప్రస్తుతం వున్న పాస్‌బుక్‌ను వందశాతం మారుస్తాము. ఇప్పుడు వున్న పహాణీలో 36 కాలమ్స్ ఉన్నాయి. ఎందుకు ఇన్ని కాలమ్స్ వున్నాయో, నాకు అర్థం కాలేదు. ఆనాటి రాష్ట్ర ప్రభుత్వాలకు భూమి శిస్తు ప్రధానమైన ఆదాయ వనరు, but, today the scene is reversed. రైతు నుంచి ఎకరానికి ఇంత శిస్తు అని వసూలు చేసే కాలం నుంచి, రైతుకి ఎకరానికి నాలుగు వేలు రూపాయల చొప్పున తిరిగి మేమే ఇస్తామనే కాలం వచ్చింది అధ్యక్షా. Government itself is offering Rs.4000 to farmers. కనుక శిస్తులు, గిస్తులు ఏమి లేవు.

1.20 ప. అది తడిభూమా, పొడిభూమా అని నమోదు చేసుకునే కాలమ్ పాస్‌బుక్‌లో అవసరం లేదు. అదంతా పనికిమాలిన దందా. రాయడం వేస్ట్. మామూలు మనుషులకు ఆ భాష అర్థం కాదు. పాస్ పుస్తకం చాలా సింపుల్‌గా పారదర్శకంగా ఉండే విధంగా ఉండాలి. ల్యాండ్ ఓనర్ ఎవరు, ల్యాండ్ విస్తీర్ణం ఎంత, సీరియల్ నెం ఎంత, అని ఉంటే సరిపోతుంది. అంతకు మించి ఇంక ఏమి అవసరం లేదు. హైదరాబాద్ సిటీలో మరీ దారుణంగా ఉన్నది. నేను ఆ విషయం గురించి డిపార్ట్‌మెంట్‌తో చర్చిస్తున్నాను. ఈ లోపు ఆ విషయం ఏమన్నది తేలితే, సభకు తెలియజేస్తాను. గతంలో ఉన్న సర్వే నెంబర్లు ఎవరికి అర్థం కావు. వాటికి బై నెంబర్ల ఉండేవి. ఏ బై నెంబర్ ఎవరిదో ఏమిటో అని ఎవరికి అర్థం అయ్యేది కాదు. అది ఒక పెద్ద కన్‌ఫ్యూజన్‌గా ఉండిపోయింది. దాని వల్లనే అనేక ఇబ్బందులు జరుగుతున్నాయి. ఈ బాధ పోవాలంటే నేను ఒక ప్రతిపాదనను ప్రతిపాదిస్తున్నాను. సభ్యులు విని అవకాశం ఉంటే నాకు సూచన ఇవ్వండి. రైతుకు ఒకే చోట రెండు పొలాలు ఉంటే సంతోషం, అందులో ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఒక గ్రామంలో 300 మంది జనాభా ఉంటుంది. ఒక రైతుకు పది ఎకరాలు కానీ, 20 ఎకరాలు కానీ, ఎంతైనా ఉండవచ్చు కానీ, వారికి ఒక సర్వే నెంబర్ కేటాయించాలి. ఆ నెంబరు రెవెన్యూ గ్రామానికి పరిమితమై ఉంటుంది. రెవెన్యూ విలేజ్ కోడ్‌తో పాటు, సర్వే నెంబర్లు ఎన్ని ఉన్నాయని దీని ద్వారా తెలుస్తుంది. ఉదాహరణకు ఒక గ్రామంలో 280 సర్వే నెంబర్లు ఉన్నాయనుకుందాము. రైతుకు ఎన్ని ఎకరాలైన ఉండనివ్వండి, ఒక్కొక్క రైతుకు ఒక సర్వే నెంబరు ఇవ్వమంటున్నాను.

ఉదాహరణకు నాకు మూడు ఎకరాలు పొలం ఒక దగ్గర ఉన్నది. రెండు ఎకరాలు మరొక చోట ఉన్నది. ఈ రెండు ఎకరాలు ఎక్కడున్నాయి అని అడిగితే వారు బై నెంబర్‌ను, పహాణీ చూపించరు. దిశల ద్వారా చూపించడం జరుగుతుంది. ఉత్తరంలో ఒక రైతుకు సంబంధించిన పొలం, దక్షిణంలో మరో రైతు పొలం, పడమర మరో రైతు పొలం ఉందని చెబుతారు. ఇప్పుడు కూడా అలాగే చెప్పవచ్చు. రైతుకున్న భూమి ఒక చోట ఉంటే గొడవే లేదు. ఆ నెంబరు కానీ, భూమి రెండు చోట్ల ఉంటే, రెండు చోట్ల ఇవ్వండి but number will be the same అని నేను ప్రపోజ్ చేస్తున్నాను. డిపార్ట్‌మెంట్‌లో కూడా భిన్నమైన ఆలోచనలు ఉన్నాయి. Simplification of record చేసిన తదంతరం రిజిస్ట్రేషన్ ప్రక్రియను, మ్యుటేషన్ ప్రక్రియను ప్రభుత్వం పూర్తిగా మార్చబోతున్నది. రిజిస్ట్రేషన్ ఆఫీసులో సుమారు వెయ్యి మంది ఐ.టి. అధికారులను పూర్తి స్థాయిలో నియమించబోతున్నామని భట్టి విక్రమార్క గారికి మనవి చేస్తున్నాను. ప్రతి ఎం.ఆర్.ఓ., ఆర్.డి.ఓ., జే.సి., కలెక్టర్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఐ.టి. అధికారులను నియమించబోతున్నాము. వాళ్లను రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ఐ.టి. ఆఫీసర్లు అని అంటాము. వెయ్యి మందిని రిక్రూట్ చేయమని నేను ఆదేశం ఇచ్చాను. ఔట్ సోర్సింగ్ సిబ్బందిని నియమిస్తే వారు సరిగా సమాధానం చెప్పరు. మనం వారి దగ్గరకు వెళ్లి ఏదైనా కాపీ కావాలని అడిగితే, లేదు సార్ అంటాడు. ఎందుకు లేదంటే సర్వర్ డౌన్ అయిందని చెబుతాడు. సర్వర్ వీడే డౌన్ చేస్తాడు. ఇచ్చే ఉద్దేశం ఉండదు. ఈ రోజు ఇవన్ని చిక్కులు ఉన్నాయి. సర్వర్ డౌన్ లేదు, ఏమి లేదు దానికి అవసరమైనటువంటి సౌకర్యాలను కల్పిస్తాము, ప్రజల కోసం పది రూపాయలు ఖర్చు అయినా సరే, ఖర్చు పెడతాము.

రాబోయే రోజుల్లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ప్రక్రియ ఏలా ఉండబోతుందనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తాను. పట్టణ ప్రాంతాలకు సంబంధించిన భూమి గురించి తర్వాత చెబుతాను. ప్రస్తుతం వ్యవసాయ భూములకు సంబంధించి చెబుతాను. ఉదాహరణకు ఇద్దరు రైతులు ఉన్నారనుకుందాము. ఆ ఇద్దరి రైతుల్లో ఒకరికి 6 ఎకరాల భూమి ఉన్నది, మరొకరికి 8 ఎకరాల భూమి ఉన్నది. వ్యవసాయ భూములకు సంబంధించి 99శాతం రైతు నుంచి రైతే భూమి కొనుగోలు చేస్తారు. 1శాతం మాత్రం పరిశ్రమ పెట్టాలనీ, రియల్ ఎస్టేట్ బిజినెస్ కోసం కొనుగోలు చేసే వాళ్లు

ఉంటారు. భూ క్రయవిక్రయాలు, భూ మార్పిడులు, యాజమాన్య హక్కుల మార్పిడులు, నాకున్న పరిజ్ఞానం మేరకు రైతుల మధ్యనే ఉంటాయి. ఇద్దరు రైతులు కలిసి పాస్ బుక్‌లు తీసుకొని నేరుగా సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసుకి వెళ్తారు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో వారి భూమి రిజిస్ట్రేషన్ అయిపోతుంది. దానికి సంబంధించి ఫార్మెట్, ఫీజు ఉంటుంది. ఈ పద్ధతి చాలా సులభతరంగా ఉంటుంది. ఇప్పుడున్న పద్ధతిలో ఉండదు. ఇద్దరి రైతుల వద్దనే కొరియర్ డబ్బులను వసూలు చేస్తారు. సబ్ రిజిస్ట్రార్‌గారు రిజిస్ట్రేషన్ పూర్తి చేసి ముద్రవేసి సంతకం చేసిన వెంటనే ఎమ్.ఆర్.ఓ.కి పంపిస్తాడు. ఎమ్.ఆర్.ఓ. అదే గ్రామంలో ఉంటాడు కాబట్టి ఒక్క గంట లోపు ఆయన కూడా మ్యుటేషన్ చేసి పంపిస్తాడు. మ్యుటేషన్ పవర్‌ను ఎమ్.ఆర్.ఓ.లకు ఇస్తున్నాము. ఆర్.డి.ఓ. వరకు పోవాల్సిన పని లేదు. ఎమ్.ఆర్.ఓ మ్యుటేషన్‌ను వెంటనే ఐటి ఆఫీసర్లకు ఇవ్వాలి. అది ఆల్‌మోస్ట్ సేమ్ డే లేదా కొంచెం తేడా ఉంటే తరువాత రోజుకి తప్పకుండా ఆన్‌లైన్‌లోకి ఆ ఇద్దరి రైతులకు సంబంధించిన సమాచారం అంతా వచ్చేస్తుంది.

రాష్ట్రంలో ఎక్కడైనా క్రయవిక్రయాలు జరిగితే వెంటనే ఆన్‌లైన్ వస్తుంది. భూమి మార్పిడి జరిగిందంటే, it will immediately figure on the same day or on the next day and it will appear on the Official website. దాని తదనంతరం ఎవరైతే భూమిని కొనుగోలు చేసినా, అమ్మినా వారు మ్యుటేషన్ కోసం ఎం.ఆర్.ఓ. ఆఫీసర్ దగ్గరకు పోవాల్సిన అవసరం లేదు, రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్లాల్సిన అవసరం లేదు. రైతుల వద్ద కొరియర్ ఫీజులు వసూలు చేశారు కాబట్టి, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లు నేరుగా రైతుల ఇంటికే వచ్చేస్తాయి. గతంలో మాదిరిగా కార్యాలయాల చుట్టూ తిరిగి డబ్బు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. రిజిస్ట్రేషన్ ఆఫీసుకు ఒకసారి వెళితే, ప్రాసెస్ మొత్తం పూర్తై రైతులకు పాస్‌పుస్తకాలు కొరియర్‌లో ఇంటికి వస్తాయి. ఇది ఎలా ఉందంటే, ఇప్పుడు ప్రపంచంలో ఒక వ్యవస్థ చాలా పర్ఫెక్ట్‌గా అమలులో ఉన్నది. నేను తెలుసుకొని మాట్లాడుతున్నాను. బాధ్యత రాహిత్యంగా మాట్లాడడం లేదు. బ్యాంకుల్లో కోర్ బ్యాంకింగ్ నెట్ వర్క్‌ను అవలంబిస్తున్నారు. కోర్ బ్యాంకింగ్‌నెట్‌వర్క్‌లో తమరికి కూడా కార్డు ఉండవచ్చు, నాకు కూడా కార్డు ఉన్నది. మనకు అకౌంట్ ఉండే బ్యాంకు ఎస్.బి.ఐ అయినా, మనం పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో డబ్బులు డ్రా చేసుకోవచ్చును. జాతీయంగా, అంతర్జాతీయంగా డబ్బులు కార్డు ద్వారా డ్రా చేసుకోవచ్చును. ఏ.టి.ఎం.ల ద్వారా డబ్బులు డ్రా చేసిన వెంటనే ఒకస్లిప్ వస్తుంది. ఆ స్లిప్ మీద మీ అకౌంట్‌లో బ్యాలెన్స్ ఎంత ఉన్నది, మీరు ఎంత డ్రా చేశారనే వివరాలు కొన్ని సెకండ్లలోపు వస్తుంది. దేశంలో మీరు ఎక్కడున్నా కార్డు ద్వారా స్వైప్ చేస్తే ఆటోమెటిక్‌గా ఆన్‌లైన్ వెళ్లిపోయి డెబిట్, క్రెడిట్ అయిపోయి లెక్కతేల్చి వివరాలు మీ చేతికి వస్తున్నాయి, accordingly you can claim. ఎన్నో వేల బ్రాంచ్‌లు, కొన్ని కోట్ల ఖాతాలు ఉన్న కోర్ బ్యాంక్ నెట్‌వర్క్ సక్సెస్‌ఫుల్‌గా పని చేస్తున్నప్పుడు, ఒక చిన్న రాష్ట్రమైన మన రాష్ట్రంలో సుమారు 50లక్షల మంది రైతులు ఉంటారు It is quite possible. It is easy. నేను ఐటి నిపుణులను పిలిపించి మాట్లాడాను.

సేమ్, కోర్ బ్యాంకింగ్ నెట్ వర్కింగ్ తరహాలోనే, భూమి అకౌంట్‌ల కోసం టూల్‌ను తయారు చేస్తున్నాము. They are in the process. ఆల్‌మోస్ట్ పూర్తి కావచ్చింది. కోర్ బ్యాంకింగ్ నెట్ వర్క్ మోడల్‌లోనే రాబోయే రోజుల్లో భూమి అకౌంట్‌లు ఏ రోజుకు ఆ రోజు అప్‌గ్రేడ్ చేయబడుతాయి. దీనితో రైతులకు కలిగే మరో సదుపాయం ఏమంటే, బ్యాంక్ మేనేజర్లు ఆర్.బి.ఐ. గైడ్‌లైన్స్ ప్రకారం, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం క్రాప్ లోన్స్‌ను మార్టిగేజ్ చేసుకోకూడదు. వస్తువు కానీ, పాస్ బుక్ గానీ పెట్టుకోకూడదు. గతంలో ఏ రైతుకైనా, పాస్‌బుక్ కావాలంటే ఖచ్చితంగా బ్యాంక్‌లో కుదువ పెట్టాల్సి ఉండేది. బ్యాంక్ మేనేజర్లు, బ్రాంచి మేనేజర్లు డిమాండ్ చేసి రైతులను బెదిరించి మీ పాస్ బుక్‌లు మా దగ్గర పెడితేనే లోన్స్ ఇస్తామనేవారు. That is totally wrong. నేను వాళ్లతో కూడా మాట్లాడాను. రేపు బ్యాంకుల్లో మన వెబ్‌సైట్ ఉంటుంది. మనం మన శాసనసభలో చూడవచ్చు. ఐప్యాడ్‌లో, సెల్‌ఫోన్‌లో చూడవచ్చు. నేను ఒక భూమి కొనుక్కోవాలనుకున్నప్పుడు, ఆ భూమి ఎవరి పేరు మీద ఉన్నది, ఎక్కడున్నది అని సమాచారం తెలుసుకోవాలంటే కంప్యూటర్‌లో వెబ్‌సైట్‌లో ఒక్క క్లిక్ కొడితే చాలు ఆ భూమికి సంబంధించి పూర్తి సమాచారం తెలిసిపోతుంది. That will be the Official document of Government of Telangana. ఆ డాక్యుమెంటే ప్రతి బ్యాంక్‌కు ఆన్‌లైన్ అప్‌లోడ్ అయి ఉంటుంది. నాకు లోన్ కావాలనీ బ్యాంకులకు వెళితే బ్యాంకుల్లో కాగితాలు, పహాణీ, నకళ్లు ఇచ్చే అక్కర్లేదు. పాస్‌బుక్‌ను కూడా ఇవ్వాల్సిన అవసరం లేదు. బ్యాంక్ మేనేజర్ కంప్యూటర్‌లో సమాచారం చూసి, ద్యూ ఉందా, లేదా అని చూసి లోన్ ఇచ్చేయాలి. ఈ వెసులుబాటు కూడా కల్పిస్తాము. గౌరవ శాసనసభ్యులందరికి నా ప్రార్థనమేమంటే, మీ ప్రాంతాల్లో మీరు దీన్ని అమలు చేయగల్గితే రైతులకు ఒక గొప్ప వరం ప్రసాదించగల్గినవారవుతారు. రేపు శిక్షణ శిబిరాలను రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వాళ్లు ప్రభుత్వం తరపున ఏర్పాటు చేస్తారు. అనేక రకాలుగా ప్రచారాలు చేయడం జరుగుతుంది. పేపర్లలో అడ్వర్టైజ్‌మెంట్లు రూపంలో ప్రచారం చేస్తాము. ఒక వేళ విక్రమార్కగారు అభ్యంతరం పెట్టినా, మళ్లీ మళ్లీ ప్రచారం చేస్తాము. రైతులకు ఈ విషయం తెలియాలి, అన్ని ప్రక్రియల ద్వారా ప్రజలకు

ఈ అంశాన్ని చేరవేసి అవసరమైతే ఇంటింటికి కరపత్రాలు ఇచ్చి తప్పకుండా దీన్ని అమల్లోకి తెస్తాము. ఈ ప్రక్రియ ఎప్పుడో జరుగుతుందని నేను చెప్పడం లేదు. ఇప్పటి వరకు భగవంతుడు మన్నించి అనుకున్నవన్నీ అయిపోతూ వచ్చాయి. రాష్ట్రరైతాంగం పక్షాన హృదయపూర్వకంగా రాష్ట్రరెవెన్యూ సిబ్బందిని అభినందిస్తున్నాను.

1.30 ప.మ. వాళ్లు, ఎండనక, వాననక రాత్రిపగలు కష్టపడి తిరుగుతున్నారు. ఒక్కొక్క గ్రామంలో పది రోజులుంటున్నారు. అందరి సమస్యలు పరిష్కారమై, కేవలం ఇద్దరి రైతుల సమస్యలున్నా, ఒకరోజంతా ఆ గ్రామంలో ఉండి, సమస్యను పరిష్కారం చేస్తున్నారు తప్ప, గ్రామాన్ని విడిచి పోవడం లేదు. అందుకు నేను రెవెన్యూ సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. మంచిగా పనిచేస్తున్న వాళ్లను, ఎక్కువ కష్టపడుతున్న వారిని గవర్నమెంట్ గుర్తిస్తోంది. వారికి యాక్సిలరేటెడ్‌గా ప్రమోషన్స్ ఇస్తాము, కొన్ని బెనిఫిట్స్ ఇస్తాము, స్పెషల్ ఇంక్రిమెంట్స్ ఇస్తాము. మంచిగా పనిచేసే వారికి ఎంకరేజ్‌మెంట్ ఉంటుంది. మన యువ కలెక్టర్స్ అందరూ చాలా ఉత్సాహంగా పనిచేస్తున్నారు. ఎక్కడో ఒకరిద్దరు మినహాయిస్తే, అందరూ మంచి లీడర్‌షిప్‌ను ప్రొవైడ్ చేసి చక్కగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. గౌరవ శాసనసభ్యుల సందేహాలని వంద శాతం నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాము. రాజకీయాలు, రాజకీయ విమర్శలు పక్కనపెట్టాలి. అత్యంత జటిలమైన సమస్య పరిష్కారమై, ఆనందపూరితంగా, ఆహ్లాదపూరితంగా రైతాంగం పనిచేసుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా వస్తుంది కాబట్టి గౌరవ శాసనసభ్యులందరూ, పార్టీలకు అతీతంగా, నియోజకవర్గాల వారీగా, కృషిచేసి, రైతాంగానికి, అధికారులకు మార్గదర్శకంగా ఉండి, ఈ విషయంలో ప్రత్యక్షపాత్ర వహించాల్సిందిగా రాష్ట్రరైతాంగం పక్షాన ప్రార్థిస్తున్నాను. Part.II is urban lands. ఇక్కడ గొడవ ఉంటుంది. మీ అందరికీ తెలుసు. గొడవ అంటే పెద్ద గొడవేమి కాదు. ఇక్కడ కూడా సర్వే నంబర్లు, అన్నీ ఉన్నాయి. దీన్ని చాలా కుళ్లబొడిచారు అధ్యక్షా. ఆ పార్ట్ ఇప్పుడు అయిపోతుంది. రెవెన్యూ సెక్రటరీ గారు ట్రై చేస్తున్నారు. 26 సేఫ్టీ ఫీచర్స్ ఉండే విధంగా పాస్ బుక్స్ రూపకల్పన చేయాలని ఆలోచిస్తున్నాము. నెల రోజులు నీళ్లలో పడేసినా పాస్‌బుక్స్ తడిసిపోవు అధ్యక్షా. దాని మీద ఎవరు పడితే వాళ్లు రాయడానికి ఉండదు అధ్యక్షా. ప్రత్యేకమైన పెన్నుతోనే రాయాలి. అవి డెసిగ్నేటెడ్ ఆఫీసర్స్ దగ్గరమాత్రమే ఉంటాయి. ట్యాంపర్ ప్రూఫ్, వాటర్ ప్రూఫ్‌తో తయారు చేస్తున్నాము. అందులో దుర్వినియోగం జరగడానికి ఆస్కారం వుండదు. ఎక్కడ ఏ మార్పు జరిగినా ఇమ్మీడియేట్‌గా పాస్ బుక్‌లో ఎంట్రీ అయిపోతుంది. సబ్‌రిజిస్ట్రార్ ఎంట్రీ, ఎంఆర్‌ఓ ఎంట్రీ, మ్యుటేషన్ ఎంట్రీ అన్నీ అయిపోయి, ఆన్‌లైన్‌కి వచ్చేస్తుంది. కాబట్టి ట్యాంపర్ అవ్వడానికి ఆస్కారం లేదు. రైతు యొక్క రికార్డు ఇంతకు ముందు ఎంఆర్‌ఓ ఆఫీసులో మాత్రమే ఉండేది. ఇప్పుడు అట్లా కాదు. వెయ్యి రెవెన్యూ ఆఫీసులలో ఎవరి రికార్డ్ కావాలనుకుంటే వారిది దొరుకుతుంది. ఆన్‌లైన్‌లో చూసుకునే, డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కోటానుకోట్ల ప్రజలకు ఉంది. కాబట్టి తారుమారు చెయ్యడం అంత సులభం కాదు. తరువాత అధ్యక్షా, స్మాల్ అమౌంట్ ఆఫ్ ల్యాండ్ ఉంటుంది. అది పట్టణ రికార్డు అధ్యక్షా. ఇక్కడే అసలు వివాదం ఉంటుంది. నిన్న అక్బరుద్దీన్ గారు చెప్పారు. వక్ఫ్, దేవాలయ భూములను, కొట్టేసిన వారంతా నగరాలలో ఉన్నారు. అధ్యక్షా. హైదరాబాద్, ఇతర సిటీలలో చాలా విలువైన భూములను కొట్టేశారు. బినామి పేర్లతో ఆ భూములను ఉంచుకున్నారు. బినామీలంటే చాలా పెద్ద వాళ్లే అధ్యక్షా, పెద్ద అమౌంటే ఉంటుంది. భూ ఆక్రమణదారుల వివరాలు, వారు చెప్పినటువంటి నయాం బాపతు భూములు, అన్నీ బయటకు వస్తాయి. ఎవరు గొప్పవాళ్లు, ఎవరు మంచివాళ్లో అన్నీ బయటకి వస్తాయి. జనవరి 26వ తేదీ రిపబ్లిక్ డే కాబట్టి ఆ రోజు నుండి కొత్త పట్టా పాస్ పుస్తకాల పంపిణీని ప్రారంభిస్తాము. నూతన సంవత్సర కానుకగా నెక్స్ట్ రిపబ్లిక్ డేకి, కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తాము. రైతాంగానికి ఆ రిలీఫ్ వస్తుంది. గౌరవ శాసనసభ్యులందరూ కూడా ఆ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నాను. ఎక్కడి వాళ్లు అక్కడ, తమ తమ నియోజకవర్గాలలో, రైతులకు పంపిణీ చేయాలని కోరుతున్నాను. వచ్చే సంవత్సరం నుండి రైతులు చాలా ఆనందంగా ఉంటారని మనవి చేస్తున్నాను. గొప్ప ఆనందకరమైన వాతావరణం ఈ రాష్ట్రంలో ఉంటుంది. మునుపెన్నడూ లేని సంతోషాన్ని రైతాంగం కళ్లలో మనం చూడబోతున్నామని మనవి చేస్తున్నాను. దీని ద్వారా ప్రభుత్వం సాధించదలచుకున్న లక్ష్యం ఉందో, ఏదైతే పెట్టుబడి రైతులకిస్తామంటున్నామో, accurateగా, దరఖాస్తు అవసరం లేకుండా, దఫ్తర్‌కి పోకుండా, పైరవీకారులు లేకుండా రైతు ఖాతాలోకి నేరుగా డబ్బు వెళ్తుంది. మంచి కార్యం నెరవేరుతుంది. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమానికి అందరూ సహకరించవలసిందిగా కోరుతున్నాను. పట్టణ రికార్డులను పరిశీలించే సందర్భంగా రెవెన్యూ అధికారులు ఫార్మేట్స్ ప్రిపేర్ చేస్తున్నారు. పట్టణాలలో ఏ విధంగా అవలంబించాలో చూస్తున్నారు. ఇక్కడ మున్సిపాలిటీలు, ఏజెన్సీలు ఇన్‌వాల్వ్ అయి ఉంటాయి. ఫార్మాట్ ప్రిపేర్ చేస్తున్నారు. వాటి వివరాలు సభలో పెడదాము, చర్చిద్దాము, గౌరవ శాసనసభ్యుల సలహాలు తీసుకుందాము. 26 జనవరి తరువాత అర్బన్ ల్యాండ్స్‌కి సంబంధించిన సర్వే ఉంటుంది. ఎందుకంటే, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ మొత్తం దీనిలో తలమునకలై ఉంటుంది. వాళ్లు అన్ని పనులూ ఒకేసారి చెయ్యలేరు. మేజర్ టాస్క్ అయిన వెంటనే, after 26th January, most likely in

the month of February, ఈ అర్బన్ ల్యాండ్స్ వివరాలు తేల్చే ప్రయత్నాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మంచి చర్చలో అన్ని పార్టీల సభ్యులు పాల్గొని, ధోరణి ఏదైనప్పటికీ, మంచి సూచనలిచ్చారు. వారందరికీ నేను అభినందనలు తెలియజేస్తున్నాను. రైతాంగానికి ఫైనల్‌గా నా అపీల్ ఏమిటంటే, ఇది ఎవరి కోసమో చేస్తున్న కార్యక్రమం కాదు, మీ కోసం, మీ భూముల కోసం, మీ వివరాల కోసం శాశ్వత ప్రాతిపదికన చేస్తున్నాము. రెవెన్యూ బృందాలు గ్రామాలకు వచ్చినప్పుడు, రైతులు గ్రామాలలో ఉండి, పని ఉన్నా, వాటిని పక్కన పెట్టి, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర రైతాంగానికి నేను పిలుపునిస్తూ తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క:-** అధ్యక్షా, భూప్రక్షాళన పై జరిగిన చర్చలో వచ్చిన అనేక అంశాలపైన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కొన్ని అంశాలపై సమాచారాన్ని సభకు తెలియజేశారు. ఇంకా కొన్ని అంశాలపై సమాధానం రావాలి. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని చెప్పినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. లిస్ట్ ఎ, లిస్ట్ బి లకు సంబంధించి కొన్ని సందేహాలను వ్యక్తపరిచాను. ముప్పై అయిదు శాతం భూమి లిస్ట్ బీలోకి చేరుతుంది. రాష్ట్రప్రభుత్వం, వ్యవసాయాన్ని, రైతులను ప్రోత్సహించడానికి ఎకరానికి నాలుగు వేల రూపాయలు ఇస్తామని ప్రకటన చేశారు. దాని తరువాత ఈ ప్రక్రియ మొదలయ్యింది. లిస్ట్ ఏ లో ఉన్నటువంటి భూములకు మాత్రమే, ఎకరానికి నాలుగు వేల రూపాయల చొప్పున, రెండు పంటలకు ఎనిమిది వేల రూపాయలు వచ్చే అవకాశం ఉంది. లిస్ట్ బి లో పెట్టినటువంటి భూములకు రాదనే అపోహ ఉంది. లిస్ట్ బి లోకి వచ్చే భూములన్నీ కూడా అసైన్డ్ ల్యాండ్స్. రాష్ట్రప్రభుత్వం పేదలకిచ్చిన భూములు, అట్లాగే వారసత్వ భూముల్లో కొంత డిస్ప్యూట్ ఉన్నటువంటివి, అదే విధంగా కాంట్రవర్సీతో ఉన్నటువంటివి, బౌండరీస్ డిస్ప్యూట్స్ ఉన్నటువంటి భూములు, అట్లాగే ఎండోమెంట్స్ భూములను కౌలుకు తీసుకుని చేసుకుంటున్న వాళ్ల భూములను, గవర్నమెంట్ ల్యాండ్స్ ఆక్రమణలో ఉండి, కొన్ని దశాబ్దాలుగా సాగుచేసుకున్నటువంటి వాళ్ల భూముల రికార్డులు లిస్ట్ బీలో పెడుతున్నారు.

**1.40 ప.** పెట్టుబడి లేక పెద్దగా భూమి లేక , రాబడి లేక ప్రభుత్వం ప్రోత్సహిస్తేనో లేదంటే ఇతరుల భూములను కౌలుకు తీసుకునో లేదంటే ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ బ్రతికే వారికే రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రోత్సాహకం ఎంతైనా అవసరం ఉంది. అటువంటి అవసరమున్న వీరందరినీ రెండు లిస్టులుగా విభజించి వారి పేర్లను ఒక లిస్టులో పెట్టడం వారికి ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం రాదేమోననే భయభ్రాంతులకు గురవుతున్నారు.

దీనికి ఉదాహరణగా నా నియోజకవర్గంలోని చింతకాని మండలం, చింతకాని గ్రామంలో ఉండే టోటల్ ల్యాండ్ 1,855 ఎకరాలైతే అందులో కల్టివబుల్ ల్యాండ్ 1,654 ఎకరాలు. దీంట్లో లిస్టు – ఏలోకి వచ్చిన భూమి 1,393 ఎకరాలు. లిస్టు – బిలోకి వచ్చిన భూమి 261 ఎకరాలు. అట్లాగే ఇంకొక మడలం చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో ఆ గ్రామంలో ఉండే టోటల్ ల్యాండ్ 1,354 ఎకరాలైతే అందులో కల్టివబుల్ ల్యాండ్ 1,141 ఎకరాలు. దీంట్లో లిస్టు – ఏలోకి వచ్చిన భూమి 1,200 ఎకరాలు. లిస్టు – బిలోకి వచ్చిన భూమి 129 ఎకరాలు. ఇది చాలా చిన్న గ్రామం. మొదటి గ్రామం కొంచెం పెద్ద గ్రామం. ఈ రకంగా యావరేజ్‌గా తీసుకుంటే ప్రతి గ్రామం నుంచి లిస్టు – బిలోకి వచ్చే భూమి సుమారు 200 ఎకరాలు. లిస్టు – బిలోకి 200 ఎకరాల భూమి వస్తే మొత్తం రెవెన్యూ విలేజెస్ (రూరల్ ) దాదాపు 10వేల గ్రామాలుంటాయి. 10వేల గ్రామాలు x 200 ఎకరాలు తీసుకుంటే దాదాపు కొన్ని లక్షల ఎకరాల భూమి లిస్టు – బిలోకి పోయి, ఆ లిస్టు – బిలోకి వెళ్లిన లక్షల ఎకరాలకు సంబంధించిన పేద అసైండ్ ల్యాండ్ హోల్డర్లు, కౌలుదారులందరూ భవిష్యత్తులో రాష్ట్రప్రభుత్వం రైతులకు అందజేస్తామన్న రూ.4వేలు వారికి రావేమోననే అపోహలో ఉన్నారు. కాబట్టి దీనిమీద ముఖ్యమంత్రి గారు కొంత క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను.

అలాగే మిగతా గ్రామాలలోని అసైన్డ్ భూములకు సంబంధించి చాలాచోట్ల POTకి సంబంధించిన భూములు లేదంటే సాదా బైనామాలకు సంబంధించిన భూముల సమాచారం సేకరణ కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కొంత సమయం ఇచ్చింది, ఆ సమయంలోపల ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో వారిని మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటాం తప్ప ఇప్పుడు కొత్తగా తీసుకోమని స్పష్టంగా చెబుతున్నారు. దీని గురించి అదే చింతకాని మండలంలో వల్లాపురం గ్రామంలో నేను పార్టిసిపేట్ చేశాను. అక్కడున్న రెవెన్యూ అధికారులు కూడా చెప్పారు. అసైన్డ్ భూములకు సంబంధించి POT యాక్టు ఉండింది. ఆ POT యాక్టుకు భిన్నంగా చాలామంది భూస్వాములు బెదిరించో అదిరించో ఆ భూములను తీసుకున్న చరిత్ర కూడ ఈ రాష్ట్రంలో ఉన్నది. దీనికి కావలసిన ఉదాహరణలు కావాలంటే నేను ఇవ్వగలను. కాబట్టి ఆ POT ని మనం పరిగణనలోనికి తీసుకునే సందర్భంలో spirit behind that Actను వదిలిపెట్టకుండా చూడాలి. ఎందుకంటే ఈ తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి భూస్వామ్య వ్యవస్థనే ఒక విచిత్రమైన వ్యవస్థ. గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు గతంలో నేను చెప్పిన historical evaluation of revenue records గానీ రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్ గానీ ఈ దేశంలో ఎవాల్యుయేషన్ ఎలా జరిగిందనేది వారు చెబుతూ చెప్పిన దృష్టాంతాలన్నీ కూడా శేర్షాసూరీ గానీ

తోడర్‌మల్‌గానీ కారన్‌వాలిస్ గానీ థామస్ మున్రో ఈ తెలంగాణ సమాజంలో వారు తీసుకొచ్చిన రిఫామ్స్ పూర్తిస్థాయిలో అమలుచేయడం కోసం సాధ్యమైనంతవరకు అవకాశం రాకుండా పోయింది. ఎందుకంటే ఇక్కడ ప్రత్యేకమైన నిజాం పరిపాలన ఉండటం వలన ఆ రిఫామ్స్ ఇక్కడ రాలేకపోయాయి. అందువల్లనే సమస్యలన్నీ ఉత్పన్నమయ్యాయి.

నిజాం ప్రభువు అన్నీ చెడు చేశాడని మేం చెప్పడం లేదు. కానీ వారి పేరుమీద నియమింపబడిన వ్యవస్థ జాగీర్‌దార్లు, దేశ్‌ముఖ్‌లు ఇంకా ఒక అడుగు ముందుకేస్తే అదే వ్యవస్థలో ఇజార్‌దారీ అనే వ్యవస్థ కూడా ఉండింది. రెవెన్యూ ఫామింగ్. అంటే ఇక్కడ ఆక్షన్ సిస్టం కూడా ఉండింది. అంటే ఎవరు ఎక్కువ మొత్తంలో రెవెన్యూ కలెక్టు చేసిన శిస్తును ప్రభుత్వానికి కడతారో వారికే ఆ భూములను అలాట్ చేసిన వ్యవస్థ కూడా ప్రత్యేకంగా మన ప్రాంతంలోనే ఉండింది. మిగతా భారతదేశంలో ఎక్కడా ఇటువంటి పద్ధతి లేదు. ఒక టోల్ కలెక్షన్ మాదిరిగా ఒక కాంట్రాక్ట్ సిస్టం మాదిరిగా అంటే ఆ శిస్తు కట్టలేక చాలామంది రైతులు అంతిమంగా ఇజార్‌దారులకు బలైపోయి రైతుల భూములన్నింటిని వాళ్లే లాక్కొని ఆ రైతులందరిచేత వెట్టిచాకిరీ కింద జీతం కూడా లేని సిస్టంతో రైతులందరినీ వెట్టిచాకిరీ చేయిస్తూ ఆ రైతులకు సంబంధించిన వందలాది అరకలను తీసుకెళ్లి భూములను దున్నించుకున్న చరిత్ర తెలంగాణలో ఉంది. దేశంలో వేరే దగ్గర ఎక్కడ కూడా ఈ సంస్కృతి లేదు. అందుకోసమే దీనిని ప్రత్యేకంగా చూడాలి. అసైన్డ్ ల్యాండ్స్ ఉద్యమంలో నుంచి వచ్చిందే ఆనాడు భూమి కోసం పెద్దఎత్తున వచ్చిన ఉద్యమం. ఆ సాయుధ రైతాంగ పోరాటం జరిగింది కూడా ఆ భూమి కోసమే. ఆ స్ఫూర్తితో తీసుకొచ్చిన చట్టాలను మనం తప్పనిసరిగా గౌరవిస్తూ వాటిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరమున్నదని నేను చెప్పాను. అదే టెనెన్సీ యాక్టు. దీని వలన లక్షల మంది రైతులకు ఎవరైతే భూమి సాగు చేసుకుంటున్నారో వారికి ఆ భూమి మీద హక్కు కల్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రెవెన్యూలో గత ఎవల్యూషన్‌తో వచ్చిన చట్టాలు, ఏ చట్టాల ద్వారా ఇక్కడి ప్రజలు ప్రొటెక్ట్ అయ్యారో వాటన్నింటిని గమనంలోకి తీసుకొని భూ ప్రక్షాళన చేస్తే బాగుంటుందని నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొచ్చాను.

హేమండార్ఫ్ గ్రేట్ సోషియాలజిస్ట్ అండ్ ఆంత్రోపాలజిస్ట్. వారు మన తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనుల పరిస్థితులను అధ్యయనం చేయడానికొచ్చి ఇక్కడ రైతులకు జరుగుతున్న అన్యాయాలను చూసి తట్టుకోలేక చివరికి ఇక్కడే సెటిలైపోయి చివరికి ఇక్కడే చనిపోయాడు. వారు చెప్పిన రెకమండేషన్‌లను కూడా గమనంలోకి తీసుకుంటే బాగుంటుంది. హేమండార్ఫ్ చెప్పినటువంటి రెకమండేషన్‌లను గమనంలోకి తీసుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అట్లాగే అసైన్‌మెంట్ కమిటీలకు సంబంధించి కూడా వీరయ్య గారు మాట్లాడారు. నేను కూడా ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. గత మూడున్నర సంవత్సరాల నుంచి అసైన్‌మెంట్ కమిటీల సమావేశాలు జరగడం లేదు. గతంలో శాసనసభ్యులు వాటికి ఛైర్మన్‌లుగా ఉండేవారు. గ్రామాలలో ఎక్కడైనా భూములు పేదవాళ్లకు పంచాలన్నా గతంలో పెద్దఎత్తున ఇండ్ల నిర్మాణానికి భూసేకరణ చేసి పట్టాలు ఇచ్చేవాళ్లం. దీనికి సంబంధించి కూడా హౌస్ సైట్స్ ఎక్కడెక్కడ అవసరమున్నాయో పది రోజులు ఒక గ్రామంలోనే భూప్రక్షాళన గురించి మొత్తం రెవెన్యూ అధికారులు ఉంటారు కాబట్టి గ్రామంలో రిక్వైర్‌మెంటు ఎంత ఉందనేది లిస్టు తయారుచేస్తే వారికి కూడా భవిష్యత్తులో ఇవ్వడానికి అవకాశముంటుంది. కాబట్టి ప్రభుత్వం ఆ దిశలో కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

అట్లాగే నయీం భూములంటే నయీం పేరు మీద జరిగిన ఆకృత్యాల సందర్భంలో బయట పడిన వందలాది ఎకరాల భూముల వివరాలను శాసనసభలో పెట్టాలని కోరుతున్నాను.

అసైన్డ్ భూములకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ వేసి అసైన్‌మెంట్ భూములకు సంబంధించి ఏం చేయాలనే దాని గురించి ప్రభుత్వం జి.ఓ కూడా జారీ చేసింది. కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన రెకమండేషన్స్ గానీ లేదంటే స్థానికంగా ఫీల్డ్ లెవల్‌లో ఉండే ప్రత్యేక సమస్యలు గానీ ముఖ్యమంత్రి గారు సభ దృష్టికి తీసుకొచ్చి సభను ...............

**1.50 మ.** అదేవిధంగా వారు చెప్పినట్లుగా ఈ రైతు సమన్వయ సమితులు, రెవెన్యూ రికార్డులకు సంబంధించిన వ్యవహారాల్లో ఏరకంగా ఇన్‌వాల్వ్ లేదని, వాళ్లెవరికి ఇన్‌వాల్వ్ లేకుండా ఉంటుందంటే చాలా సంతోషం.

**మిస్టర్ స్పీకర్:-** మీకు క్లారిటీగా సమాధానం ఇచ్చారు కదా.

**శ్రీ మల్లు భట్టివిక్రమార్క:-** నేను చెబుతున్నాను సార్. I am acknowledging it sir. అది జరగాలని కోరుకుంటూ మీరు ఊహించినట్లుగా జరగాలని మొత్తం ఈ ప్రక్షాళన జరుగుతుందని ఆశిస్తున్నాను. ఒకవేళ తేడా ఉంటే మాత్రం కచ్చితంగా మేము సభలో రైజ్ చేయడానికి సిద్ధంగా ఉంటాము.

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు:-** సభ్యులు భట్టి విక్రమార్క గారు కొన్ని సమంజసమైన విషయాలు చెప్పారు. వారు చింతకాని మండలం చిన్న మండవ, లచ్చగూడం రెండు గ్రామాల గురించి స్పష్టంగా తెలియజేశారు. చిన్న మండవ గ్రామంలో 35 శాతం కాదు కేవలం 15 శాతం మాత్రమే పార్ట్ బి లో ఉందని అక్క డ ప్రక్షాళన

తరువాత తేలింది. లచ్చ గూడెం గ్రామంలో 11 శాతం మాత్రమే పార్ట్ బి లో ఉంది. దానిని కూడా తప్పకుండా అధికారులు పరిష్కారం చేస్తారు. సభా సమయం వృధా అవుతుందని మళ్లీ జిల్లాలన్నింటి గురించి చదవడం లేదు. బ్రాడ్‌గా చెప్పాలంటే జగిత్యాల నుంచి మొదలుకొని నాగర్‌కర్నూల్-వనపర్తి వరకు 14 జిల్లాల్లో 90 శాతానికి పైగా అనగా, ఆయా జిల్లాల్లో 99, 96,95 శాతంగా క్లియర్ అయ్యాయి. మిగిలింది రెండు, మూడు శాతాలు ఉన్నాయి. నాకు తెలిసి మిగిలినవి కోర్టు కేసుల్లో ఉంటాయని నేను అనుకుంటాను. న్యాయస్థానాల్లో ఉన్నప్పుడు మనం ఏమి చేయలేము. న్యాయస్థానాల్లో ఉన్నప్పుడు subject to the outcome of the Hon'ble Court దానిపైనే ఆధారపడి ఉండాల్సి ఉంది.

నిర్మల్ జిల్లాలో లోయస్ట్‌గా 73 శాతం, భద్రాద్రి- కొత్త గూడెం, మహబూబాబాద్ మొదలైనవి ఏజెన్సీ ప్రాంతాలకు సంబంధించినవి. బహుశా 1/70, ఫారెస్ట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ డిస్ప్యూట్స్ నేచర్ ఉన్నందున అవి ఆ పర్సంటేజీల్లో ఉన్నాయి. రైతులకు సంబంధించి అవి చాలా ఫార్ అహెడ్ అయ్యాయి. భట్టి విక్రమార్క గారికి, మిగతా సభ్యులందరికి మనవి చేస్తున్నాను. వాస్తవానికి ఈ ప్రక్రియ మొదలు పెట్టే రోజున even I was having a lot of apprehensions. ఎంత గందరగోళం, ఎన్ని ఇబ్బందులు, ఎన్ని అవంతరాలు వస్తాయో అని కొంత ఆలోచన ఉన్నది. ఏదైనా ఒక కార్యక్రమాన్ని మొదలు చేసే సమయంలో ఆలోచన చేస్తాము. I had so many apprehensions. మిర్యాలగూడ ఆర్డీఓ కిషన్ రావు గారు, భువనగిరి ఆర్డీఓ భూపాల్ రెడ్డి గారు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్ రావు గారు, సిద్ధిపేట జిల్లా కలెక్టర్ వెంకట్రామి రెడ్డి గారు ఫీల్డ్‌కు వెళ్లి చేసి వచ్చిన తరువాత sir, you can go ahead మనం అనుకున్నట్లుగా లేదు, చాలా వరకు సెటిల్ అయిందని చెబితే, ఆ ప్రత్యక్ష అనుభవాన్ని తెలుసుకొని క్యాబినెట్ సమావేశంలో చర్చ జరిపి ఈ నిర్ణయం తీసుకున్నాము. అనుకున్న ప్రకారమే రిజల్ట్స్ వస్తున్నాయి.

విక్రమార్క గారు కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పారు. పెడుతామంటే ప్రేమ, కొడుతామంటే భయం అనే సామెతగా ప్రభుత్వం పెట్టుబడి ఇస్తామని చెప్పిన సందర్భంలో పేదలు వీటికై ఎక్కువగా ఆశిస్తారు. విక్రమార్క గారు 100 శాతం నిజం చెప్పారు. అసైన్డ్ ల్యాండ్, తక్కువ భూమి గల దళిత వర్గాలు, గిరిజన వర్గాలు, బలహీన వర్గాలు కానీ, అగ్రవర్ణాల్లోని పేదలకు మాకు వస్తుందా రాదా అనే ఇబ్బంది ఉంటుంది. భట్టిగారు అన్నట్లుగానే మాకు కూడా డౌట్ వచ్చి ఈ విషయమై మేము క్యాబినెట్‌లో చర్చ చేశాము. స్టేట్ గవర్నమెంట్ కమిట్‌మెంట్‌ని మనవి చేస్తున్నాము. వ్యవసాయం చేసే వారికి ఆ పెట్టుబడి పోవాలి, సమైక్య రాష్ట్రంలో చితికి పోయాము, ఇబ్బందులు ఎదుర్కొన్నాము, ఆత్మహత్యలు జరిగాయి, అనుకోని బాధలు పడ్డాము. భూమి ఉన్న వాడు రైతు. దానికి కులాలు, మతాలు లేవు. చిన్నా పెద్దా అని కూడా చూడదల్చుకోలేదు. రాష్ట్రంలో 93 శాతం మంది చిన్నసన్న కారు రైతులు ఉన్నారని లెక్కలు చెబుతున్నాయి. 0.28 శాతం మాత్రమే పెద్ద రైతులు ఉన్నారు. ఆ 0 .28 శాతం మాత్రమే తోటలు ఉన్నవాళ్లు వ్యవసాయం చేస్తున్నారా లేదా తెలుసుకోవాల్సి ఉంది. ప్రభుత్వ కమిట్‌మెంట్‌ను ఎల్లుండి చెబుదామని అనుకున్నాను. సభ్యులు రవిందర్ రెడ్డి గారు లేవనెత్తిన విధంగా చెరుకును ఒక పంటగా పరిగణిస్తారా, రెండు పంటలుగా పరిగణిస్తారా అనే విషయమై వివరాలు తెప్పించమని నేను వ్యవసాయ శాఖ మంత్రి గారిని అడిగాను. ఫామ్ వర్కర్ 11 నెలల పాటు ఉండాల్సిందే. మందులు వేయాల్సిందే. రెండు ముక్క పంటలకు ఎంత పెట్టుబడి పెడ్తారో, చెరుకుకు అంత పెట్టు బడి పెట్టాల్సిందే, కూలీల ఖర్చు, మందుల వివరాలన్నింటిని కూడా ఇచ్చారు. వాటిని కూడా రెండు పంటలు గానే పరిగణించాలని వ్యవసాయ శాఖ వాళ్లు వివరాలు ఇచ్చారు. మీరొక రిపోర్టు ఇచ్చినట్లైతే దాన్ని బేస్ చేసుకొని క్యాబినెట్‌లో డిస్కస్ చేసి ఫైనల్ చేద్దామని చెప్పాను. పేద రైతులకు సంబంధించిన అసైన్‌మెంట్ భూమి విషయంలో క్యాబినెట్ సబ్ కమిటిని రిక్వెస్ట్ చేస్తాను. పార్టీలకు సంబంధం లేకుండా మొత్తం దళిత, గిరిజన శాసనసభ్యులందరిని సబ్ కమిటికి పిలువమని చెబుతానని విక్రమార్క గారికి మరియు సభ్యులందరికి హామి ఇస్తున్నాను. మీరందరు కూర్చోండి, ఒకసారి లెక్కలు తేలితే ప్రతి గ్రామానికి సంబంధించిన వివరాలు మన చేతికి వస్తాయి. హార్డ్ కాపి తయారు చేయమని చెప్పాను. కంప్యూటర్‌ది ఏముంది దానికి మనం ఏమి ఫీడ్ చేస్తే దాన్నే చూపిస్తుంది. దాంట్లో ఏమి పెడ్తామో అదే రిటర్న్ వస్తుంది. ఆన్‌లైన్ గందరగోళం వద్దని చెప్పాను. గ్రామస్థుల ఆమోదంతో, అంగీకారంతో హార్డ్‌కాపిని ముందు తయారు చేయమని చెప్పాను. తదనంతరం దాని ప్రకారమే సాఫ్ట్ కాపి పెడుదామని చెప్పాను. గౌరవ సభ్యుల లబ్ధికోసం రాష్ట్రంలో రైతుల భూ వివరాలకు సంబంధించిన సాఫ్ట్ కాపిని అందజేస్తాము. తద్వారా ఏ మండలం, ఏ గ్రామం భూమినైనా చూడవచ్చు. కొంత ఖర్చైనా ఫర్వాలేదు. శాసనసభ్యులకు, శాసన మండలి సభ్యులకు, మన రాష్ట్ర పార్లమెంట్ సభ్యులకు సాఫ్ట్ కాపిని అందిస్తాము. మరియు ఆన్‌లైన్‌లో కూడా ఉంటుంది.

అసైన్డ్ భూములు విషయం గురించి విక్రమార్కగారు కరెక్ట్‌గా చెప్పారు. కొంత మంది పెద్దలు నోరులేని వాళ్ల దగ్గరి నుంచి లాక్కొని కబ్జా పెట్టినవాళ్లు ఉన్నారు. దానిలో అనుమానం లేదు. వారిని చాలా కఠినంగా శిక్షించాలి. ఎవరికైతే అసైన్ అయిందో, ఒరిజనల్ అసైనీ కబ్జాలో లేకుండా, దాంట్లో ఇతరులు ఉంటే ఆ ఉన్న వాళ్లు ఎవరనే

విషయాన్ని పరిశీలించాలని కోరాము. అదే సామాజిక వర్గమా, సోషల్ స్టేటస్ ఏమి, ఎకానమిక్ స్టేటస్‌ను తెలుసుకోమని చెప్పాము. ఎన్ని సంవత్సరాల నుంచి ప్రస్తుతం ఉన్న వ్యక్తి కబ్జాలో ఉన్నాడు, అతను కూడా బలహీనవర్గమా, దళిత సామాజిక వర్గమా, గిరిజనుడు ఉంటే గిరిజన సామాజిక వర్గం అయితే, కొన్నవాడి ఎకానామిక్ స్టేటస్ లో–ఉంటే ఇతనికే ఇవ్వమని చెప్పాము. ఒకవేళ లేనట్లైతే ఎట్టిపరిస్థితుల్లోనూ, ఒరిజినల్ అసైనీకే దఖలు పరచమని స్పష్టంగా ఆదేశించాము. సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నాను. ఒక గ్రామాన్ని చూస్తే ఫీల్డ్‌లో వాస్తవంగా జరిగే విషయాలపై మీకు కూడా అవగాహన వస్తుంది. ఈ మధ్య నాకు సందేహం వచ్చి, చర్చలో భాగంగా రెవెన్యూ సెక్రటరి గారిని లంబాడి తండాలకు, గిరిజన గూడెంలకు వెళ్లిరమ్మని కోరగా వారు ఐదారు జిల్లాలకు వెళ్లి వచ్చారు. రెండో రౌండ్‌లో మరో ఐదారు జిల్లాలకు వెళ్లనున్నారు. ఇది అతి ముఖ్యమైన అంశం కాబట్టి రెవెన్యూ సెక్రటరీ గారే దీనిని పర్యవేక్షిస్తున్నారు. స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న కరుణ గారు కూడా వెళ్తున్నారు. అసైనీలకు ఎట్టిపరిస్థితుల్లోనూ అన్యాయం జరుగనివ్వము. 99.9 శాతం ప్రభుత్వానికి ఎంతవరకైతే రీచ్ ఉంటుందో అంత వరకు తప్పకుండా వాళ్ల రైట్స్‌ని ప్రొటెక్ట్ చేస్తాము. విక్రమార్క గారు ఇందులో సాదాబైనామాల వారికి రెగ్యులరైజ్ చేస్తున్నాము.

**2.00 మ.** 99శాతం క్లియర్ అయ్యింది అంటే ఆ ఊళ్లో సాదా బైనామాలు కూడా రెగ్యులరైజ్ చేయబడ్డాయని దాని అర్థం. రైతుల ఇళ్ల ముందుకు పోయి సాదా బైనామాతో సహా, మ్యుటేషన్‌తో సహా ఈ కార్యక్రమం జరుగుతున్నది. ఇందులో ఏమీ డౌట్ లేదు. రెండవది, క్యాబినెట్ సబ్ కమిటీని రిక్వెస్ట్ చేసి దళిత గిరిజన రైతులను ఇక్కడికి పిలవమని చెప్పి యథాతథ స్థితిని మీ ముందు పెడతాము. ఒక పూట కూర్చుని మీరు పరిశీలన చేయండి. అప్పటికీ అభ్యంతరాలేమైనా ఉంటే పని చేద్దామని మనవి చేస్తున్నాను. అసైన్డ్ ల్యాండ్స్, సాదా బైనామాల విషయంలో తప్పకుండా కేర్ తీసుకుంటాము. కోర్టు వివాదాలు ఉన్న వాటిని మాత్రం మనం ఏమీ చేయలేము. ఆ విధంగా చేస్తే కోర్టుకు వ్యతిరేకంగా వెళ్లినట్లు అవుతుంది. రికార్డులు ప్రక్షాళన చేసి మిగతా రైతులకు మాత్రం నూటికి తొంబై తొమ్మిది పాయింట్ తొమ్మిది శాతం రైతులకు పెట్టుబడిని అందించే ప్రయత్నం సంపూర్ణంగా ప్రభుత్వం చేస్తుందని మనవి చేస్తున్నాను.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క:-** రాష్ట్ర ప్రభుత్వం చాలా పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టింది. అప్పట్లో చేసిన సర్వే సెటిల్‌మెంట్ ద్వారానే సర్వే నెంబర్లు వచ్చాయి. తిరిగి వాటి సర్వే చేపడతారా, లేదా అనే విషయం ఒక్కటే నేను అడుగుతున్నాను.

**శ్రీ కె. చంద్ర శేఖర్ రావు:-** వారు చాలా జెన్యూన్ ఇష్యూ రెయిజ్ చేశారు. సర్వే ఎట్టి పరిస్థితుల్లోనూ జరగాల్సిందే. సర్వే జరగకుండా ఎలా తెలుస్తుంది. గతంలో రైతులు తన స్వానుభవంలో ఉన్న భూములకు సంబంధించి చాలా క్షుణ్ణంగా సర్వేలు చేయించుకున్నారు. ఈ మధ్య వచ్చిన జి.పి.ఎస్. వలన సర్వే చాలా సులభతరమైంది. మునుపటిలాగా లేదు. ఆ మిషన్ పట్టుకుని భూమి చుట్టూ తిరిగితే లెక్కలు మొత్తం 5 నిమిషాల్లో చెప్పేస్తుంది. ఆ సిస్టమ్ వచ్చిన తరువాత రైతాంగం ప్రభుత్వ సర్వేలపై ఆధారపడకుండా ప్రైవేటు వాళ్లతో సర్వేలు చేయించుకున్నారు. ఏమైనా తేడాలు ఉంటే డిస్ప్యూట్‌కు పోయి, రెవెన్యూ కోర్టులో కేసులు పెట్టి, రకరకాలుగా తేల్చుకున్నారు. వారు భూములు కొన్నప్పుడు గాని లేదా వారికి వారసత్వంగా వచ్చినపుడు గాని ఎంత భూమిపై వారికి దఖల్ పరచబడ్డదో అంత భూమి రైతుల ఎంజాయ్‌మెంట్‌లో ఉంది. భూరికార్డుల ప్రక్షాళన జరుగుతున్న ప్రక్రియలో 1–బిలో ఒక రైతు పేరు మీద ఇంత భూమి ఉంది అన్నప్పుడు, అంత భూమి ఉందా లేదా అనే విషయాన్ని చూస్తున్నారు. రైతు సమ్మతి, ఇరుగు పొరుగు సమ్మతి, గ్రామ సమ్మతి ఈ విధంగా అందరి సమ్మతితోనే ఫైనల్ చేస్తున్నారు. దాయాదుల పంచాయితీ ఉన్న భూములు మాత్రమే పోతాయి. ఆ భూములకు ప్రభుత్వం అధికారికంగా నెక్స్ట్ ఫేజ్‌లో సర్వేలు నిర్వహించి, పక్కా లెక్కలు తేల్చి వాళ్లకు కూడా న్యాయం చేస్తుంది.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క:-** రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన భూసర్వేల్లో కొత్తగా కొన్ని సర్వే నెంబర్లు ఉత్పన్నమయ్యాయి. అప్పుడు సర్వే చేసి ఇచ్చిన భూములను కూడా మరల రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేస్తారా అని నేను అడుగుతున్నాను.

**శ్రీ కె. చంద్ర శేఖర్ రావు:-** అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్తున్నాను. మంచిదే, వారు అడిగిన ప్రశ్న క్లారిఫై కావాల్సిందే. భట్టి విక్రమార్క గారికి, నాకు లాభం కాదు గానీ, దీని వల్ల ప్రజలకు లాభం ఉంటుంది. For the benefit of the people it has to be debated. తప్పకుండా చర్చ జరగాల్సిందే. ఒక సర్వే నెంబర్లో ఉండబడే భూమి అంటే 10 ఎకరాల భూమి ఉందనుకుందాము. పది ఎకరాల భూమి ఉందని ఎవరు నిర్ణయిస్తారు. ఆ పది ఎకరాల భూమి ఎవరి అనుభవంలో ఉందో ఆ రైతే నిర్ణయిస్తారు. పార్ట్–ఎ బృందాలు సర్వే నిమిత్తం వెళ్లినప్పుడు అయ్యా నీ భూమి 3 ఎకరాల 21గుంటల భూమి ఉంది, ఇది మీ సర్వే నెంబరు, నీకు అంత భూమి ఉందా లేదా అని అడిగినప్పుడు, అవును అంత భూమి ఉంది, నేను ఎంజాయ్ చేస్తున్నాను, ఎవరితోనూ వివాదాలు లేవు అని చెప్పినప్పుడు, అదే సమయంలో మీకు ప్రక్క వాళ్లతో ఏమైనా పంచాయితీ ఉందా అని ఆ చుట్టుప్రక్కల ఉండే వాళ్లను

అడుగుతున్నారు. పది రోజుల పాటు జిల్లా కలెక్టర్లు అందరు ఎమ్.ఆర్.ఓ.లకు, అన్ని బృందాలకు ఓరియంటేషన్ క్లాసులు నిర్వహించి ఏ విధంగా సర్వే చేయాలనే విషయాలను తెలియపరిచాము. ఆ తరువాత కూడా సందేహాలు వచ్చి క్లారిఫికేషన్ అడిగినప్పుడు ఉన్నతాధికారులు చాలా క్లారిఫికేషన్లు ఇచ్చారు. ఇంకా సరళీకృతం చేశారు. నా రిక్వెస్ట్ ఏమంటే where there is no dispute there is no need for survey, it is settled and it is agreed by the whole village. అందరి కన్నా ఎక్కువగా గ్రామ సభే న్యాయం చెబుతుంది. రైతుకు, గ్రామ సభకు అబ్జక్షన్ లేదు. అన్నప్పుడు అక్కడ కొత్తగా సర్వే చేయాల్సిన అవసరం లేదు. when it is agreed, దాని తదనంతరం కూడా dispute ఉంటే తప్పకుండా దానిని వంద శాతం ప్రభుత్వం సర్వే చేసి ఎవరి హద్దులు వారికి నిర్ణయిస్తుంది.

**శ్రీ కె.జానా రెడ్డి:-** మీరు చెప్పిన దానిని బట్టి, ప్రభుత్వానికి ఒక విషయాన్ని గుర్తు చేస్తున్నాను. మీరు సాదా బైనామాలు పూర్తి చేయిస్తున్నామని చెప్పారు. ఇప్పుడే అక్కడ ఉన్న అధికారులను అడిగి తెలుసుకోమని నేను ముఖ్యమంత్రి గారికి గుర్తు చేస్తున్నాను. అంతకు ముందు ప్రభుత్వం సాదా బైనామాలు రిజిస్టర్ చేయడానికి ఒక కటాఫ్ డేట్ ఇచ్చింది. ఆ తేదీ లోపల వచ్చిన అప్లికేషన్లు ఇప్పటికీ పెండింగ్‌లో ఉంటే they have to do it. ఇన్ని సాదా బైనామాలు మేము గ్రామాలకు తిరిగినప్పుడు కొత్తగా వచ్చాయి అవి పెండింగ్‌లో ఉన్నాయి, వీటికి ప్రభుత్వం పర్మిషన్ ఇస్తే మళ్లీ పూర్తి చేస్తామని చెప్పి ప్రభుత్వానికి అధికారులు రాస్తున్నారు. కానీ, ఆ సమస్యలు ఇప్పటికిప్పుడే సెటిల్ అవ్వడం లేదు. ఆ విషయాన్ని మీరు ఇప్పుడు క్లారిఫై చేయకపోతే వాళ్లు గందరగోళంలో పడతారు. పనులు జరుగుతున్నాయేమో అని ప్రభుత్వం కూడా పొరబడుతుంది. కాబట్టి, ఈ విషయాన్ని క్లారిఫై చేయమని చెప్తున్నాను.

రెండవది, నేను అర్థం చేసుకున్నది, సభ్యుడు అడుగుతున్నది నిజాం కాలంలో 1932-34 సంవత్సరాల్లో భూమి సెటిల్‌మెంట్ సర్వే చేసినట్లుగా, ఎవరి ఆధీనంలో ఎంత భూమి ఉందనే విషయమై మరల పూర్తి సర్వే చేస్తారా అని మా సభ్యుడు అడుగుతున్నాడు. ఆ విషయాన్ని క్లారిఫై చేస్తే సరిపోతుంది.

**శ్రీ కె. చంద్ర శేఖర్ రావు:-** అధ్యక్షా, పెద్దలు జానా రెడ్డి గారు చెప్పిన విషయం వాస్తవం. సాదా బైనామా భూములను అమ్మడం, కొనడం మన రాష్ట్రంలో జరుగుతూ ఉంది. కలిగిన వాళ్లు, కలగని వాళ్లు ఈ భూములను కొనుక్కుంటారు. కాబట్టి, రిజిస్ట్రేషన్ చార్జీలు భరించే ఆర్థిక స్థోమత లేని వాళ్లు ఈ సాదా బైనామా భూములను కొనుక్కుంటారు. ఇది పరంపరగా జరుగుతూ ఉంది. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టక ముందే సాదా బైనామా భూముల రెగ్యులరైజేషన్ ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది.

**2.10 మ.** it is a fact, much before this programme, దీనిలో అర్బన్ ఏరియాలు ఇమిడి ఉన్నందున ఈ అంశానికి పోదామనకున్న రోజున ఎప్పటి వరకు కటాఫ్ తేది పెట్టాలని, ఏవిధంగా చేయాలని సందేహాలు వచ్చాయి. హైదరాబాద్ మరియు ఇతరత్ర మునిసిపల్ కార్పోరేషన్ పరిసరాలు, మునిసిపల్‌కు కంటిన్యుయస్‌లో ఉండే పరిసరాల్లో విలువైన భూములు ఉంటాయని, వాటిల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జరుగుతాయని కూడా తెలుసు. రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూకు గండికొట్టే విధంగా, కొన్ని ఫేక్ వచ్చే ఆస్కారం ఉంటుంది మరియు ఇప్పటికిప్పుడు సృష్టించే వీలు కూడా ఉంటుంది. కావున, ఆ సమస్యను అధిగమించడానికి ఫలానా తేదీని కటాఫ్ తేదీగా పెట్టాలని, ఆ తరువాత వాటిని తీసుకోమని చెప్పాలి.

అర్బన్ అథారిటీస్ అనగా హెచ్ఎమ్‌డిఎ, అధ్యక్షా మీ జిల్లాలో "కుడా" ఉన్నది. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు ఉన్న చోట అనుమతించవద్దని ఇనీషియల్‌గా ఆదేశించాము. ఆ తదనంతరం పెద్దలు జానారెడ్డి గారు చెప్పినట్లుగా కొన్ని చోట్ల నుంచి కలెక్టర్ల ద్వారా రిప్రజంటేషన్స్ వచ్చాయి. పాతవి ఉన్నవి జెన్యూన్‌గా ఉన్నాయి. సైదాపూర్, ఎల్కతుర్తి మొదలైన పూర్తి స్థాయి రూరల్ మండలాలు మండలాలు కూడా పరిధిలో ఉన్నాయని, వాటికి అన్యాయం జరుగుతుందని పర్టిక్యులర్లీ " కుడా " విషయమై డెప్యూటీ సిఎమ్ గారే రిప్రజంటేషన్ చేయగా వాటికి జానారెడ్డి గారు చెప్పినట్లుగా మినహాయింపు ఇచ్చాము. ఆ తరువాత 5 ఎకరాలకి లోబడని ముందు కటాఫ్ ఇచ్చాము. 5 ఎకరాలకి పైబడినవి చేయరా అని మళ్లీ వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమానికి పోవడానికి ముందు ఫైనల్‌గా నన్ను "సార్, రెండు మూడు సార్లు రెండు మూడు రకాలుగా ఇచ్చామని, మొదటిసారి సాదాబైనామాల వ్యవహారం గురించి చెప్పారని కానీ ఇప్పుడు టోటల్ క్లీన్‌అప్‌కు పోతున్నందున ఏ గ్రామానికి వెళ్లినా సాదాబైనామాల వ్యవహారం వచ్చినప్పుడు ఏమి చేయాల" అని జిల్లా కలెక్టర్లు అడగ్గా, ఇప్పటి వరకు మనం అర్బన్ వద్దని దానికి ఎగ్జంప్షన్ ఇచ్చాము. బిలో ఫైవ్, ఎబౌ ఫైవ్ ఎకరాలని అన్నారు. క్రింది స్థాయి అధికారులు అయితే ఇబ్బంది ఉంటుందని, జిల్లా కలెక్టరుకు నేరుగా ఎమ్మార్వో గానీ, ఆర్‌డిఒ గానీ, రైతు గానీ, ఎవరైన గానీ కలెక్టరుకు రిప్రజంటేషన్ పెట్టుకుంటే, కలెక్టర్ గారు దానిని నిజమని భావిస్తే, కలెక్టర్లు విచక్షణాధికారినికి లోబడి చేయాలని చెప్పాము. ఇవి కాకుండా భట్టి విక్రమార్క గారు, జానారెడ్డి గారు చెప్పినట్లు ఏ నియోజకవర్గంలో అయిన ఇంకా స్పెసిఫిక్ ప్రపోజల్స్ ఏమైనా ఉంటే, kindly bring it to the notice of the Government, we are ready to clear that also.

SRI AKBARUDDIN OWAISI:- Mr. Speaker

Sir, I thank the Hon'ble Chief Minister Sahib for giving reply to the questions and points which were raised by me and my Party. In particular, about tabling the report of S.K. Sinha, I thank the Hon'ble Chief Minister sahib for that and also about the wakf properties, the Hon'ble Chief Minister sahib has been kind enough to take up this issue once again tomorrow. We would be discussing about the wakf properties and come to a conclusion. Sir, through you, I would like to bring to the kind notice of Hon'ble Chief Minister Sahib about the Endowment Lands. I would like to recall and remind that in the year 2016 the State Government has constituted a Five Member Sub Committee to formulate the guidelines for regularization of temple lands. Sir. I would like to know what has happened and what are the findings of the Cabinet Sub Committee?

Sir, I would like to bring to the kind notice of the Hon'ble Chief Minister Sahib that there are 12,302 temples which are registered with Endowments Department including 646 major temples. However, there are 20,000 temples which are not registered with the Endowments Department. I would like to say that there are 5000 big temples with land holdings. It is very shocking that the temples in Telangana has a total extent of 86,000 acres of land, out of that 86,000 acres, 56,000 acres of land had been encroached. Out of this 56,000 acres of land, 16,000 acres of land has already been registered with the private individuals. My submission and my request through you to the Hon'ble Chief Minister sahib regarding the Endowment land is that as how we have done second survey for wakf land, we can have same survey done for Endowment land also. We have to reconcile this and try to protect these lands. These are the temple lands and we need to protect them sir.

Sir I would to bring to the kind notice of the Hon'ble Chief Minister is that the second clarification which was answered by the Hon'ble Chief Minister is that we had a discussion in this august House on lands and a joint Committee has to go into the issues of illegal sale of lands and a House Committee was also constituted. It has been three years that the House Committee on illegal sale of Government lands was asked to look into encroachment in which Endowments lands were there Wakf lands and urban ceiling lands. It has been three years that we had not completed the findings nor we have submitted the report. I would like to request the Government that please tell the Chairman of this Committee to call for a meeting, finalize the report and submit a report to the Government with what ever the recommendation the Committee makes. Sir, about the G.Os.58 and 59, Sir, Hon'ble Chief Minister Sahib has given a reply and said that total applications received in G.O. 58 were Three lakh and change, out of that One lakh Twenty one thousand were cleared. Through you I would like to request the Hon'ble Chief Minister Sahib that call for the Officers and review the situation about the G.O. 58 and 59. Sir, I would like to say that you were kind enough and it was an historic decision where you took and said that 125 sq yards would be regularized at free of cost, but what has happened is people have applied and they have not cleared those applicants and saying that they have structures of ground floor first floor and second floor on that 125 sq yards and they have asked them to pay an amount of 10% on that.

اسپیکر صاحب! محترم سی ایم صاحب سے میں کہوں گا کہ آپ کی حکومت ہر ایک کے لئے اتنی اچھی ہے کہ وہ ہر کسی کا خیال کرتی ہے بالخصوص غریبوں کا۔ تو اس مسئلہ میں ایک غریب 125 گز کی زمین پر زندگی بھر کی پونجی بچا کر کبھی دو کمرے بنالیا، کبھی ایک چھت ڈال لیا، کبھی دوسرا چھت ڈال لیا۔ اب اس کو دس فیصد ادا کرنے کے لئے کہا جائے تو میں ذمہ داری سے کہتا ہوں کہ وہ غریب دس فیصد بھی دینے کے موقف میں نہیں ہے۔ اگر ہوتا تو وہ 125 گز بیچ کر چلا جاتا۔ تو میری آپ سے درخواست ہے کہ یہ 125 گز پر Ground+1 کو کم از کم رجسٹر کر دیجئے، اس کے اوپر مت کیجئے، اس کے اوپر کے لئے پیسے لے لیجئے۔ تو آپ جس مقصد کے لئے جی او لائے، وہ مقصد کامیاب ہوگا۔ G.O.No.59 کے تعلق سے میں یہ کہنا چاہتا ہوں کہ اس میں کئی pending ہیں، اور اس میں جو instalments کی بات کی گئی ہے، آپ اس کو بھی review کیجئے صاحب۔ That is also very important کیونکہ یہ G.O.No.59 کے تعلق سے بھی اس میں حکومت کا جو target تھا، وہ target کو reach نہیں کر سکے۔ آپ نے اپنے جواب میں کہا کہ ابھی 200 کروڑ آنا ہے، اور اس میں سے حکومت کو تین سو کروڑ روپے آئے ہیں۔ آپ نے اپنے جواب میں یہ کہا جس کو ابھی میں نے سنا۔ صاحب! میں یہ کہنا چاہتا ہوں کہ یہ پیسہ ہم جلدی لا سکتے ہیں۔ اگر 200 کروڑ کے بجائے 150 کروڑ بھی آج آتے ہیں تو فائدہ ہوگا۔ تو اس کے لئے میں آپ سے گزارش کر رہا ہوں کہ آپ اس تعلق سے review کیجئے۔

Sir, there is a specific G.O. when the land was allotted to Lanco. They said that it is for the development of IT Sector. That G.O. never said that it is for the construction of residential apartments over there. They have violated the same and there are many such violations which had happened and no action has been taken. Sir, we need to look into this matter.

2.20
మ.

جب متحدہ آندھراپردیش تھا، اس وقت جتنی اوقافی زمینات تھیں، ان کو ان لوگوں نے سرکاری زمین کہا۔ Endowment land کو بھی کئی جگہوں پر سرکاری زمین کہا اور وہ لوگ پٹہ جات تقسیم کیا کرتے تھے۔ کئی SCs, STs and poor farmers کو پٹے دے دیے، ORCs دے دیے، یہ کہتے ہوئے کہ یہ سرکاری زمین ہے۔ اب کورٹ کے کئی judgements میں settle ہوا کہ وہ سرکاری زمینات نہیں ہیں، اور آج آپ جو cleaning کر رہے ہیں، اس میں اگر کوئی پٹہ دار patta certificate لاتا ہے یا ORC لاتا ہے کہ حکومت نے یہ مجھے دیا ہے، اور اس کو آپ regularize کر دیں گے تو اوقاف اور Endowments کے ساتھ بہت بڑی ناانصافی ہوگی۔ تو آپ اس مسئلہ کو کیسے حل کریں گے؟ کیونکہ اس غریب نے جو لیا ہے، یہ سمجھ کر لیا ہے کہ جب حکومت نے دیا ہے تو یہ صاف ستھری زمین ہوگی، لیکن وہ صاف ستھری زمین نہیں ہے۔ تو آپ اس تعلق سے کیا کریں گے؟ تو میں آپ کے ذریعہ سی ایم صاحب سے درخواست کروں گا کہ آپ اس تعلق سے بھی ایک میٹنگ بلا کر اس پر غور کیجئے کیونکہ سابقہ حکمرانوں نے تو اس غریب کو زمین دے دی۔ وہ غریب اس زمین پر کاشت کر رہا ہے یا گھر بنایا ہے یا زراعت کر رہا ہے، جو کچھ بھی کر رہا ہے، برسوں سے کر رہا ہے، کیونکہ حکومت نے اس کو وہ دیا ہے۔ وہ وہی پٹہ لے جائے گا اور بتائے گا اور اس کا نام آ جائے گا۔ اب ہمارے مطالبہ پر آپ اوقاف اور Endowments کی زمین کو reconcile کریں گے، اور جب پایا جائے گا کہ یہ زمین وقف کی ہے یا Endowments کی ہے تو اس غریب کا نقصان ہوگا۔ تو میں آپ سے کہوں گا کہ آپ ایسا راستہ تلاش کیجئے کہ اس غریب کا بھی نقصان نہ ہو جو برسوں سے اس زمین پر ہے۔ جیسا آلیر میں بارہ سو ایکڑ زمین ہے، اس میں سے پچاس ساٹھ ایکڑ کے پٹے دیے گئے اور لوگوں کے پاس ORC ہے، اور وہاں پر کاشت ہو رہی ہے۔ تو اس کسان کا کیا ہوگا؟ حکومت کو چاہئے کہ ایسا راستہ نکالے کہ وہ کسان جو برسوں سے وہاں کاشت کر رہا ہے، وہ بھی اپنے حق سے محروم نہ ہو اور وقف بورڈ اور Endowments بھی اپنے حق سے محروم نہ ہو۔ میں یہی آپ سے کہنا چاہتا ہوں۔ جو وقت آپ نے مجھے دیا ہے، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

جناب کے۔ چندر شیکھر راؤ (Janab K.Chandrashekar Rao): اکبر صاحب کو میں اتنا ہی بتانا چاہوں گا کہ یہ جو clean up ہو رہا ہے ریکارڈس کا، آپ نے سچ کہا ہے کہ اوقافی جائیدادوں کا بھی غلط استعمال کیا گیا، اس کو غلط تقسیم کیا گیا، اور ویسے ہی مندروں کی زمینات کے ساتھ بھی کافی ناانصافی ہوئی۔ آپ جیسا بتا رہے تھے کہ 86,000 ایکڑ میں 56,000 acres have been encroached, اور اس میں پٹے دیے گئے۔ Consequent Governments have taken a policy to issue, بانٹنا، Endowments lands کو بھی بانٹنے کی کچھ کوشش کی گئی، پھر بعد میں کچھ لوگ کورٹ کو گئے، کورٹ سے آرڈر لائے اور معاملہ پھر رک گیا۔ اس طرح کی عجیب باتیں ہیں۔ سب سے بڑی بات میں آپ سے کہنا چاہوں گا کہ ایک بار یہ clean up والا معاملہ rural areas سے آ جائے، میں آپ سے یقین کے ساتھ کہتا ہوں، ایک دکھ بھری بات یہ بھی ہے کہ کافی زمین کو لوگوں نے donate کیا ہے اسکول بنانے کے لئے، دواخانوں کے بنانے کے لئے، کہیں sub station بنایا جا رہا ہے، کہیں bus shelter بنایا جا رہا ہے، کہیں crematorium, کہیں قبرستان کے لئے ثواب کے کام کے طور پر لوگوں نے دیا، لیکن اس کی entry بھی نہیں بدلی گئی۔ اسی کے نام پر ہے۔ اسی طرح سے اوقافی جائیدادوں کے بارے میں بھی اس میں آ رہا ہے کہ کہاں وقف ریکارڈ ہے، کہاں کیا ہے۔ میرے خیال سے وہ زیادہ تر پارٹ ڈی میں چلا جائے گا for which the authorities are not able to decide then and there. اسی لئے کل ملا کر میں آپ کو یہ بتانا چاہوں گا کہ ایک بار یہ rural والا معاملہ آ جائے، اس میں یہ بات واضح ہو جائے گی کہ کتنی زمین اوقافی ہے، کتنی مندروں کی زمین ہے، اور کتنی زمین کے ساتھ کیا کیا گیا، سب چیزیں سامنے آ جائیں گی۔ ساتھ ہی ساتھ ہم نے ان لوگوں کو یہ بھی آرڈر دیا ہے کہ کس چیز کے تحت کتنی زمین ہے، یہ بھی واضح کیا جائے۔ اس میں کوئی چیز چھپ نہیں سکتی۔ I will show you. ہو سکا تو کل میں آپ کو اس کا اندازہ بتاؤں گا۔ I will ask the Officers to produce something, at least one village record. ہم ایک یا دو ریکارڈس دیکھیں تو ہم کو صاف سمجھ میں آ جائے گا۔ کل ہم کیسے بھی وقف پر بات کرنے والے ہیں۔ میں نے ابھی سی ایس صاحب کو پورا ریکارڈ لانے کے لئے کہا۔ یہ اوقافی جائیدادوں کا کیا مسئلہ ہے، ہم اس پر پوری توجہ دیں گے۔ ہماری ریاست میں اقلیتوں کے مسائل کے ساتھ ساتھ اوقافی جائیدادوں کا مسئلہ بھی بہت اہم ہے۔ اس لئے اس کو ایک اچھے اختتام پر لانا ہے۔ A good end should come to that issue. اس کے لئے میں نے کہا ہے۔ کل اس کے بارے میں پوری تفصیل سے بات کریں گے۔ ان شاء اللہ کل میں خود ایوان میں رہوں گا۔ رہ کر ہم اس معاملہ کو حل کرنے کی پوری پوری کوشش کریں گے۔

دوسری چیز کرنٹ کے تحت کتنی زمینات ہیں، سب اسٹیشنوں کے تحت کتنی زمینات ہیں، bus shelters and schools کے تحت کتنی زمینات ہیں، railway lines کے تحت کتنی زمینات ہیں، آبپاشی پراجیکٹس، irrigation canals and field channels کے لئے کتنی زمینات کو acquire کیا گیا، اس میں بڑی ہی عجیب باتیں ہیں۔ ہمارے ریڈیا نائک صاحب بہت ہی سینئر قائد ہیں، ان کے پاس زمین acquire کی گئی، canal بنا دیا گیا، وہ اسپیکر صاحب کی بھی constituency

ہے بھوپال پلی، وہاں پچیس سال تک پانی نہیں آیا۔ پانی نہ ہونے کی وجہ سے نہر کھودی گئی تھی۔ کسان ان کے فیلڈ میں جمع ہو گئے۔ عجیب عجیب قصے ہیں۔ جو زمینات acquire کی گئی ہیں، ان کا حساب بھی صاف نہیں ہے۔ وہ بھی اب سامنے آ رہا ہے۔ فیلڈ چینل کے لئے کیا ہے، ریلوے لائن کے لئے کیا ہے، نیشنل ہائی وے کے لئے کیا ہے، اسٹیٹ ہائی وے کے لئے کیا ہے، اچھا برا پورا سامنے آ رہا ہے۔ ٹینک بیڈ کے تحت کتنی زمین ہے، بڑی اچھی رپورٹ آ رہی ہے۔ میں سمجھتا ہوں کہ اس سے کافی روشنی سامنے آ جائے گی، تفصیلی باتیں ہمارے examination کے لئے آئیں گی۔ اس وقت ہم لوگ کچھ راستہ بنا پائیں گے۔ یہ ساری زمینات کے بارے میں ایک اچھی بات ہوگی۔

اس کے علاوہ آپ نے G.O.No.58 and 59 کے بارے میں ذکر کیا۔ ہم نے ان لوگوں کو صاف آرڈر دیا ہے کہ G.O.No.58 کے تحت جو بھی لوگ وہاں برقرار ہیں، وہ سب غریب لوگ ہی ہیں۔ پہلے جھونپڑی ڈال لئے ہوں گے، بعد میں اپنی کمائی سے ایک یا دو منزل ادھر ادھر سے لون لے کر بنا لئے ہوں گے۔ میں آپ کو آج بھی کہہ دیتا ہوں کہ 125 گز پر کتنی بھی منزلیں تعمیر ہوں، 100% that will be given to them, ان کے ساتھ پورا انصاف ہوگا۔ اگر کسی جگہ نہیں ہوا تو please bring it to my notice. کل ہم لوگ کیسے بھی آ رہے ہیں، سیشن چل رہا ہے۔ Please give me the representation. We will issue immediate orders. There will be no problem as far as that issue is concerned. دوسری چیز یہ ہے کہ G.O.No.59 میں ہمیں کل 530 کروڑ ملنے تھے، لیکن صرف 330 کروڑ ہی ہم کو ملے ہیں۔ Only 200 crores is due. That is due because the provision of instalments was provided to the beneficiaries by the Government itself. Those last instalments are pending. I think that very shortly even that is also going to come to us. Major money آ چکا ہے۔ جن لوگوں کو دلچسپی ہے، انہوں نے پیسے دے ہیں۔ وہ لوگ کیسے بھی مکمل کر لیں گے۔ وہ پیسے حکومت کے پاس آ جائیں گے۔ اس کے بارے میں ہم کو اتنی فکر کرنے کی ضرورت نہیں ہے۔ یہ 125 گز کا تو complete waiver ہے۔ اگر کہیں misunderstanding ہو تو ابھی میں سی ایس صاحب کو آرڈر دیتا ہوں، وہ تعمیر کتنی بھی منزلات ہوں، 125 گز کے لئے تو they will be exempted in toto. They will be given the rights of that land on total free of cost basis.

ہاؤز کمیٹی کے بارے میں آپ نے کہا۔ آپ اس ایوان کے سینئر قائد ہیں۔ آپ جانتے ہیں کہ ہاؤز کمیٹیوں کا review اسپیکر صاحب کرتے ہیں۔

I will also request the Hon'ble Speaker to review the functioning of various Committees of the House and ensure that they submit their reports expeditiously, so that the purpose of their constitution is served. Thank you.

**శ్రీ సండ్ర వెంకటవీరయ్య:–** ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేసేదేమనగా, అసైన్‌మెంట్ కమిటీలు సరిగా ఫంక్షన్ కావడం లేదు. దాని ద్వారా ఎవరి స్వాధీనంలో అయితే దళితులు, గిరిజనులు భూమి ఉందో, ఆ భూమి మీద దళితులకు, గిరిజనులకు హక్కు కల్పించడం లేదు. ఉదాహరణకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు జరిగిన సందర్భంలో అప్పుడు సర్వే చేసిన కొన్ని భూములు అసైన్‌మెంట్ కమిటి ఆమోదం పొందకుండా, అలాగే పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అసైన్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేయలేదు. దాని వల్ల వారికి భూమి మీద హక్కు లేక ప్రభుత్వం ఇచ్చే పరిహారం అందే పరిస్థితి లేదు. అసైన్‌మెంట్ కమిటి ద్వారా ఆమోదం కోసం ఏ భూములు అయితే పెండింగ్‌లో ఉన్నాయో వాటి మీద ఒక నిర్ణయం తీసుకోవాలి.

2.30 మ. అధ్యక్షా, ప్రత్యేకంగా తమరు కూడా రుణమాఫీ సందర్భంగా చెప్పారు. మీరు మమ్మల్ని ప్రత్యేకంగా రమ్మన్నారు. ఏజెన్సీ ఏరియాలో కూడా నాలుగు వేల రూపాయలు ఎకరానికి ఇచ్చే విధంగా చర్య తీసుకోవాలి. ఏజెన్సీ ఏరియాలో గిరిజనులు, గిరిజనేతరుల సమస్య ఉంది. ఆ విషయంలో ఏ రకమైన చర్యలు తీసుకుంటారో చెప్పాలి. మా జిల్లాలలో గిరిజనులు, గిరిజనేతరులున్నారు. 1/70 ప్రాంతంలో భూములు ఎవరెవరి పేర్లతోనో ఉంటున్నాయి, ఇదొక సమస్య ఉంది. మా దగ్గర కల్లూరు మండలంలో హనుమాతాండాలోని గిరిజనులున్నారు. అక్కడ 350 ఎకరాల భూమి ఉంది. కాందిశీకులున్నారు. వాళ్లు పాకిస్తాన్ వెళ్లిపోయారు. భూమి వారి పేరుమీదే ఉన్నట్లుగా రికార్డులలో పొందుపరచబడింది. గిరిజనులు యాభై సంవత్సరాలుగా భూమి సాగుచేసుకుంటున్నారు. ప్రభుత్వం ఒక ధర నిర్ణయించి, ఆ భూమిని వారికి రెగ్యులరైజ్ చెయ్యాలి. ఆ విధంగా చెయ్యకపోవడం వల్ల, ప్రభుత్వం ఇచ్చే నాలుగు వేల రూపాయలు వారికి వచ్చే పరిస్థితి ఉండదు. దానిని ఏం చెయ్యబోతున్నారు? హనుమా తండా, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లాకి సంబంధించినది అధ్యక్షా. నాల్గవది, యాతాలకుంట గ్రామానికి సంబంధించి 400 ఎకరాలకు ప్రభుత్వం పట్టాలిచ్చింది, అది ప్రభుత్వ భూమో, ఫారెస్ట్ భూమో తెలియదు. సత్తుపల్లి మండలంలోని బేతుపల్లి, పినబెల్లి మండలంలోని తాళ్లపెంట రెవెన్యూ గ్రామాలలోని భూమికి, రికార్డులలో పొందుపరచబడిన భూమికి చాలా తేడా ఉంది. ఆ గ్రామాలలో సర్వే చేయకపోతే పరిహారం రాదు. భూమి లేకుండానే పాస్ పుస్తకాలున్నాయి. ఆ గ్రామాలపై దృష్టిసారించాలి. అయిదు ఎకరాల లోపుంటేనే మనం సాదాబైనామీలకి డబ్బు ఇస్తామన్నారు, అయిదెకరాల పైన ఉన్న రైతులకు కూడా మనం అవకాశం కల్పించే విధంగా కలెక్టర్లకు తగు ఆదేశాలివ్వాలని మీ ద్వారా ప్రభుత్వానికి రిక్వెస్ట్ చేస్తున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య:–** అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చాలా విషయాలు చెప్పారు, వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. భద్రాచలం నియోజకవర్గంలోని వెంకటాపురం మండలంలోని వెదుళ్లచెరువు కాలనీ, నూగూరు, వెదిర, శ్రీరంగాపురం, కొండాపురం, గ్రామాలలో గిరిజనులకు పట్టాలిచ్చారు. పట్టాలు గిరిజనుల దగ్గరున్నాయి, భూమి మాత్రం గిరిజనుల దగ్గర లేదు. వాజేడు మండలం కొంగాల, జంగాలపల్లి, సుందరయ్య కాలని, గణపురం, ఇప్పగూడెం గ్రామాలలోని గిరిజనులకు పట్టాలున్నాయి కాని భూమి లేదు. మొన్న ఇద్దరు మంత్రులు, నీటిని విడుదల చెయ్యడానికి పాలేరు వాగు దగ్గరకి వచ్చినప్పుడు, ఈ విషయం గురించి నేను వారితో చెప్పాను. ఆరోజు హరీష్‌రావు గారు, తుమ్మల నాగేశ్వర రావు గారు, తరువాత మాట్లాడదాము, ఇంత హడావుడిలో వద్దు అని చెప్పారు. చాలా ఇబ్బందికరమైన పరిస్థితి అధ్యక్షా. తక్షణం ఆ పట్టాల ప్రకారం భూమిని వారికి ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. మూడవది, దేవుడేమో తెలంగాణ దేవుడు. అంటే, భద్రచాలం రాముల వారు తెలంగాణ దేవుడు. భద్రాచలానికి సంబంధించి 936 ఎకరాల భూమి ఆంధ్రాప్రాంతంలోని పురుషత్‌పట్నంలో ఉన్నాయి. రైతులు ఆ భూమిని సాగు చేసుకుంటున్నారు. అయిదు గ్రామ పంచాయతీలు కలిస్తే కాని సమస్య పరిష్కారం అవ్వదు. ఈ విషయాలపై ముఖ్యమంత్రి గారు స్పష్టతనివ్వాలని కోరుతున్నాను.

**శ్రీ తాటి వెంకటేశ్వర్లు (అశ్వారావుపేట):–** అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ముఖ్యమంత్రి గారున్నారు కాబట్టి వారి దృష్టికి ఒక విషయాన్ని తీసకురాదలచుకున్నాను. మా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు, గిరిజనేతరులున్నారు కాబట్టి కొంచెం భూములకు సంబంధించి ఇబ్బందిగా ఉంది. ఈ సర్వేలో భాగంగా గిరిజనులకు, గిరిజనేతరులకు న్యాయం చేకూర్చాలన్నా గౌరవ ముఖ్యమంత్రి గారి సారధ్యంలో గిరిజన శాసనసభ్యులతో ఒక సమావేశం ఏర్పాటు చేస్తే బాగుంటుందని నా సూచన.

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు:–** అధ్యక్షా, అసైన్‌మెంట్ కమిటీస్, ఫంక్షన్‌లో అసైన్‌మెంట్ కమిటీలలో పార్టీల ప్రతినిధులను వెయ్యలేదు. అఫీషియల్స్ ఉన్నారు, అవి ఆల్‌రెడీ ఫోర్స్‌లో, ఫంక్షనింగ్‌లో ఉన్నాయి. మీరు చెప్పినట్లుగా స్పెసిఫిక్‌గా ఏమైనా ఉంటే, ఇమ్మీడియేట్‌గా చేస్తారు. పెండింగ్‌లో పెట్టరు. మూడు గ్రామాలలో అస్తవ్యస్తమైన పద్ధతి ఉంది, సర్వే చేస్తే తప్ప పరిష్కారం కాదని చెప్పారు. మీరు స్పెసిఫిక్‌గా రిప్రజెంటేషన్ ఇవ్వండి. నేనే ఇమ్మీడియేట్‌గా ఎండార్స్ చేసి ఆదేశాలిస్తాను. రెవెన్యూ మినిస్టర్ గారు తప్పకుండా సర్వే చేయడానికి ఆదేశాలిస్తారు. అది పెద్ద ఇబ్బంది కాదు. 1/70 అనేది సెంట్రల్ యాక్ట్. ఇక్కడున్న భూములను సెటిల్ చెయ్యడం మన వల్ల కాదు. అన్ని గవర్నమెంట్స్ దీనికి సంబంధించి ఎఫర్ట్స్ పెట్టారు. ఆ యాక్ట్ ఉండగా, మనం ఇక్కడిది అక్కడ, అక్కడిది ఇక్కడ చేయడానికి లేదు. రాజ్యాంగం కూడా అందుకు ఒప్పుకోదు. 1/70 యాక్ట్ కింద ఉన్న సమస్యల పరిష్కారం అంత సులభం కాదు. మొత్తం లెక్కలు తేలిన తరువాత how much amount of land is there అని చూసి, చేస్తాము. కొన్ని ట్రైబల్ ఏరియాస్‌లో నేతకాని వారున్నారు. మంచిర్యాల, మంథని, గోదావరిఖని, బెల్లంపల్లి, భూపాలపల్లి, కాగజ్‌నగర్ ప్రాంతాలలో వీళ్లు ఉంటున్నారు, ప్రాణహిత నది ఒడ్డున ఉంటున్నారు. వారిని ఎస్సీల క్రింద ట్రీట్ చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని భూములను వాళ్లు ఎప్పటి నుండో సాగు చేసుకుంటున్నారు. మా సంగతి ఏమైందని వారు కూడా బాధపడుతున్నారు. బెల్లంపల్లి ఎంఎల్‌ఏ గారు, మా కులం వాళ్లు సఫర్ అవుతున్నారని ఆయన రిప్రజెంట్ చేశారు. వాళ్లు ఎస్సీల కింద పరిగణింపబడతారు. కాని అసాధ్యం అధ్యక్షా. 1/70 యాక్ట్‌కి సంబంధించిన భూముల విషయమై ఏం చెయ్యాలని మనం ఒక నిర్ధారణకు వస్తే బాగుంటుంది. యాభై ఏళ్ల నుండి సాగు చేసుకుంటున్న వారున్నారు. కాబట్టి న్యాయమే. అక్కడ ఒకే ఒక మెలుబాటు ఉంది. ఆల్‌పార్టీ కన్సెన్సస్ రావలసిన అవసరం ఉంది. 1986 లో కరవు మంత్రిగా ఉన్నప్పుడు నేను ఖమ్మం జిల్లాకు వెళ్లాను. అప్పటి నుండీ ఈ పరిస్థితి ఉంది. ఇంకా కథ నడుస్తూనే ఉంది. ఇది తెగేది కాదు beecause of 1/70 Central Act. మనం కన్సెన్సస్‌కి రాగలిగితే బాగుంటుంది. ప్రధాన ప్రతిపక్షపార్టీలు, మిగతా పార్టీలు, వాళ్లకి న్యాయం చెయ్యాలని భావిస్తే, గిరిజనులకు ఇబ్బంది లేదని భావిస్తే, గిరిజనేతరులకు మనం చేయగలిగింది ఒక్కటే, ఏజెన్సీ ల్యాండ్స్ అయినా, 1/70 యాక్ట్ ఉన్నప్పటికీ ప్రజాప్రయోజనాల కోసం స్టేట్ గవర్నమెంట్ అక్వైర్ చేసే ప్రొవిజన్ ఉంది. ఇది ధర్మమైతే, అక్కడున్న గిరిజనులకు అబ్జక్షన్ లేకపోతే ఆ భూమి ఎంత ఉందో చూసి, ఏదొకరేటుకి అక్వైర్ చేసి ప్రాసెస్ కంప్లీట్ చేస్తే వీళ్లకు ప్రభుత్వం పట్టాలిచ్చే ఆస్కారం ఉంటుంది.

**2.40 ప.** That is the only way. అడ్వకేట్ జనరల్ గారిని కూడా అడిగితే వారు కూడా అదే చెప్పారు. మనది ఎంతవరకు ఉంటుంది, అది ఏయే ఏరియాలలో ఉంటుందని విచారించి కన్సర్న్ డెవలప్ చేస్తే ఆ కన్సర్న్ ఉన్న శాసనసభ్యులు లీడ్ తీసుకుంటే దానికి కూడా ఒక ముగింపు చెప్పే ఆస్కారముంటుంది. సున్నం రాజయ్య గారు రెండు మండలాలలో ఉండే కొన్ని గ్రామాలు వెంకటాపురం, వాజేడు గురించి చెప్పారు. వాటిని అధికారులు కూడా నోట్ చేసుకున్నారు. ఇప్పుడు అక్కడికి వెళ్లే సర్వే బృందాలకు ప్రత్యేకమైన ఆదేశాలిస్తాం. ఆ వివాదాలన్ని పరిష్కారం చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుంది. ఆ సభ్యుడు సిపిఎం పార్టీకి చెందిన వారైనప్పటికీ దేవుడి గురించి మాట్లాడారు. చాలా సంతోషం.

ఆ సీతారామచంద్రుల వారు వారి మీద ప్రభావితమై వారు చెప్పారు. అందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. వారికి భగవంతుని అనుగ్రహం ఉండాలని కోరుకుంటున్నాను. తిరుపతి వేంకటేశ్వరస్వామి వారి భూములు మన తెలంగాణ రాష్ట్రంతోబాటు చాలా రాష్ట్రాలలో కూడా ఉన్నాయి. వాటి హక్కులు ఎవ్వరు కూడా హరించలేరు. ముంపుకు గురైన ఆ గ్రామాలనే మనం తిరిగి తీసుకునే ప్రయత్నం చేస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు కూడా ఇన్ ప్రిన్సిపుల్ అగ్రీ అయ్యారు. వారికి ఒకటి, రెండు గ్రామాలే వెళ్లే అవకాశమున్నది. మనకు ఎక్కువ గ్రామాలు వచ్చేవి ఉన్నాయి. వాటికి కన్సెంట్ వస్తుందని ఆశిద్దాం. వస్తే సంతోషం. ఎటపాకవంటి గ్రామాలు నాకు తెలుసు. తుమ్మల నాగేశ్వర్ రావు గారు లీడ్ తీసుకొని ఢిల్లీకి వెళ్లి కన్విన్స్ చేసి వచ్చారు. ఆ ప్రాసెస్ జరుగుతున్నది. మంచి జరగాలని కోరుకుందాం. దేవుడి భూములు ఏ రాష్ట్రంలో ఉన్నా అవి ఎక్కడికీ పోవు. వాటిని భద్రంగా రక్షించే బాధ్యతను ఇంద్రకరణ్ రెడ్డి గారు చూసుకుంటారు. వారు చాలా ఉత్సాహవంతులు. తప్పనిసరిగ బాధ్యతను వారు తీసుకుంటారు. ఎవరూ దాని గురించి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు.

MR.SPEAKER:- Short discussion on Minority Welfare will be taken up tomorrow. Now introduction of Bills.

## ప్రభుత్వ బిల్లులు

### తెలంగాణ అక్రమ రవాణాదారుల (బూట్ లెగ్గర్), బందిపోటు దొంగల, మత్తు మందు అపరాధుల, గూండాల, వ్యభిచార వ్యవహార అపరాధుల మరియు భూ దురాక్రమణదారుల (సవరణ) బిల్లు, 2017

(ప్రతిపాదించబడినది)

SRI TUMMALA NAGESWARA RAO (MINISTER FOR ROADS & BUILDINGS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Prevention of Dangerous Activities of Bootleggers, Dacoits, Drug-Offenders, Goondas, Immoral Traffic Offenders and Land Grabbers (Amendment) Bill, 2017."

MR. SPEAKER:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Prevention of Dangerous Activities of Bootleggers, Dacoits, Drug-Offenders, Goondas, Immoral Traffic Offenders and Land Grabbers (Amendment) Bill, 2017."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

### తెలంగాణ విలువ ఆధారిత (సవరణ) బిల్లు, 2017

(ప్రతిపాదించబడినది)

SRI KADIYAM SRIHARI (DEPUTY CHIEF MINISTER) (EDUCATION) (DEPUTIZING THE CHIEF MINISTER):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Value Added Tax (Amendment) Bill, 2017."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Value Added Tax (Amendment) Bill, 2017."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

### తెలంగాణ విలువ ఆధారిత (రెండవ సవరణ) బిల్లు, 2017

(ప్రతిపాదించబడినది)

SRI KADIYAM SRIHARI (DEPUTY CHIEF MINISTER) (EDUCATION) (DEPUTIZING THE CHIEF MINISTER):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Value Added Tax (Second Amendment) Bill, 2017."

MR. SPEAKER:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Value Added Tax (Second Amendment) Bill, 2017."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## తెలంగాణ భూమిపై హక్కులు మరియు పట్టా దారు పాస్ బుక్‌ల (సవరణ) బిల్లు, 2017

(ప్రతిపాదించబడినది)

SRI MOHAMMED MAHAMOOD ALI (DEPUTY CHIEF MINISTER) (REVENUE):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2017."

MR. SPEAKER:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2017."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## తెలంగాణ రోడ్డు అభివృద్ధి కార్పొరేషను (సవరణ) బిల్లు, 2017

(ప్రతిపాదించబడినది)

SRI TUMMALA NAGESWARA RAO (MINISTER FOR ROADS & BUILDINGS):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Road Development Corporation (Amendment) Bill, 2017."

MR. SPEAKER:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Road Development Corporation (Amendment) Bill, 2017."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## తెలంగాణ దుకాణముల మరియు సంస్థల (సవరణ) బిల్లు, 2017

(ప్రతిపాదించబడినది)

SRI T. HARISH RAO (MINISTER FOR IRRIGATION AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE MINISTER FOR HOME):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Shops and Establishments (Amendment) Bill, 2017."

MR. SPEAKER:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Shops and Establishments (Amendment) Bill, 2017."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## తెలంగాణ రాష్ట్ర జూదముల (సవరణ) బిల్లు, 2017

(ప్రతిపాదించబడినది)

SRI T. HARISH RAO (MINISTER FOR IRRIGATION AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE MINISTER FOR HOME):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Gaming (Amendment) Bill, 2017."

MR. SPEAKER:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Gaming (Amendment) Bill, 2017."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER:- The House is adjourned to meet again at 10.00 AM tomorrow.

(The House then adjourned at 2.45 PM to meet again at 10.00 AM on Wednesday, the 8th November, 2017)

* * *

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**